# భారత్ శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 156 | హైదరాబాద్ | మంగళవారం 09-12-2025 | పేజీలు : 12 | వెల : 1.00




11లో

జపాన్ లో భారీ భూకంపం...

## సునామీ హెచ్చరికలు జారీ

## నేటి భారతం

- రాజకీయాలెప్పుడూ తమ స్వార్థం కోసమే పని చేస్తుంటాయి..
- ఏదో చేశామని, చేస్తున్నామని నమ్మబలుకుతాయి..
- కానీ చేతల్లో మాత్రం అంతా శూన్యమే కనిపిస్తుంది..
- అరచేతిలో వైకుంఠం చూపించడం, నమ్మించి గొంతుకోయడం.. కేవలం ఒక్క రాజకీయానికి మాత్రమే తెలిసిన విద్య..
- ఈ విద్య ఏ విశ్వవిద్యాలయం నేర్పదు.. ఏ పుస్తకాల్లోనూ రాసి ఉండదు.. ఏ గురువూ నేర్పడు..
- విద్య లేని వాడు వింతపశువు అంటారు.. కానీ రాజకీయ విద్య రాని వాడు మనిషి అంటారు..
- ఈ సమాజంలో మనుషులు కరువైపోతున్నారు మనుషుల రూపంలో తిరుగుతున్న మృగాలు కనిపిస్తున్నాయి..
- దీనికంతటికీ కారణం మనం.. మన ఆశలు.. మన ప్రవర్తన..
- మనం మారితే అందరూ మారతారు.. సమాజం మారుతుంది..
- రాజకీయ కీచకులు మారతారు.. ఆలోచించండి..

– వి.జి., సీనియర్ పాత్రికేయులు

## చైనాలోని ఆ ప్రావిన్స్ ను
# స్ఫూర్తిగా తీసుకున్నాం

గ్లోబల్ సదస్సులో రేవంత్ రెడ్డి




- కొత్త రాష్ట్రమైనప్పటికీ తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోందన్న ముఖ్యమంత్రి
- 2047 నాటికి సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగుతున్నామన్న ముఖ్యమంత్రి
- 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనేది మా ఆశయమని వెల్లడి

11లో



11లో

## తెలంగాణ హైకోర్టులో ఐఏఎస్ ఆమ్రపాలికి చుక్కెదురు

- తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులపై హైకోర్టు స్టే
- ఆమ్రపాలిని ఏపీకి కేటాయిస్తూ అక్టోబర్‌లో డీవోపీటీ ఉత్తర్వులు
- క్యాట్‌లో సవాల్ చేయడంతో ఆమ్రపాలికి అనుకూలంగా ఉత్తర్వులు

## ఇండిగో ప్రయాణికులకు
# రూ.827 కోట్ల రిఫండ్

- మిగిలిన వారికి డిసెంబర్ 15 లోగా చెల్లింపులు జరుపుతామని వెల్లడి
- డిసెంబర్ 1 నుంచి 7 వరకు 5,86,705 టిక్కెట్లు రద్దు
- రూ.570 కోట్లు ప్రయాణికులకు అందినట్లు ప్రకటన




11లో




11లో

## 2026 ఏడాదికి సెలవులు ఖరారు చేసిన తెలంగాణ ప్రభుత్వం

- 27 సాధారణ సెలవులు, 26 ఐచ్ఛిక సెలవులు తెలంగాణ
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి
- భోగి మొదలు క్రిస్మస్ మరుసటి రోజు వరకు 27 సాధారణ సెలవులు




11లో

మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ..

## రూ.3 కోట్ల రివార్డున్న కమాండర్ లొంగుబాటు

- ఛత్తీస్‌గఢ్‌లో 11 మంది మావోయిస్టుల లొంగుబాటు
- ఎంఎంసీ జోన్ బాధ్యతలు చూస్తున్న రాంధెర్

## జాతీయ సగటును మించిన
# ఏపీ జీఎస్‌డీపీ..



11లో

గణాంకాలు విడుదల చేసిన సీఎం చంద్రబాబు

- సీఎం చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- 2025-26 తొలి అర్ధ సంవత్సరంలో 10.91 శాతం జీఎస్‌డీపీ వృద్ధి నమోదు
- పారిశ్రామిక రంగంలో 12.05 శాతం, సేవల రంగంలో 11 శాతం వృద్ధి
- గత ఐదేళ్లలో రాష్ట్రం రూ.7 లక్షల కోట్ల జీఎస్‌డీపీ నష్టపోయిందన్న సీఎం

## ట్రంప్ మీడియా టెక్నాలజీస్
# భారీ పెట్టుబడులు



11లో

- తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు పలు కంపెనీలు ఆసక్తి
- పెట్టుబడులు పెడతామని ట్రంప్ మీడియా టెక్నాలజీస్ డైరెక్టర్ వెల్లడి
- పదేళ్లలో రూ.1 లక్ష కోట్లు పెట్టుబడులు

భారత శక్తి

# సివిల్ ఏవియేషన్ రంగానికి సరికొత్త పాఠాలు

ఏ వ్యాపారమైన సరే సప్లై డిమాండ్ సూత్రం ఆధారంగానే నడుస్తుంది డిమాండ్ అధికంగా ఉన్నప్పుడు ఆ కంపెనీ ఆర్థికంగా మరింత ఎత్తుకు ఎదుగుతుంది తన సేవలను మరింత విస్తృతం చేసుకుంటుంది వాస్తవానికి కంపెనీ బ్యాలెన్స్ షీట్ మొత్తాన్ని సప్లై డిమాండ్ సూత్రమే నిర్ధారిస్తుంది ఇలాంటి తరుణంలో సేవలను మరింత విస్తరించి ఉద్యోగులను మరింతగా పెంచి గొప్ప సంస్థగా ఎదిగాల్సిన సందర్భంలో యాజమాన్యం ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ఎలా ఉంటుందో ఇండిగో సంక్షోభం కళ్ళ ముందు కనిపించేలా చేస్తోంది ముఖ్యంగా ఇండిగో యాజమాన్యం వ్యవహరించిన తీరు భారతీయ ప్రయాణికులకు నరకం చూపిస్తోంది డొమెస్టిక్ సర్వీసులు మాత్రమే కాకుండా నాన్ డొమెస్టిక్ సర్వీసులలో కూడా ఇండిగో యాజమాన్యం ఇష్టానుసారంగా వ్యవహరించడంతో అంతర్జాతీయ ప్రయాణికులు కూడా నరకం చూస్తున్నారు. ఇండిగో సంక్షోభం సివిల్ ఏవియేషన్ రంగానికి సరికొత్త పాఠాలు చెబుతోంది అంతేకాదు ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరిస్తే ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో తేట తెల్లం చేస్తోంది ఇండిగోలో తలెత్తిన సంక్షోభాన్ని సరిగ్గా 30 సంవత్సరాల క్రితమే ఊహించారు చదువుతుంటే ఆశ్చర్యంగా అనిపించినప్పటికీ ఇది ముమ్మాటికి నిజం. సరిగ్గా 30 సంవత్సరాల క్రితం ఓ కామెడీ వీడియో ప్రస్తుత ఇండిగో సంక్షోభాన్ని కళ్ళ ముందు ఉంచుతోంది. 1995లో ఫుల్ టెన్షన్ టీవీ షోలో ఎస్ ఓ ఎస్ ఎయిర్ లైన్స్ ఎపిసోడ్ ప్రసారమైంది. ఆ ఎపిసోడ్లో విమానాశ్రయంలో సిబ్బంది కొరత ఉండటంతో ఒక వ్యక్తి లగేజీ నుంచి మొదలు పెడితే ఫ్లైట్ నడపడం వరకు అన్ని పనులు చేస్తాడు.. అప్పట్లో ఆ కామెడీ షో చాలామందిని నవ్వించింది. ఆ ఎపిసోడ్ అప్పట్లో చర్చకు కూడా దారితీసింది. ఇప్పుడు ఇండిగో ఎయిర్లైన్స్ లో నెలకొన్న పరిస్థితికి నాటి ఎస్ ఓ ఎస్ ఎయిర్లైన్స్ ఎపిసోడ్ నిలువుటద్దం లాగా కనిపిస్తోందని నెటిజన్లు పేర్కొంటున్నారు. సిబ్బంది కొరతతో ఒకే ఒక్క వ్యక్తి లగేజీ తీసుకురావడం, టికెట్లు ఇవ్వడం, పైలట్ అవతారం ఎత్తడం వరకు అన్ని చేయడం అప్పట్లో కామెడీగా అనిపించింది. కానీ ఇప్పుడు ఇండిగో సంక్షోభాన్ని చూస్తే భవిష్యత్తు కాలాన్ని ముందే ఊహించినట్టు అర్థమవుతోంది.. ఏది ఏమైనప్పటికీ విమానయాన రంగంలో ఇటువంటి దారుణం చోటు చేసుకోవడం ఆందోళన కలిగిస్తోందని'' నెటిజన్లు పేర్కొంటున్నారు. ఇండిగో సంక్షోభం వల్ల చాలామంది ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసినప్పటికీ ఇండిగో సంస్థ ఇంతవరకు పూర్తిస్థాయిలో నష్ట నివారణ చర్యలు చేపట్టలేదు.. దీనికి తోడు కేంద్రం తీసుకొచ్చిన కొత్త నిబంధనకు వ్యతిరేకంగా ఇండిగో సంస్థ ఇలా నిరసన తెలిపిందని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇండిగో సంస్థ అర్థాంతరంగా విమానాలను రద్దు చేయడంతో దేశవ్యాప్తంగా కొద్దిరోజులుగా ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.. స్వయంగా కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దిగినప్పటికీ పరిస్థితి సద్దుమణగడానికి ఇంకా సమయం పట్టే విధంగా కనిపిస్తోంది. దీనికి తోడు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఈ వ్యవహారంపై అత్యంత సీరియస్ గా ఉంది. ఇండిగో సంస్థ అసలు కథ ఏమిటో చూడాలని విచారణకు ఆదేశించింది. ఇండిగో సంక్షోభం నేపథ్యంలో అనేక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇండిగో సంక్షోభం చోటు చేసుకోవడానికి గుత్తాధిపత్యమే ప్రధాన కారణమని తెలుస్తోంది. ప్రస్తుతం మనదేశంలో ఏవియేషన్ రంగంలో ఇండిగో సంస్థకు 63% వాటా ఉంది. ఎయిర్ ఇండియా కు 20% వాటా ఉంది. ఇక మిగతా సంస్థలకు ఉన్న వాటా అంతంత మాత్రమే. 2014లో ఇండిగో సంస్థకు 31.8%, జెట్ ఎయిర్ వేస్ సంస్థకు 21.7%, ఎయిర్ ఇండియాకు 18.4%, స్పైస్ జెట్ కు 17.4%, గో ఎయిర్ సంస్థకు 9.2% ఉండేది. ఇటీవల కేంద్రం అహ్మదాబాద్ ఘటన తర్వాత సరికొత్త నిబంధనలను అందుబాటులోకి తీసుకురావడంతో ఇండిగో సంస్థకు ఊపిరి ఆడని పరిస్థితి ఏర్పడింది. సివిల్ ఏవియేషన్ రంగంలో గుత్తాధిపత్యం ఉండడంతో ఇండిగో సంస్థ ఉన్నట్టుండి విమానాలను రద్దు చేసింది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధనకు తగ్గట్టుగా సిబ్బందిని నియమించుకోవడంలో ఇండిగో సంస్థ నిర్లక్ష్యం ప్రదర్శించింది. దీంతో విమానాలు రద్దయ్యాయి. సర్వీసులను నిలిచిపోవడంతో ప్రయాణికులకు విమానాశ్రయాలలో నరకం కనిపించింది. వాస్తవానికి ఈ రంగంలో గట్టి పోటీ ఉంటే ఇలా జరిగి ఉండేది కాదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.: దేశంలో ఇప్పుడు కనిపిస్తోంది విమాన సంక్షోభం. దేశీయ విమానయానంలో 60 శాతం షేరింగ్ కలిగిన ఇండిగో విమానయాన సంస్థ గుత్తాధిపత్యం, దాని వ్యక్తిగత ఇబ్బందులు తో దేశం మొత్తం బాధపడుతోంది. అలాగని ఇండిగో సంస్థను తక్కువ చేసి మాట్లాడలేం. ధర, సమయపాలన, సేవల్లో ఆ సంస్థ ముందంజలో ఉంది. దాని స్థాయికి ఇతర పౌర విమానయాన సంస్థలు చేరలేకపోతున్నాయి. అయితే ఓ ప్రైవేటు సంస్థ వ్యక్తిగత కార్యకలాపాలతో ప్రభుత్వానికి అంత సంబంధం ఉండదు. రోజువారి కార్యకలాపాలను తొంగి చూసే పరిస్థితి కూడా ఉండదు. కానీ ఇప్పుడు ఇండిగో విమాన సంక్షోభాన్ని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పై నెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా సో కాల్డ్ మేధావులు బురద జల్లేందుకు సిద్ధపడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం విమాన పైలెట్ల విషయంలో ఏడాదిన్నర కిందట నిబంధనలను పెట్టింది. పౌర విమానయాన ప్రయాణికుల భద్రతకు పెద్దపీట వేస్తూ ఈ నిర్ణయం తీసుకుంది.

# 37 మంది ఎమ్మెల్యేలు మారలేదు..

విజయవాడ, డిసెంబర్ 08 (భారతశక్తి):

ఎమ్మెల్యేల పనితీరుపై సీఎం నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. వన్ టూ వన్ భేటీల తర్వాత ఎమ్మెల్యే పనితీరు మెరుగైందని చంద్రబాబు అన్నారు. 37 మంది శాసనసభ్యులు మినహా మిగతా అందరి పనితీరు మెరుగుపడిందని.. ఓ 37 మంది ఎమ్మెల్యేల పనితీరు ఇంకా మెరుగుపడాల్సి ఉందన్నారు. ప్రతి ఎమ్మెల్యే పనితీరుపైనా సర్వే నివేదికలు తెప్పించుకుంటున్నానన్న చంద్రబాబు.. పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు. శనివారం రోజున టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో టీడీపీ నేతలతో చంద్రబాబు భేటీ అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. బీజేపీ కోసం ఆర్ఎస్ఎస్ ఎలా నిస్వార్థంగా పనిచేస్తుందో.. అదే తరహాలో ఓ సిద్ధాంతం ప్రకారం పార్టీ క్యాడర్‌ను సంసిద్ధం చేసుకోవాలని నేతలకు సూచించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీరుపైనా చంద్రబాబు చర్చించారు. వైఎస్ జగన్ అర్థం పర్థం లేకుండా మాట్లాడే మాటలు పట్టించుకోవద్దని సూచించారు. విజ్ఞత కోల్పోయి మాట్లాడుతున్న మాటలకు విలువ లేదన్న చంద్రబాబు.. ప్రజలే వారికి బుద్ధి చెబుతారని అన్నారు. మీడియాతో చిట్ చాట్ సందర్భంగా సీఎం చంద్రబాబు తిరుమల పరకామణి కేసుపై కీలక వ్యాఖ్యలు చేశారు. పరకామణిలో రూ.70వేల చోరీ చేసి.. రూ.14కోట్ల ఆస్తి రాసిచ్చేందుకు సిద్ధమయ్యారంటే ఎంత సంపాదించి ఉండొచ్చని చంద్రబాబు ప్రశ్నించారు. పరకామణి కేసులో వైఎస్ జగన్ శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడారని చంద్రబాబు విమర్శించారు, వైఎస్ జగన్‌కు దేవుడు అన్నా, భక్తుల మనోభావాలు అన్నా పట్టింపులేదని.. దొంగతనాన్ని కూడా తప్పు కాదనే వాళ్లను ఏమనాలని చంద్రబాబు ప్రశ్నించారు. నేరస్తుల్ని వెనకేసుకొస్తూ సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని మండిపడ్డారు. తిరుమల శ్రీవారి భక్తులు, ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని చంద్రబాబు అన్నారు. మరోవైపు ఏపీలో లేడీ డాన్ల వ్యవహారం చర్చనీయాంశమవుతున్న వేళ చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. నెల్లూరులో అరుణ, అరవ కామాక్షి వ్యవహారం చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో లేడీ డాన్ల విషయంపై చంద్రబాబు మీడియాతో చిట్ చాట్ సందర్భంగా స్పందించారు. వైసీపీ హయాంలో నెల్లూరులో మాఫియా చాపకింద నీరులా విస్తరించిందని ఆరోపించారు. లేడీ డాన్లు తయారు కావటం ఆశ్చర్యమేసిందన్న చంద్రబాబు..నేరాలకు పాల్పడే వారి తోకలు కట్ చేస్తామని హెచ్చరించారు. అమరావతిలో సమస్యలు పరిష్కారమై ప్రశాంతంగా ఉంటే.. కొంతమంది తట్టుకోలేకపోతున్నారన్న చంద్రబాబు... రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇక టీడీపీ హయాంలో హైదరాబాద్ అభివృద్ధి చెందిందన్న వాస్తవాన్ని తెలంగాణలో అధికారంలో ఉన్న పార్టీలు కూడా గుర్తిస్తున్నాయన్న చంద్రబాబు.. పరోక్షంగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించారు.

ఏపీలో జోనల్ వ్యవస్థ

ఏపీ సమగ్రాభివృద్ధి కోసం ప్రత్యేకంగా జోన్ వ్యవస్థను తీసుకొస్తామని చెబుతున్నారు. బాబు నో మూడు జోన్లు అన్న మాట రావడంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. గతంలో వైసీపీ తెచ్చిన మూడు రాజధానుల ఫార్ములాకు కౌంటర్‌గానే జోన్ స్లోగన్ అందుకున్నారన్న టాక్ వినిపిస్తోంది. మళ్లీ ఫ్యూచర్‌లో కూడా ఆర్థిక, న్యాయ, పరిపాలనా రాజధాని అని లేనిపోని రచ్చ లేకుండా..డెవలప్‌మెంట్ మోడల్‌తో జోన్ సిస్టమ్‌కు ప్రపోజల్ రెడీ చేస్తున్నారట. అభివృద్ధి కోసమే జోన్ వ్యవస్థ అని బాబు చెప్తున్నప్పటికీ..వైసీపీని పూర్తిగా కార్నర్ చేయడానికే అన్న చర్చ అయితే జరుగుతోంది. అయితే మూడు ప్రాంతాలను మూడు జోన్లుగా చేసి..స్పెషల్ బోర్డు..స్పెషల్ ఆఫీసర్లను కూడా పెట్టేందుకు అంతా సిద్ధమవుతోందట. అభివృద్ధి పనులు, పెట్టుబడులు, ప్రాజెక్టులపై ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేస్తూ.. ప్రభుత్వం తీసుకున్న ప్రతి నిర్ణయం ఇంప్లిమెంట్ అయ్యేలా మాస్టర్ ప్లాన్ రెడీ చేస్తున్నారట. విశాఖ, అమరావతి, రాయలసీమను ఆర్థిక జోన్లుగా డివైడ్ చేసి..ప్రతీ జోన్‌కు మూడు కమిటీలు ఉండేలా ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు చెబుతున్నారు. విశాఖ జోన్‌లోకి ఉత్తరాంధ్రలోని 9 జిల్లాలు..అమరావతి జోన్‌లోకి 8 జిల్లాలు, రాయలసీమ జోన్‌లోకి 9 జిల్లాలు రాబోతున్నాయి. రాయలసీమ జోన్‌కు తిరుపతి కేంద్రంగా ఉండబోతోంది. మూడు ఎకనామిక్ జోన్లకు కలిపి సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఓ స్టీరింగ్ కమిటీ కూడా ఉండేలా వ్యూహరచన చేస్తున్నారట. అభివృద్ధి ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాకూడదనేదే తమ ఆలోచన అంటున్నారు చంద్రబాబు. రాష్ట్రంలో మూడు ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ప్రకటించారు. రీజనల్ బోర్డులతో అభివృద్ధి అన్ స్టాపబుల్‌గా కొనసాగుతుందని అంచనా వేస్తున్నారు. ఏపీలో గతంలో ఉన్న 13 జోన్ల వ్యవస్థను మార్చి, మూడు ప్రధాన జోన్లుగా చేయాలనే ప్రతిపాదన చర్చలో ఉంది. 2024 ఎన్నికల్లో టీడీపీ మ్యానిఫెస్టోలో ఈ అంశాన్ని ప్రస్తావించారుఇప్పుడు అమల్లోకి తెచ్చే ప్లాన్ చేస్తున్నారు. ఉత్తరాంధ్ర జోన్‌లో పోర్టులు, టూరిజం, ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్‌పై ఫోకస్ చేయనున్నారట. కోస్తా జోన్‌లో రాజధాని అమరావతి అభివృద్ధి, అగ్రికల్చర్, ఏఐ హబ్‌లు వంటి అంశాలు కీలకంగా కానున్నాయి. రాయలసీమ జోన్‌లో మ్యానుఫ్యాక్చరింగ్ సెక్టార్‌తో పాటు ప్రాజెక్టులు, ఇన్వెస్ట్‌మెంట్లను అట్రాక్ట్ చేసే వ్యూహం ఉందట. ప్రతి జోన్‌కు సెపరేట్ బడ్జెట్, మానిటరింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తామంటోంది సర్కార్. పబ్లిక్ అటెన్షన్ గ్రాబ్ చేసేలా రీజనల్ బోర్డులపై టైమ్ చూసి లీకులు ఇచ్చారని అంటున్నారు. వైసీపీ మూడు రాజధానుల ఫార్ములా ఎలాగూ సక్సెస్ కాలేదు. కానీ కూటమి ప్రభుత్వం అమరావతి కేంద్రంగానే అభివృద్ధి చేస్తోందన్న విమర్శ ఉంది. అందుకే చంద్రబాబు రీజనల్ బోర్డుల ఏర్పాటుకు ప్లాన్ చేశారని అంటున్నారు. వైసీపీ మూడు రాజధానుల ఎజెండాకు కౌంటర్‌గా..జోన్ నినాదం ఎత్తుకున్నారని చెప్పుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమరావతిలో డెవలప్‌మెంట్‌ను స్పీడప్ చేశారు. రాజధాని పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలనే ఆలోచనలో ఉన్నారు. అయితే అమరావతి రాజధాని అభివృద్ధి చేస్తూనే ఏపీలో మూడు ప్రాంతాల ఈక్వల్‌గా డెవలప్ చేయాలన్న స్టాండ్‌తో బాబు ముందుకు రావడం హాట్ టాపిక్ అవుతోంది. ఏపీలో అమరావతిని మాత్రమే అభివృద్ధి చేసి మిగిలిన ప్రాంతాలను నిర్లక్ష్యం చేస్తున్నారని వైసీపీ విమర్శలు చేయకుండా..అపోజిషన్‌కు అసలు చాన్సే ఇవ్వొద్దన్న ఆలోచనతో బాబు ఉన్నారట. అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి..పెట్టుబడులు..ఒక్క మాటలో చెప్పాలంటే అభివృద్ధి వికేంద్రీకరణ అన్నట్లుగా రీజనల్ బోర్డులను తెస్తున్నారట. బాబు చెబుతున్న మూడు జోన్ల నినాదం ఏపీ రూపురేఖలను మారుస్తుందా లేదా అనేది వేచి చూడాలి.

# ఆన్ లైన్ లో పందెం కోళ్లు...



ఏలూరు,డిసెంబర్ 08 (భారతశక్తి):

సంక్రాంతి అనగానే తెలుగు వారికి గోదావరి జిల్లాల్లో జరిగే కోడి పందేలు గుర్తుకువస్తాయి. భీమవరం పరిసరాల్లో పందేలకు ఉండే డిమాండ్‌కు తగ్గట్టే పుంజుల విషయంలో శ్రద్ధ పెడతారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లో నాటుకోళ్ల పెంపక సెంటర్లు 200లకు పైగా ఉన్నాయి. సంక్రాంతి సీజన్‌లో వీటి విక్రయాల ద్వారా రూ.15 కోట్ల పైనే వ్యాపారం జరుగుతుంది. గతంలో కోడిపుంజులు కొనాలంటే వాటిని పెంచేవారి వద్దకు వెళ్లి కొనేవారు. ఇప్పుడు ఆన్‌లైన్‌లోనూ వాటిని అమ్ముతున్నారు. పందెం కోళ్లకు శిక్షణను ఇవ్వడంతో పాటు మేత, మందులకు ఒక్కో పుంజుకు రూ.20,000-రూ.25,000 వరకు ఖర్చుచేస్తారు. ఒక్కో పుంజు రూ.50 వేల నుంచి రూ.లక్షల్లో ధర పలుకుతుంది. ఫేస్‌బుక్‌తో పాటు ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్‌ను వాడుకుంటూ భీమవరం, తాడేపల్లిగూడెం, కోనసీమ వంటి ప్రాంతాల్లోని కొందరు వీటిని అమ్ముతున్నారు. ఆ కోళ్లను సంబంధించిన వివరాలు అన్నీ చెబుతున్నారు. కోళ్లను ఇస్తున్న శిక్షణ, ఆహారం వంటి వివరాలపై రీల్స్ చేసి పెడుతున్నారు. అంతేకాదు, ఈ-కామర్స్ వెబ్‌సైట్లలోనూ పందెం కోళ్లు దర్శనమిస్తున్నాయి. సంక్రాంతి సంబరాలు మరి కొద్దిరోజుల్లో ప్రారంభం కానున్నాయి. వందల కోట్లలో జరిగే పందేలు కావడంతో పందెం కోళ్లు మామూలుగా ఉండవు. బాడీ బిల్డింగ్ లేదా కుస్తీ పోటీల్లో దిగేటప్పుడు ఎలా తర్ఫీదు పొందుతారో అచ్చం అలానే పందెం కోళ్లను సిద్ధం చేస్తారు. పందేలు వందల కోట్లలో ఉంటే పందెం కోళ్లు ఎంత ధర పలుకుతుంటాయో తెలుసా..గోదావరి జిల్లాల్లో పందెం కోళ్ల పెంపకం కూడా ఓ వ్యాపారం మరి. సంక్రాంతి వచ్చిందంటే పిండి వంటలు, అతిధి మర్యాదలే కాదు.. కోస్తా జిల్లాల్లో మరీ ముఖ్యంగా గోదావరి జిల్లాల్లో కోడి పందేలు పెద్దఎత్తున ఉంటాయి. కోడి పందేల కోసం ప్రత్యేకంగా స్టేడియంలు నిర్మిస్తారు. ఎల్‌సీడీ స్క్రీన్లపై కోడి పందేలను చూపిస్తారు. ఫ్లడ్ లైట్ వెలుతురులో రాత్రులు కూడా యధావిధిగా కొనసాగుతాయి. పోలీసులు అనుమతిచ్చినా ఇవ్వకున్నా కోడి పందేలు ఆగవు. కోడి పందేలకు సిద్ధమయ్యే కోళ్ల ధర కనీసం 20 వేల నుంచి ప్రారంభమై 2 లక్షల వరకూ ఉంటుంది. ఇది కేవలం కోడి పుంజు ఖరీదు మాత్రమే. పందెం కోళ్లలో చాలా రకాలుంటాయి. కాకి, సేతు, పర్ల, కొక్కిరాయి, డేగ, నెమలి, కౌజు, పూర, నల్లబొర ఇంకా ఇతర రకాలున్నాయి. జాతిని బట్టి రంగును బట్టి ధర ఉంటుంది. సంక్రాంతి 6-8 నెలల ముందు నుంచే వీటికి ప్రత్యేక శిక్షణ ఉంటుంది. తిండికే చాలా ఖర్చు పెడుతుంటారు. బాదం పప్పు, పిస్తా, అంజీర్, తేనె, మటన్ కీమా, విటమిన్ ట్యాబ్లెట్స్ ఇలా మెనూ పెద్దదే ఉంటుంది. డ్రై ఫ్రూట్స్ మూడు పూటలా పెడతారు. స్నానం గోరు వెచ్చని నీటితో చేయిస్తారు. చిన్న చిన్న కొలనులు ఏర్పాటు చేసి ఈత కొట్టిస్తూ ట్రైనింగ్ ఇస్తారు. ఆయుర్వేద వనమూలికలతో తయారైన ఆయిల్‌తో కోళ్లకు మసాజ్ చేస్తారు. కోళ్లు యాక్టివ్‌గా ఉండేందుకు ఈ ప్రక్రియ తోడ్పడుతుందంటారు. కేవలం రెండు ఉభయ గోదావరి జిల్లాల్లోనే సంక్రాంతికి 300-500 బరులు సిద్ధమౌతాయి. రాజమండ్రి, కాకినాడ, రాజానగరం, కాత్రేనికోన, అమలాపురం, రాజోలు, రావులపాలెం, నఖినేటిపల్లి, అంబాజీపేట, కొత్తపేట, మలికిపురం, నర్సాపురం, భీమవరం, పాలకొల్లు, వీరవాసరం, తణుకు, ఏలూరు, భీమడోలు ఇలా అన్ని ప్రాంతాల్లో భారీగా కోడి పందేలు కోట్ల రూపాయల టర్నోవర్‌తో జరుగుతుంటాయి. బరిని బట్టి 1 లక్ష నుంచి 25 లక్షల వరకూ ఒక్కొక్క కోడి పందెం జరుగుతుంది

# భోగాపురం అలా... విజయవాడ ఇలా

విజయవాడ,డిసెంబర్ 08 (భారతశక్తి):

భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం 2026 జూన్‌కు మొదటి దశ పూర్తి చేసి విమానాలు రన్‌వేలో ల్యాండ్ చేసేందుకు సిద్ధమవుతుంటే, కృష్ణా జిల్లా గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ నిర్మాణం మాత్రం ఏళ్లకేళ్లు సాగుతోంది. ఐదున్నరేళ్ల క్రితం రూ.470 కోట్ల బడ్జెట్‌తో ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ భవనం పనులు మొదలయ్యాయి. 30 నెలల్లో పూర్తి చేస్తామని ప్రకటించారు. కానీ 68 నెలలు దాటినా ముగిసే పరిస్థితిలో లేదు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్ట్ ను ఉ ఓఖీ గ్రూప్ నిర్మిస్తోంది. రూ.4,590 కోట్లతో వేగంగా పనులు పూర్తి చేస్తున్నారు. ఇప్పటికే 90 శాతానికిపై పనులు పూర్తి అయ్యాయి. వచ్చే నెలలో విమానాల ట్రయల్ రన్స్ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. 2,800 ఎకరాల్లో 1,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం, అంతర్జాతీయ సర్వీసులు, కార్గో హబ్‌గా మారేందుకు సిద్ధమవుతున్న ఈ ప్రాజెక్ట్, ఉత్తరాంధ్ర కు మైలురాయిగా మారనుంది. గన్నవరం విమానాశ్రయం టెర్మినల్ మాత్రం ఆలస్యంగా జరుగుతోంది. 2019లో మొదలైన టెర్మినల్ నిర్మాణం, లోపలి సిమెంట్ స్ట్రక్చర్ పూర్తయినా, వెలుపలి స్టీల్ ఫ్రేములు, గ్లాస్ ఫాసాడ్ పనులు మాత్రం సాగుతున్నాయి. తాజా అంచనాల ప్రకారం, మరో ఆరు నెలలు పట్టే అవకాశం ఉంది. అంటే 2025 జూన్ లక్ష్యం కూడా దాటిపోతుంది. ఈ జాప్యం వల్ల రన్‌వే విస్తరణ చేసినా నిరుపయోగంగా పడిపోయింది. ఢిల్లీ, ముంబైకి మాత్రమే బోయింగ్ సర్వీసులు పరిమితమయ్యాయి. అంతర్జాతీయ ఫ్లైట్లు, పెద్ద ఎయిర్‌లైన్స్ సర్వీసులు ఆలస్యమవుతున్నాయి. విజయవాడ?హైదరాబాద్ రూట్‌లో ట్రాఫిక్ పెరిగినా దానికి తగ్గట్లుగా చర్యలు తీసుకోలేకపోతున్నారు. కేంద్ర ఏవియేషన్ మంత్రి కి రామ్మోహన్‌నాయుడు స్వయంగా రెండుసార్లు విజయవాడకు వచ్చి పరిశీలించారు. పనులు ఆలస్యంగా చేస్తున్న కాంట్రాక్టర్ ను హెచ్చరించారు. ఏడాదిన్నరలో కొత్త గడువులు పెట్టారు, 2025 జూన్ డెడ్‌లైన్‌లు జారీ చేశారు. కానీ పనులు మాత్రం ఊపందుకోవడం లేదు. నిర్లక్ష్యం ఎందుకన్న విమర్శలు ప్రజల నుంచి వస్తున్నాయి.

# కోటి సంతకాలు పూర్తి అయ్యాయా..

విజయవాడ, డిసెంబర్ 08 (భారతశక్తి):

జగన్మోహన్ రెడ్డి దేనిని సీరియస్ గా తీసుకోవడం లేదు. తాను బెంగళూరులో ఉంటాను మీరు పోరాటం చేయండి అన్నట్టు ఉంది ఆయన పరిస్థితి. కూటమి ప్రభుత్వంపై పిలుపునిచ్చిన ఒక్క ఆందోళన కార్యక్రమంలో సైతం జగన్మోహన్ రెడ్డి కనిపించలేదు. ఆయన ఎప్పుడూ ప్రెస్ మీట్లకు పరిమితం అవుతున్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి 175 నియోజకవర్గాల నేతలతో టచ్ లోకి వస్తున్నారు. వారికి ఆదేశాలు ఇచ్చి ఏవేవో కార్యక్రమాలను చేయిస్తున్నారు. వాటినే గ్రాండ్ సక్సెస్ అని చెప్పి ప్రకటనలు ఇస్తున్నారు. అనుకూల మీడియాలో చెప్పిస్తున్నారు. అయితే తాజాగా కోటి సంతకాల కార్యక్రమం పూర్తయిందని.. ఆ కోటి సంతకాలను రాష్ట్ర గవర్నర్కు నివేదిస్తామని జగన్మోహన్ రెడ్డి ప్రకటించారు. అయితే ఈ కోటి సంతకాలపై రకరకాల ప్రచారం సాగుతోంది. ఐదు కోట్ల మంది జనాభా ఉన్నారు. కోటి సంతకాలు అంటే ప్రతి ఐదుగురిలో ఒకరు విధిగా సంతకం చేయాలి. ఇప్పుడు కోటి సంతకాలు పూర్తయ్యాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం చెబుతోంది. అయితే ఈ సంతకాలు ఎలా చేశారు అన్నది ఇప్పుడు ప్రశ్న. పైగా దాదాపు 100 నియోజకవర్గాల్లో వైసీపీ కార్యకర్తల అంతంత మాత్రమే. చాలామంది నేతలు నియోజకవర్గాలను పట్టించుకోవడం లేదు. ఇప్పటికీ అందుబాటులో రావడం లేదు. అటువంటి చోట్ల ప్రజలు సంతకాలు చేశారా? ఏదో యాంకర్ శ్యామల లాంటి వారు హైదరాబాదులో శిబిరాలు నిర్వహించి సంతకాలను సేకరించారు. పోనీ ఆమెలా ఏపీలో ఏ నియోజకవర్గంలో అటువంటి ప్రయత్నం జరిగింది? ఇప్పుడు పొలిటికల్ వర్గాల్లో ఇదే చర్చ నడుస్తోంది కూడా. జగన్మోహన్ రెడ్డి కోటి సంతకాలు అనేసరికి అనేక రకాల సందేహాలు వచ్చాయి. అయితే కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేసిందని ఈ సంతకాలు అని చెప్పుకొచ్చారు. కానీ గతంలో ఆయన తుఫాన్లు సంభవించిన సమయంలో సైతం కోటి రూపాయల విరాళం ప్రకటించిన సందర్భాలు ఉన్నాయి.

కానీ ఆ డబ్బులు ఇచ్చిన దాఖలాలు లేవు. ఖర్చుపెట్టిన దాఖలాలు కూడా లేవు. ఎవరైనా ముఖ్యమంత్రి సహాయనిధికి సాయం అందిస్తారు. జగన్మోహన్ రెడ్డి మాత్రం తానే సొంతంగా ఖర్చు పెడతానని చెప్పి కొంచెం కొంచెం తిట్లు పంపించి చేతులు దులుపుకున్నారు. ఇప్పుడు అదే మాదిరిగా కోటి సంతకాల సేకరణ ఉంటుందని సెటైర్లు పడుతున్నాయి. ఏదైనా పార్టీ కార్యక్రమం చేసినప్పుడు సీరియస్గా చేయాలి తప్ప.. ఇలా చేస్తే మాత్రం వికటించే పరిస్థితిలే అధికం. ఆ అంశంపై ఉన్న సీరియస్ నెస్ తగ్గుతుంది.

# ఆదిమూలం రివర్స్ అటాక్..

తిరుపతి డిసెంబర్ 08 (భారతశక్తి):

తిరుపతి జిల్లా సత్యవేడు పాలిటిక్స్ రోజుకో మలుపు తిరుగుతున్నాయి. రాసలీల వీడియోతో ఇరికిపోయిన సిట్టింగ్ ఎమ్మెల్యే ఆదిమూలంను టీడీపీ అధిష్టానం పక్కన పెట్టి, శంకర్ రెడ్డి అనే కొత్త నేతను ఇంచార్జ్‌గా నియమించడంతో రగడ మొదలైంది. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నా.. తనకు సరైన ప్రోటోకాల్ దక్కడం లేదంటూ ఆదిమూలం గొడవ చేస్తున్నారు. తిరిగి తనకు పార్టీలో స్థానం దక్కదని డిసైడ్ అయిన ఆదిమూలం..ఇక తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమయ్యారట. మరోవైపు పార్టీ ఇంచార్జ్ శంకర్ రెడ్డి కూడా తనదైన శైలిలో పావులు కదుపుతూ, నియోజకవర్గంపై పట్టు సాధించే ప్రయత్నం చేస్తున్నారట. టీడీపీ అంతర్గత కలహాలతో సత్యవేడు రాజకీయం రసవత్తరంగా మారింది.కోనేటి ఆదిమూలం. సీనియర్ మోస్ట్ పొలిటికల్ లీడర్. జడ్పీటీసీ నుంచి ఎమ్మెల్యే వరకు ఎదిగారు. మొన్నటి ఎన్నికల్లో లాస్ట్ మూమెంట్‌లో టీడీపీ టికెట్ దక్కించుకుని సత్యవేడు ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత కొద్ది నెలలకే..రాసలీల వీడియో రూపంలో బ్యాడ్ లక్ ఆయన తలుపు తట్టింది. దీంతో సీఎం చంద్రబాబు ఆదిమూలంపై సస్పెన్షన్ వేటు వేశారు. పార్టీ నుంచి సస్పెండ్ చేసినప్పటి నుంచి ఆదిమూలం తిరిగి టీడీపీకి దగ్గరయ్యేందుకు రకరకాల యత్నాలు చేశారు. అయితే పార్టీ పెద్దలు మాత్రం ఆదిమూలంను పట్టించుకోలేదు.లేటెస్ట్‌గా శంకర్ రెడ్డిని టీడీపీ అధిష్టానం సత్యవేడు నియోజకవర్గ పార్టీ కోఆర్డినేటర్‌గా నియమించింది. గత కొన్నేళ్లుగా టీడీపీకి తెరవెనక సహాయ సహకారాలు అందిస్తున్న శంకర్ రెడ్డి ఇప్పుడు నేరుగా సీన్‌లోకి వచ్చారు. మరోవైపు తనకు పార్టీలోకి రీఎంట్రీ లేదని కన్ఫామ్ చేసుకున్న ఆదిమూలం..ఇక రివర్స్ అటాక్ స్టార్ట్ చేశారు. పార్టీ ఇంచార్జ్ శంకర్ రెడ్డిపై మాటల యుద్ధానికి దిగుతున్నారు. ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గమైన సత్యవేడులో శంకర్ రెడ్డికి ఏం పని అంటూ..విమర్శలు ఎక్కుపెడుతున్నారు ఎమ్మెల్యే. తాను దళితుడిని అయినందు వల్లే అధికారులు గౌరవం ఇవ్వడం లేదని, ప్రోటోకాల్ ఉల్లంఘన జరుగుతుందంటూ వాయిస్ రైజ్ చేస్తున్నారు. దీంతో నియోజకవర్గంలో టీడీపీ రెండు వర్గాలుగా విడిపోయింది. ఇటీవల జరిగిన పార్టీ సమావేశంలోనూ రెండు వర్గాలు గొడవ పడ్డాయి. ఈ వివాదం క్రమంగా ముదురుతోంది.నియోజకవర్గ ఇంచార్జ్‌గా వచ్చిన శంకర్ రెడ్డి కూడా తనదైన శైలిలో పావులు కదుపుతున్నారు. దూకుడుగా ముందుకు వెళ్తూ ఎమ్మెల్యే ఆదిమూలంకు అన్ని విధాలుగా చెక్ పెట్టి, ఆయనను ఒంటరి చేసే ప్రయత్నాలు మొదలుపెట్టారట. నియోజకవర్గమంతా కలియ తిరుగుతూ మండలాల వారీగా కొత్త టీమ్‌ను ఏర్పాటు చేసుకుంటున్నారు. ఆదిమూలంకు వ్యతిరేక వర్గాన్ని కూడగడుతున్నారు. అధిష్టానం ఫ్రీ హ్యాండ్ ఇవ్వడంతో సత్యవేడులో మళ్లీ పార్టీని గాడిన పెట్టే పనిలో ఉన్నారు.మరోవైపు నియోజకవర్గంలోని ఎస్సీ నాయకులంతా ఇటీవల తిరుపతిలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆదిమూలం వ్యవహారాన్ని ఎండగట్టడం సంచలనంగా మారింది. పార్టీ నిర్ణయమే తమకు శిరోధార్యమని, తమ నాయకుడు శంకర్ రెడ్డి మాత్రమే అని ఎస్సీ నాయకులు గట్టిగా తెగేసి చెబుతున్నారు. దళిత కార్డుతో శంకర్ రెడ్డిని ఇరుకున పెట్టాలని చూడటం తగదని ఎమ్మెల్యే ఆదిమూలంపై



ఆయన సొంత సామాజికవర్గం బాణాలు ఎక్కుపెడుతోంది.వైసీపీలో ఉన్నప్పుడు కూడా ఆదిమూలం తమను ఇలానే ఇబ్బందులు పెట్టేవారని, టీడీపీలోకి వచ్చాక కూడా ఆయన వైఖరిలో మార్పు రాలేదని తెలుగు తమ్ముళ్లు ఎదురుదాడికి దిగారు. ఇలా సైకిల్ పార్టీలో సరికొత్త పొలిటికల్ గేమ్..సత్యవేడు పాలిటిక్స్‌లో చర్చనీయాంశంగా మారింది. రాబోయే రోజుల్లో ఆదిమూలం రియాక్షన్ ఎలా ఉంటుందో..టీడీపీ అధిష్టానం ఈ వ్యవహారానికి ఎలా చెక్ పెడుతుందో చూడాలి.

# స్మృతి మంధాన పెళ్లి రద్దు..

ముంబై, డిసెంబర్ 8,

భారత మహిళా క్రికెటర్ స్మృతి మంధాన – మ్యూజిక్ డైరెక్టర్ పలాశ్ ముచ్చల్ పెళ్లి రద్దు అయ్యింది. ఈ విషయాన్ని స్మృతి మంధాన సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. పలాశ్ ముచ్చల్‌తో తన పెళ్లి రద్దయినట్లు స్మృతి మంధాన ఇన్‌స్టా స్టోరీలో రాసుకొచ్చారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం స్మృతి మంధాన పలాశ్ ముచ్చల్ వివాహం నవంబర్ 29న జరగాల్సి ఉంది. అయితే ముహూర్తానికి కొన్ని గంటల ముందు స్మృతి మంధాన తండ్రి అనారోగ్యానికి గురికావటం, ఆ తర్వాత పలాశ్ ముచ్చల్ అస్వస్థత తదితర కారణాలతో వీరి వివాహం వాయిదా పడింది. ఆ తర్వాత ఎన్నో వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. ఈ క్రమంలోనే పెళ్లిపై కీలక ప్రకటన చేశారు స్మృతి మంధానకొన్ని వారాలుగా తన జీవితం చుట్టూ చాలా ఊహాగానాలు నడిచాయన్న స్మృతి మంధాన.. ఇలాంటి సమయంలో తాను మాట్లాడటం చాలా ముఖ్యమంటూ ఇన్‌స్టా స్టోరీలో రాసుకొచ్చారు. సాధారణంగా తాను అన్నీ గోప్యంగా ఉండాలనుకునే వ్యక్తినని కానీ.. పెళ్లి రద్దయిందని అందరికీ స్పష్టంగా చెప్పాలనుకుంటున్నానని రాసుకొచ్చారు. ఈ విషయాన్ని ఇక్కడితో ముగించాలని.. రెండు కుటుంబాల గోప్యతను గౌరవించాలని స్మృతి మంధాన కోరారు. జీవితంలో ముందుకెళ్లేందుకు స్పేస్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. భారతదేశం తరుపున మరిన్ని మ్యాచ్‌లు ఆడి, ట్రోఫీలు గెలుస్తానని.. దేశాన్ని అత్యున్నత స్థాయిలో నిలిపేందుకు ప్రయత్నిస్తానని రాసుకొచ్చారు, తనకు మద్దతుగా నిలిచిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు.మరోవైపు స్మృతి మంధానతో పెళ్లి రద్దుపై పలాశ్ ముచ్చల్ స్పందించారు. తన పర్సనల్ రిలేషన్‌షిప్ ముగించాలనే నిర్ణయానికి వచ్చినట్లు సోషల్ మీడియాలో అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు ఇన్‌స్టాలో ఎమోషనల్ స్టోరీ రాసుకొచ్చారు. జీవితంలో ముందుకు సాగడానికి.. వ్యక్తిగత సంబంధాల నుంచి బయటకు వస్తున్నానంటూ ఇన్‌స్టా స్టోరీ షేర్ చేశారు. నిరాధారమైన రూమర్ల గురించి ప్రజలు స్పందించిన విధానం తనకు చాలా కష్టంగా తోచిందన్న పలాశ్ ముచ్చల్.. గాసిప్ ఆధారంగా ఒకరిపై నిర్ణయానికి రావడం మానుకోవాలని ప్రజలకు సూచించారు. మన మాటలు ఎంతలా గాయపరుస్తాయనేదీ మనం అసలు ఊహించలేమని రాసుకొచ్చారు.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
ద.మ రైల్వేలోని టెండరు ప్రకటన వివరాలను మా వెబ్‌సైట్
website : www.scr.indianrailways.gov.in

**E-Tender No. : DRM/Works/ BZA/41/2025, Dated : 5-12-2025**

PUB/1561

భారత రాష్ట్రపతి తరపున దిగువ పేర్కొన్న సంతకందారు దిగువ పేర్కొన్న పనుల కోసం దిగువ పేర్కొన్న తేదీలో గం.15.00 వరకు ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

వరుస సంఖ్య: 1. టెండర్ నెం : ఇ-37-సెంట్రల్ - బిజెడ్ఎ-2025, పని పేరు : ఎస్‌డబ్ల్యు-1, విజయవాడ డివిజన్: జిడిఆర్-బిజెడ్ఎ & బిజెడ్ఎ-విఎస్‌కెపి సెక్షన్:1) టిఆర్ఆర్ (పి) ఎక్స్‌జి. 60 కెజిలు/90యుటిఎస్ పిఎస్‌సి స్లీపర్స్‌పై రైల్స్ 1660 కి.మీ. 27.862 సాంద్రతతో చేపట్టాలి. 2) సిటిఆర్ (పి) 60 కెజీలు ఆర్ 260 రైల్స్ 1660 వైడర్ స్లీపర్ డెన్సిటీపై మొత్తం ట్రాక్ పొడవు 2.656 టికెఎం. ఎస్‌డబ్ల్యు-2) విజయవాడ సెక్షన్:జిడిఆర్-బిజెడ్ఎ & బిజెడ్ఎ-విఎస్‌కెపి సెక్షన్స్ : సిటిఆర్ (పి) ఎక్స్‌జి 52 కెజీలు/ యుటిఎస్ & 60 కెజీ/90 యుటిఎస్ & 60 కెజీ/90యుటిఎస్ (ఎన్‌హెచ్) రైల్స్ పిఎస్‌సి5/పిఎస్‌సి6 (ఎస్‌హెచ్) స్లీపర్స్ 1540/1660 కి.మీ.సాంద్రత కొత్త 60 కెజీ/ఆర్260 రైల్స్ కొత్త వైడర్ స్లీపర్స్ 1660 నంబర్లు /కి.మీ. రీకాప్‌మెంట్ మరియు బాలస్ట్ కుషన్ 35 సెం.మీ. మరియు డీప్ స్క్రీనింగ్ బాలస్ట్ మొత్తం పొడవు 3.482 కి.మీ. ప్రయాణీకుల లూప్ లైన్స్ వద్ద చేపట్టాల్సివుంది. టెండర్ విలువ : రూ.3,21,66,284/-. ఇఎండి: రూ.3,10,800/- పని పూర్తి చేసేందుకు గడువు: 12 (పన్నెండు నెలలు). ముగింపు తేదీ: 26-12-2025.

వరుస సంఖ్య: 2. టెండర్ నెం : ఇ-45-ఈస్ట్-బిజెడ్ఎ-2025, పని పేరు : టిఎన్‌కెయు, ఎరెవిడి,పికెఒ గూడ్స్‌షెడ్స్ ఎస్ఎస్ఇ/వర్క్స్/ బివిఆర్ఎం సబ్‌డివిజన్ వద్ద ప్రతిపాదిత మిగతా పనులను చేపట్టాల్సివుంది. ఎస్‌డబ్ల్యు1:ఎకెవిడి ఎస్ఎస్ఇ/వర్క్స్/ బివిఆర్ఎం సెక్షన్ వద్ద లోడింగ్/ అన్‌లోడింగ్ పిఎఫ్ ఎకెవిడి వద్ద చేపట్టాల్సివుంటుంది. ఎస్‌డబ్ల్యు 2 : గూడ్స్‌షెడ్ ఏరియాలో సరిహద్దు గోడ ఏర్పాటు దానితోపాటుగా గట్స్ మరియు ఎకెవిడి స్టేషన్ వద్ద ఎస్ఎస్ఇ/వర్క్స్/ బివిఆర్ఎంసెక్షన్ వద్ద ప్లాంటేషన్ చేపట్టాల్సి ఉంటుంది. ఎస్‌డబ్ల్యు 3 : ఎకెవిడి వద్ద ఎస్ఎస్ఇ/వర్క్స్/బివిఆర్ఎం సెక్షన్ వద్ద డ్రైనేజి ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. ఎస్‌డబ్ల్యు4: పికెఒ వద్ద ఎస్ఎస్ఇ/వర్క్స్/బివిఆర్ఎం సెక్షన్ వద్ద లోడింగ్/అన్‌లోడింగ్ పిఎఫ్ వద్ద చేపట్టాల్సి వుంది. ఎస్‌డబ్ల్యు5: గూడ్స్‌షెడ్ ఏరియా వద్ద బౌండరీ వాల్స్ ఏర్పాటు మరియు దానితోపాటు పికెఒ స్టేషన్ వద్ద ఎస్ఎస్ఇ/వర్క్స్/బివిఆర్ఎం సెక్షన్ వద్ద ప్లాంటేషన్ చేపట్టాల్సి ఉంటుంది. ఎస్‌డబ్ల్యు6: టిఎన్‌కెయు వద్ద ఎస్ఎస్ఇ/వర్క్స్/ బివిఆర్ఎం సెక్షన్ వద్ద గూడ్స్ పిఎఫ్‌తో పాటుగా డ్రైనేజి ఏర్పాట్లు చేపట్టాల్సి ఉంటుంది. టెండర్ విలువ : రూ.8,59,19,881/-. ఇఎండి: రూ.5,79,600/- పని పూర్తి చేసేందుకు గడువు: 12 (పన్నెండు నెలలు). ముగింపు తేదీ: 30-12-2025.

1) టెండరు షరతులు/ఇతర వివరాలను పని యొక్క పూర్తి వివరాలు, అదే మాదిరిగా పైన పేర్కొన్న పనులు, అర్హత తదితరమైనవి టెండర్ డాక్యుమెంట్‌లో ప్రచురించబడినవి. దీనికి సంబంధించి www.ireps.gov.in వెబ్‌సైట్ వద్ద సందర్శించి పొందవచ్చును.
2) ఔత్సాహిక టెండర్‌దారులంతా టెండరు ముగింపు తేదీ కంటే ముందుగా టెండర్‌కు సంబంధించి ఏమైనా మార్పులు లేదా సవరణలు ఉన్నట్లయితే వాటిని చూసేందుకు దయచేసి www.ireps.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలి.
3) డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్), ఎస్‌సిరైల్వే, విజయవాడ మరియు ఎడిఇఎన్ సబ్‌డివిజనల్ కార్యాలయాలు, విజయవాడ డివిజన్ యొక్క నోటీసు బోర్డుపై కూడా టెండరు ప్రకటనలు చూడవచ్చు.
4) ఎలాంటి కారణం చూపకుండా టెండర్‌ను రద్దు చేసే అధికారం రైల్వేశాఖ వారికి ఉన్నదని తెలియజేయడమైనది.

**డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్), విజయవాడ**

**ఇ-టెండర్ ఆహ్వాన ప్రకటన**
**http://www.ireps.gov.in ద్వారా**

PUB/1562

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, ట్రాక్షన్ డిస్ట్రిబ్యూషన్, సికింద్రాబాద్ వారు ఇ-టెండర్ విధానం ద్వారా సింగిల్ పాకెట్ సిస్టమ్ ఆఫ్ టెండరింగ్ విధానం ప్రకారం టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

వరుస సంఖ్య: 1. ఎన్ఐటి నెం:సి/ఇ.29/ టిఆర్‌డి/ఎస్‌సి/54/2025-26, తేది: 25.11.2025, ఎస్‌సి డివిజన్-ఎస్‌సి-డబ్ల్యుడి సెక్షన్: ప్రతిపాదిత ఆర్‌సి-1, 2, 3 యొక్క అగ్‌మెంటేషన్ పనులు, రాజశ్రీ సిమెంట్ పనులు మాల్‌ఖైడ్ రోడ్ స్టేషన్ దీనితో పాటుగా యార్డ్ మాడిఫికేషన్ పనులు.
అంచనా విలువ : రూ.97,35,221.90/-. పని పూర్తి చేసేందుకు గడువు: 120 రోజులు. ముగింపు తేదీ: 02-1-2026, గం.15.00

1) బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కోసం దయచేసి www.ireps.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలి.
2) టెండరర్లు ఇ-టెండరింగ్ విధానం ద్వారా మాత్రమే పాల్గొనాలి మరియు కొత్త మాన్యువల్ టెండర్లు అంగీకరించబడవు.
3) టెండరు షరతులు/ఇతర వివరాలను పని యొక్క పూర్తి వివరాలు, అదే మాదిరిగా పైన పేర్కొన్న పనులు, అర్హత తదితరమైనవి టెండర్ డాక్యుమెంట్‌లో ప్రచురించబడినవి. దీనికి సంబంధించి www.ireps.gov.in వెబ్‌సైట్ వద్ద సందర్శించి పొందవచ్చును.
4) ఔత్సాహిక టెండర్లదారులంతా వారి యొక్క టెండర్ ఫామ్ కాస్ట్‌ను మరియు ఇఎండిని ఆన్‌లైన్ చెల్లింపు విధానం ద్వారా మాత్రమే చెల్లించాలి.
5) సీనియర్ డిఇఇ/టిఆర్‌డి, సికింద్రాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారి యొక్క కార్యాలయం యొక్క నోటీసు బోర్డుపై కూడా అన్ని పనిదినాల్లో టెండర్ యొక్క ప్రకటనను చూడవచ్చు.
6) ఎలాంటి కారణం చూపకుండా టెండర్‌ను రద్దు చేసే అధికారం రైల్వే శాఖ వారికి ఉన్నదని తెలియజేయడమైనది.
7) ఔత్సాహిక టెండర్లదారులంతా జిఎస్‌టిఐఎన్ ఐడెంటిఫికేషన్ నెంబర్‌ను పొందాలి మరియు వారి యొక్క ఆఫర్లతో పాటుగా దీన్ని సమర్పించాల్సి ఉంటుంది.
8) టెండర్లదారులంతా టెండర్ల సమర్పణ సమయం ప్రారంభమయ్యే నాటికి సవరణలను (ఆన్‌లైన్ విధానంలో మాత్రమే) పరిశీలించుకోవాలి.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ టిఆర్‌డి, సికింద్రాబాద్.

A1978

మరిన్ని టెండర్ నిబంధనలు / వివరాల కోసం మరియు టెండర్ పత్రాలను డౌన్‌లోడ్ చేసుకోవడానికి,
**https://www.ireps.gov.in**
లేదా
**www.scr.indianrailways.gov.in**
వెబ్‌సైట్‌ను సందర్శించండి


# సలసలగా మారుతున్న శింగనమల

అనంతపురం, డిసెంబర్ 08 (భారతశక్తి):

శింగనమల నియోజకవర్గంలో టీడీపీ, వైసీపీలు పోటా పోటీగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉండగానే శింగనమలలో ఎన్నికల హీట్ మొదలయిందని చెప్పాలి. ప్రస్తుత ఎమ్మెల్యే,మాజీ మంత్రి ఇద్దరూ చెరొక పార్టీ తరుపున కార్యక్రమాలను చేపట్టడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో కంటే శింగనమలలో ఇప్పటికే పొలిటికల్ హీట్ పెరిగిందంటున్నారు. అనంతపురం జిల్లాలోని శింగనమల నియోజకవర్గం రిజర్వ్‌డ్ నియోజకవర్గం. వచ్చే ఎన్నికల నాటికి ఇది రిజర్వ్ డ్ నియోజకవర్గంగా ఉంటుందని చెప్పలేని పరిస్థితి. ఎందుకంటే నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ఈ నియోజకవర్గం ఎలాగైనా మారే అవకాశముంది.అయితే శింగనమలలో గత ఎన్నికల్లో టీడీపీ తరుపున పోటీ చేసిన బండారు శ్రావణి విజయం సాధించారు. వైసీపీ అభ్యర్థి వీరాంజనేయులుపై గెలుపొందారు. గతంలో ఈ నియోజకవర్గం కాంగ్రెస్ కు కంచుకోట. ఆ తర్వాత వైసీపీకి అడ్డాగా మారింది. 2019 ఎన్నికల్లో వైసీపీ నుంచి గెలిచిన జొన్నలగడ్డ పద్మావతిని పక్కనపెట్టి జగన్ కొత్త ప్రయోగం చేశారు. ట్రక్కు డ్రైవర్ వీరాంజనేయులును పోటీకి దింపారు. రాష్ట్రమంతటా ప్రచారం చేసుకున్నారు. తాను ట్రక్కు డ్రైవర్ కు సీటు ఇచ్చనని, డబ్బులున్న వారికి ఇవ్వలేదని,సామాన్యులకు తమ పార్టీ పెద్దపీట వేస్తుందని పదే పదే చెప్పారు. కానీ శింగనమల ప్రజలు వైసీపీ అభ్యర్థిని ఆదరించలేదు. 2019 ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన బండారు శ్రావణికే పట్టం కట్టారు.కానీ మాజీ మంత్రి, మాజీ పీసీసీ చీఫ్ సాకే శైలజానాథ్ వైసీపీలో చేరిన తర్వాత ఈ నియోజకవర్గంలో వైసీపీ మళ్లీ పుంజుకుంది. శైలజానాథ్ అక్కడే ఉండి ప్రజా సమస్యలపై స్పందిస్తున్నారు. అరటి రైతులకు గిట్టుబాటు ధర లభించలేదని ఆయన కలెక్టరేట్ వద్ద ఆందోళనకు దిగారు. ఇక తాజాగా ఒక రైతు మరణించడంతో దానిపై కూడా వైసీపీ, టీడీపీ రాజకీయాలు చేశాయి. అరటి పంట వేసి నష్టపోయి రైతు చనిపోయాడని వైసీపీ నేతలు చెబుతుంటే, టీడీపీ నేతలు మాత్రం ఆర్థికంగా నష్టపోయి ఆత్మహత్య చేసుకున్నాడని చెబుతున్నారు.

# సాగర తీరంలో రియల్ బూమ్

విశాఖపట్టణం, డిసెంబర్ 08 (భారతశక్తి):

సాగరతీరం విశాఖపట్నం అభివృద్ధి మీద ఏపీ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. దీంతో విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక సంస్థలు ముందుకు వస్తున్నాయి. దీంతో విశాఖలో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటోంది. అయితే నిర్మాణ రంగాన్ని సిబ్బంది కొరత వేధిస్తోందని బిల్డర్లు చెప్తున్నారు. మౌలిక వసతుల ప్రాజెక్టులలో పురోగతి ఉన్నప్పటికీ.. నైపుణ్యం కలిగిన సిబ్బంది సరైనంతగా లేకపోవటంతో అమల్లో జాప్యం జరుగుతోందని చెప్తున్నారు. దీంతో ఖర్చులు పెరుగుతున్నాయని వెల్లడిస్తు?న్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నం అభివృద్ధి మీద ప్రత్యేక దృష్టి సారించింది. సాగర తీరం విశాఖను ఏపీ ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తోంది. ఈ క్రమంలోనే విశాఖపట్నానికి జాతీయ, అంతర్జాతీయ సంస్థలు తరలి వస్తున్నాయి. గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ఐటీ సంస్థలు కూడా విశాఖలో పెట్టుబడులు పెడుతున్నాయి. దీంతో విశాఖపట్నం సహా ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ రంగం క్రమంగా పుంజుకుంటోంది. దీనికి తగినట్లుగానే నిర్మాణ రంగం కూడా పుంజుకుంది. అయితే విశాఖలో నిర్మాణ రంగాన్ని ఓ సమస్య ఇబ్బంది పెడుతోందని నిర్మాణ రంగంలోని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.విశాఖపట్నంలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో నిర్మాణ కార్యకలాపాలు పెరుగుతున్నాయి, అయితే నైపుణ్యం కలిగిన కార్మికుల కొరత కారణంగా విశాఖపట్నం నగర వృద్ధి మందగిస్తోందని బిల్డర్లు అభిప్రాయపడుతున్నారు. స్మార్ట్-సిటీ అప్‌గ్రేడ్‌లు, విమానాశ్రయ విస్తరణ, గృహనిర్మాణ ప్రాజెక్టులలో పురోగతి ఉన్నప్పటికీ.. నైపుణ్యం కలిగిన కార్మికుల కొరత కారణంగా వీటి అమలు ఆలస్యం అవుతోందని అంటున్నారు. ఫలితంగా ఖర్చులను పెంచుతోందని కాంట్రాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. అనుభవజ్ఞులైన మేసన్‌లు, ఎలక్ట్రీషియన్లు, ఫినిషింగ్ కార్మికులు దొరకడం లేదని చెప్తున్నారు. దీంతో ప్రాజెక్టుల నిర్మాణం ఆలస్యమవుతోందని.. ఫలితంగా ఖర్చులు పెరగడమే కాకుండా, చిన్న, మధ్య తరహా సంస్థలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని



చెప్తున్నారు.మరోవైపు విశాఖపట్నం నగరంలో మరిన్ని పనులు చేపట్టడానికి బిల్డర్లు సిద్ధంగా ఉన్నప్పటికీ.. నైపుణ్యం కలిగిన కార్మికుల కొరత వేధిస్తోందని క్రెడాయ్ అధికారులు చెప్తున్నారు. విశాఖపట్నం దాని మౌలిక సదుపాయాల లక్ష్యాలను చేరుకోవాలంటే బలమైన, నమ్మదగిన శ్రామిక శక్తి అవసరమని వెల్లడిస్తు?న్నారు. సిబ్బందిలో పనితనాన్ని మెరుగుపరచడానికి , బిల్డర్లలో విశ్వాసాన్ని పెంపొందించడానికి క్రెడాయ్ నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోందన్నారు.మరోవైపు నైపుణ్యం కలిగిన సిబ్బంది కొరత కారణంగా విశాఖపట్నంలో ఇప్పటికే మున్సిపల్ ప్రాజెక్టుల నిర్మాణాలు మందగించాయి. ముఖ్యంగా రోడ్డు పనులు, పబ్లిక్ హాస్టళ్ల వంటి మునిసిపల్ ప్రాజెక్టులను నెమ్మదించాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాగే ఆలస్యమయ్యే కొద్దీ ఇళ్లు కొనుగోలు చేసే వారిలో విశ్వాసం తగ్గుతుందని రియల్ ఎస్టేట్ డెవలపర్లు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో నైపుణ్యం కలిగిన సిబ్బంది కోసం.. స్కేల్-అప్ అప్రెంటిస్‌షిప్‌లు, కాంట్రాక్టర్-ఇన్‌స్టిట్యూట్ లింకేజీలు, ప్రోత్సాహకాలు వంటివి అమలు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

# జాతీయ నేతలు ఎవరు..

న్యూఢిల్లీ, డిసెంబర్ 08 (భారతశక్తి):

జాతీయ రాజకీయాల్లో రాణించాలని, గుర్తింపు సాధించాలని చాలామంది నేతలు కోరుకుంటారు. అందులో సక్సెస్ అయ్యేది కొందరే. సాధారణంగా రాష్ట్రాల్లో రాజకీయం చేసేవారు కేంద్ర రాజకీయాలకు ఇష్టపడరు. కానీ తెలంగాణలో కేసీఆర్ వంటి వారు దేశ ప్రధాని అయిపోవాలని కలగన్నారు. చంద్రబాబు కంటే తన ఇమేజ్ ఎక్కువని భ్రమపడ్డారు. అయితే ఇలా జాతీయ రాజకీయాల్లోకి వెళ్లి గర్జించాలనుకున్న ఆయన తన కుమారుడి రాజకీయ భవిష్యత్తును ప్రమాదంలో పెట్టేశారు. కుమార్తెను కేంద్రమంత్రిగా చేసే అవకాశం వచ్చింది కానీ.. అదే కేంద్రంతో కయ్యానికి కాలు దువ్వారు. ఆమె జైలు జీవితానికి కారణం అయ్యారు. జైలు నుంచి వచ్చిన ఆమెను పార్టీ నుంచి బహిష్కరించారు.చంద్రబాబుకు ఇప్పుడే కాదు చాలాసార్లు జాతీయ రాజకీయాల్లో అవకాశం వచ్చింది. కానీ ఆయన మాత్రం రాష్ట్ర రాజకీయాల్లోనే ఉండాలని ఆసక్తి చూపారు. ఉమ్మడి ఏపీ లోను, నవ్యాంధ్రప్రదేశ్ లోను రాష్ట్రం మాత్రమే అభివృద్ధి చేయాలని కంకణం కట్టుకున్నారు. దేశ రాజకీయాల విషయంలో భ్రమ పడలేదు. 2018లో మోడీ నాయకత్వాన్ని వ్యతిరేకించి ఎన్డీఏ నుంచి బయటకు వచ్చారు. ఆ సమయంలో సైతం తానేదో ఈ దేశానికి ప్రధాని అయిపోతానని చెప్పలేదు. ఏపీకి తగు రీతిలో న్యాయం జరగలేదని మాత్రమే ఎదురు తిరిగారు. చంద్రబాబు ఎన్నడు నేల విడిచి సాము చేయలేదు. వాస్తవాన్ని గుర్తించి మాత్రమే రాజకీయాలు చేశారు.ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు అంటే చంద్రబాబు, రేవంత్, కెసిఆర్, జగన్మోహన్ రెడ్డి చుట్టూ నడిచాయి. ఇందులో జాతీయ పార్టీగా ఉన్న కాంగ్రెస్ నుంచి ముఖ్యమంత్రి అయ్యారు రేవంత్ రెడ్డి. ఆయన విషయాన్ని పక్కన పెడదాం. ఎందుకంటే కాంగ్రెస్ జాతీయస్థాయిలో తమ పార్టీ వ్యవహారాలను చూసుకుంటుంది కాబట్టి. 2019లో బిజెపి పరోక్ష సహకారంతో అధికారంలోకి వచ్చారు జగన్. ఒకటి కాదు రెండు కాదు 22 ఎంపీ స్థానాలతో మంచి విజయం సాధించారు. బిజెపికి పరోక్షంగా సహకారం అందించారు. బిజెపి సహకారాన్ని తీసుకున్నారు. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలను ఉత్సవ విగ్రహాలుగా మార్చేశారు. ఒకరిద్దరు ఎంపీలు తప్ప అందరూ డమ్మీలే. కెసిఆర్ పరిస్థితి కూడా అదే. తనను తాను రాజుగా ప్రకటించుకున్నారు. ఇతర రాజకీయ పార్టీలు, జాతీయ పార్టీలను శత్రువులుగా మార్చుకున్నారు.కానీ చంద్రబాబు అలా కాదు. జాతీయ రాజకీయాల్లో తనకంటూ ఒక ముద్ర చాటుకునే ప్రయత్నం చేశారే తప్ప.. తానే కింగ్ అని భావించలేదు.

అటల్ బిహారీ వాజ్పేయి హయాంలో జిఎంసి బాలయోగిని లోక్సభ స్పీకర్ గా ఎంపిక చేయడంలో చంద్రబాబు కృషి ఉంది. ఒక ఎర్రం నాయుడు, ఒక అశోక్ గజపతి రాజు,, ఓ సుజనా చౌదరి, ఓ రామ్మోహన్ నాయుడు, ఓ పెమ్మసాని చంద్రశేఖర్.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎంతోమంది కేంద్రమంత్రులు అయ్యారు టిడిపి హయాంలో. కానీ తన రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే జగన్మోహన్ రెడ్డి కేంద్ర పెద్దలతో సఖ్యత ఏర్పరచుకున్నారే తప్ప.. ఒక్కరంటే ఒక్కరికి రాజకీయ ప్రయోజనాలు కల్పించారా? కెసిఆర్ పరిస్థితి కూడా అదే. తాను ఒక సీనియర్ అని ఎక్కువగా విర్రవీగుతుంటారు. జాతీయస్థాయిలో ముద్రచాటి ఈ దేశానికి ప్రధాని అయిపోవాలని కలలు కన్నారు. సొంత కుమార్తెకు కేంద్రమంత్రి పదవి వచ్చే అవకాశం ఉన్న.. పొందలేకపోయారు కేసీఆర్. ఇలా ఎలా చూసుకున్నా కెసిఆర్, జగన్మోహన్ రెడ్డి కంటే చంద్రబాబు జాతీయ స్థాయిలో బలమైన ఉనికి చాటుకున్న వారే.

# బచ్చల భారతి గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం.

మణుగూరు, డిసెంబర్ 08 (భారతశక్తి): మండల పరిధిలోని సమితి సింగారం గ్రామ పంచాయితీ సర్పంచ్ గా బరిలో ఉన్న బచ్చల భారతి 5వ వార్డులో గెలుపే లక్ష్యంగా సోమవారం విస్తృతంగా ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. డిసిసిబి డైరెక్టర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుళ్లూరు బ్రహ్మయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు గురిజాల గోపి ఆమెకు మద్దతుగా ప్రచారంలో పాల్గొని ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ సమితి సింగారంలో అందరికి సుపరిసితురాలు బచ్చల భారతిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, అక్షర మహిళా మండలి సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

కూటమి ప్రభుత్వం మరో సూపర్ సిక్స్ ఎన్నికల హామీని నెరవేర్చి ముందుకు సాగిందని అని డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్య నారాయణ రెడ్డి పేర్కొన్నారు.మహిళలకు స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ఆగస్టు 15 నుండి రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికి ప్రయాణం చేయాలన్నా టికెట్ లేని ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించింది మహిళలు ఆధార్, ఓటర్ ఐడీ, రేషన్‌కార్డు ఏదో ఒకటి చూపించి ఉచితంగా ప్రయాణించవచ్చు అని అన్నారు.

# రంగంలోకి గంటా వారసుడు...

విశాఖపట్టణం,డిసెంబర్ 08 (భారతశక్తి):

: తెలుగుదేశం పార్టీలో చాలామంది సీనియర్ నేతలు ఉన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న నేతలు ఉన్నారు. అయితే అటువంటి వారిలో చాలామంది క్రియాశీలక రాజకీయాల నుంచి తప్పుకున్నారు. తమ వారసులకు అవకాశాలు ఇచ్చారు. ఒకరిద్దరు తప్ప మిగతా వారంతా తమ వారసులకు టిక్కెట్లు ఇప్పించుకుని గెలిపించుకోగలిగారు. అశోక్ గజపతి రోజు తో పాటు యనమల రామకృష్ణుడు లాంటి నేతలు తమ వారసులను రాజకీయాల్లోకి తెచ్చి సక్సెస్ అయ్యారు. వచ్చే ఎన్నికల్లో యనమల రామకృష్ణుడు లాంటి నేతలు సైతం తమ వారసులను పోటీ చేయించి క్రియాశీలక రాజకీయాల నుంచి తప్పుకోవాలని చూస్తున్నారు. అయితే ఆ జాబితాలోకి వచ్చారు మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు. వచ్చే ఎన్నికల నాటికి క్రియాశీలక రాజకీయాల నుంచి గంటా తప్పుకుంటారని ప్రచారం సాగుతోంది. ఇటీవల తన పుట్టినరోజు వేడుకల్లో సైతం ఇదే తరహా సంకేతాలు ఇచ్చినట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో తన



బదులు కుమారుడు గంటా రవితేజ పోటీ చేస్తారని గంటా శ్రీనివాసరావు సన్నిహితుల వద్ద తన మనసులో ఉన్న మాటను వ్యక్తం చేశారట. ఇప్పటికే అధినేత చంద్రబాబు సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం.ప్రకాశం జిల్లానుంచి వ్యాపారరీత్యా విశాఖలో అడుగుపెట్టారు గంటా శ్రీనివాసరావు. విశాఖ రాజకీయాల్లో తనదైన ముద్ర చాటుకుంటూ వస్తున్నారు. డబుల్ హ్యాట్రిక్ విజయం సాధించిన నేతగా కూడా గుర్తింపు పొందారు. ఒకసారి ఎంపీగా.. ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన చరిత్ర ఆయనది. ఒకచోట గెలిస్తే మరోసారి అక్కడ ఆయన ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి లేదు. అయితే ఇప్పుడు రెండోసారి ఆయన భీమిలి నుంచి గెలిచారు. అయితే సుదీర్ఘకాలం మంత్రిగా వ్యవహరించిన ఆయనకు సమీకరణలో భాగంగా ఈసారి అవకాశం లేకుండా పోయింది. చివరి నిమిషం వరకు భీమిలి సీటు ఇస్తారా? ఇవ్వరా? అనే అనుమానం ఉండేది. కానీ చంద్రబాబు ఆయనకు చివరి నిమిషంలో అవకాశం ఇచ్చారు. మాజీ మంత్రి అవంతి శ్రీనివాసరావు పై పోటీ చేసిన గంటా ఏకంగా 90 వేలకు పైగా ఓట్ల తేడాతో గెలిచారు. దీంతో ఆయనకు మంత్రి పదవి ఖాయమని అంతా అంచనా వేశారు. కానీ వివిధ సమీకరణలో మాత్రం ఆయనకు చాన్స్ దక్కకుండా పోయింది.ప్రస్తుతం భీమిలి నియోజకవర్గంలో గంటా శ్రీనివాసరావు కంటే ఆయన కుమారుడు రవితేజ చాలా యాక్టివ్ గా ఉన్నట్లు తెలుస్తోంది. ఒక్క మాటలో చెప్పాలంటే షాడో ఎమ్మెల్యే ఆయనేనని ప్రచారం జరుగుతోంది. వచ్చే ఎన్నికల్లో రవితేజ తో పోటీ చేయించాలని గంటా శ్రీనివాసరావు భావిస్తున్నారు. మొన్న ఆ మధ్యన లోకేష్ కు మద్దతుగా విశాఖ నగరవ్యాప్తంగా భారీ హోర్డింగులు ఏర్పాటు చేశారు. భవిష్యత్తులో లోకేష్ టీంలో గంటా రవితేజ ఉండబోతున్నట్లు ప్రచారం సాగుతోంది. దానికి తగ్గట్టుగానే గంటా రవితేజ ప్రమోట్ చేసే పనిలో పడ్డారు. అందులో భాగంగా ఇటీవల తన పుట్టినరోజు వేడుకల్లో సైతం కుమారుడు పోటీపై క్లారిటీ ఇచ్చేశారు గంటా. టిడిపి శ్రేణులు సైతం అందుకు ఫిక్స్ అయిపోయాయి కూడా.

# కమలంలో కలకలం...

హైదరాబాద్, డిసెంబర్ 08 (భారతశక్తి):

తెలంగాణలోని బీజేపీ ఎమ్మెల్యేలు కట్టు తప్పుతున్నట్లు కనిపిస్తుంది. గతంలో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కూడా పార్టీకి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారు. ఆయనపై పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. అయితే ఆయన ఎమ్మెల్యే పదవిపై మాత్రం స్పీకర్ కు ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో రాజాసింగ్ ఎమ్మెల్యేగానే కొనసాగుతున్నారు. అదే సమయంలో ఆయన తన మాటలను వెనక్కు తీసుకోవడం లేదు. ఇటీవల జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల సందర్భంగా కూడా రాజా సింగ్ పార్టీకి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారు. కానీ ఆయన విషయంలో బీజేపీ ఏమీ చేయలేకపోతుందన్న వ్యవహారం ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది.మరొకవైపు తాజాగా బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశంసించడం కూడా పార్టీలో చర్చనీయాంశమైంది. ఇటీవల ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి వెంట పాయల్ శంకర్ ఆసాంతం ఉన్నారు. ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రి వెంట ఉండటం తప్పు కాదు. కానీ తర్వాత జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ప్రశంసల జల్లు కురిపించడవే ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది. జాతీయ స్థాయిలో కాంగ్రెస్, బీజేపీ ఉప్పు నిప్పుగా ఉంటాయి. అలాంటిది బీజేపీ ఎమ్మెల్యేగా ఉండి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ నేతలు కూడా



ప్రశంసించని రీతిలో పొగడ్తలు కురిపించడంపై పార్టీ రాష్ట్ర నేతలు కూడా సీరియస్ గా ఉన్నట్లు తెలిసింది.తన నియోజకవర్గానికి సంబంధించిన పనుల విషయంలో ముఖ్యమంత్రిని సభావేదికగా కోరవచ్చు. అంతే తప్ప బహిరంగ సభలో ముఖ్యమంత్రిపైనే సొంత పార్టీ నేతల కంటే ఎక్కువగా ప్రశంసించడం ఏంటన్న దానిపై ఇప్పటికే కొందరు నేతలు పాయల్ శంకర్ పై కేంద్ర నాయకత్వానికి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఆయన మాట్లాడిన మాటలతో పాటు, పత్రికా క్లిప్పింగ్ లు కూడా జాతీయ నాయకత్వానికి పంపారని చెబుతున్నారు. పాయల్ శంకర్ మాత్రం ధీమాగా ఉన్నారు. రాజాసింగ్ నే ఏమీ చేయలేని పార్టీ నాయకత్వం తనను ఏమి చేస్తారన్న ధీమాలో పాయల్ శంకర్ ఉన్నట్లు కనపడుతుంది. మొత్తం మీద తెలంగాణీజేపీ ఎమ్మెల్యేలు కట్టుతప్పుతున్నారన్న కామెంట్స్ పార్టీ వర్గాల నుంచి వినిపిస్తుంది.

# తెలంగాణ రాష్ట్ర రహదారుల్లో సరికొత్త శకం

హైదరాబాద్,డిసెంబర్ 08 (భారతశక్తి):

తెలంగాణలో రవాణా వ్యవస్థను మెరుగుపరిచేందుకు కీలకమైన హైదరాబాద్ - విజయవాడ నేషనల్ హైవే ను 8 లైన్ల రహదారిగా విస్తరించాలని ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ఈ భారీ ప్రాజెక్టు అంచనా వ్యయం సుమారు రూ. 10,400 కోట్లుగా ఉంది. ప్రస్తుతం దీనికి సంబంధించి డీపీఆర్ తయారీ జరుగుతోంది. డీపీఆర్ ఖరారైన తర్వాత నిధులు మంజూరై.. నిర్మాణ పనులు వేగవంతం అవుతాయి. ఈ విస్తరణతో రెండు రాష్ట్రాల మధ్య ప్రయాణ సమయం తగ్గి, ట్రాఫిక్ రద్దీ సమస్య తీరుతుందని.. వాణిజ్య సంబంధాలు మెరుగుపడతాయని అధికారులు భావిస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర రహదారుల రంగంలో సరికొత్త శకం మొదలుకానుంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిని.. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌ను కలిపే కీలకమైన 'జాతీయ రహదారి 65 (ఔఊ-65)'పై భారీ ప్రాజెక్టుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. రవాణా రంగానికి జీవనాడిగా భావించే హైదరాబాద్ - విజయవాడ నేషనల్ హైవేను ఏకంగా 8 లైన్ల రహదారిగా విస్తరించడానికి రంగం సిద్ధమవుతోంది. ఈ మెగా ప్రాజెక్టు అంచనా వ్యయం దాదాపు రూ. 10,400 కోట్లుగా ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం నాలుగు లైన్లుగా ఉన్న ఈ రహదారిని ఎనిమిది లైన్ల వరకు విస్తరించడం ద్వారా ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది. అంతేకాక.. ఈ మార్గంలో తరచూ ఎదురయ్యే ట్రాఫిక్ రద్దీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది.ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకు సంబంధించి వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక సిద్ధమవుతోంది. డీపీఆర్ ఖరారు అయిన వెంటనే.. జాతీయ రహదారుల సంస్థ (ఔఊంఎ) లేదా కేంద్ర ప్రభుత్వం నుంచి నిధుల మంజూరు చేయడంతో... సాంకేతిక ఆమోదం లభిస్తుంది. సాంకేతిక అనుమతులు లభించిన వెంటనే.. ప్రాజెక్టును టెండరింగ్ ప్రక్రియ ద్వారా నిర్మాణ సంస్థలకు అప్పగిస్తారు. ఆ తర్వాత.. భూసేకరణ వంటి అంశాలను పూర్తి చేసి యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులు మొదలుపెట్టనున్నారుఇదిలా ఉండగా.. తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ (ఖీడః) నూతన ప్రాజెక్టుల నిర్మాణంలో రికార్డులను సృష్టిస్తూ వేగంగా దూసుకుపోతోంది. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలను సైతం హైదరాబాద్‌తో అనుసంధానించాలనే లక్ష్యంతో కొత్త జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల నిర్మాణాలను, ఉన్న రహదారుల విస్తరణ పనులను వేగవంతం చేస్తున్నారు. హైదరాబాద్ - విజయవాడ కారిడార్ విస్తరణతో ఈ మార్గంలో పరిశ్రమలు, లాజిస్టిక్స్ హబ్‌లు మరియు ఇతర వ్యాపార కార్యకలాపాలు పెరిగే అవకాశం ఉంది. ఇది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, ఉపాధి అవకాశాల కల్పనకు దోహదపడుతుంది.ఎనిమిది లైన్ల రహదారి వలన హైదరాబాద్ నుండి విజయవాడకు ప్రయాణించే ప్యాసింజర్ వాహనదారులు, అలాగే వస్తు రవాణా చేసే లారీలు వేగంగా.. సురక్షితంగా గమ్యస్థానాన్ని చేరుకోగలుగుతారు. తద్వారా.. ఇరు రాష్ట్రాల మధ్య వాణిజ్య సంబంధాలు మరింత మెరుగుపడతాయి.

# కోతుల సమస్యకు పరిష్కారం

హైదరాబాద్, డిసెంబర్ 08 (భారతశక్తి):

చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి రైతులను ఇబ్బంది పెడుతున్న కోతుల బెడద సమస్యకు వినూత్న పరిష్కారంతో ముందుకు వచ్చారు. "రైతుల కోసం.. కోతులను పట్టుకుందాం" అనే నినాదంతో ఆయన ఒక ప్రత్యేక వాహనాన్ని రూపొందించారు. ఈ వాహనం గ్రామాల్లోకి వెళ్లి కోతులను బంధిస్తుంది. గత పదేళ్లలో ప్రభుత్వం కోతుల సమస్యను పరిష్కరించలేకపోయిందని విమర్శించిన ఎంపీ, ఈ ప్రత్యేక వాహనం ద్వారా పట్టుకున్న కోతులను వికారాబాద్ జిల్లా పరిధిలోని అటవీ ప్రాంతాల్లో వదిలివేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఎంపీ తీసుకున్న ఈ



చర్యపై ప్రజల నుంచి ప్రశంసలు వస్తున్నాయితెలంగాణ రాష్ట్రంలో రైతులను, ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్న కోతుల బెడద సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడానికి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఒక వినూత్నమైన ఆలోచనతో ముందుకు వచ్చారు. "రైతుల కోసం.. కోతులను పట్టుకుందాం" అనే నినాదంతో ఆయన ప్రారంభించిన ఈ ప్రత్యేక కార్యక్రమంపై స్థానిక ప్రజల నుంచి, ముఖ్యంగా రైతుల నుంచి విశేష ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. కోతుల సమస్య దేశవ్యాప్తంగా ఉందని... తాను పార్లమెంట్‌లో కూడా ఈ అంశాన్ని ప్రస్తావించినా.. ఏ శాఖ కూడా దీనిపై చర్యలు తీసుకుంటామని చెప్పలేదని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణలో దాదాపు 30 లక్షలకు పైగా కోతులు ఉన్నాయని అంచనా. గత పదేళ్లలో (2014 నుంచి) రెండు ప్రభుత్వాలు కేవలం వందల్లో మాత్రమే కోతులను పట్టుకోగలిగాయని.. ఇది సమస్య తీవ్రతకు నిదర్శనమని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వాలు సమస్యను పట్టించుకోకపోవడంతో.. తానే స్వయంగా రంగంలోకి దిగి ఈ సమస్య పరిష్కారానికి ఒక ప్రత్యేక వాహనాన్ని రూపొందించినట్లు వివరించారు.ఈ ప్రత్యేక వాహనం వికారాబాద్ జిల్లా కేంద్రంలో ప్రారంభించబడింది. ఈ వాహనం కోతుల బెడద ఎక్కువగా ఉన్న గ్రామాల్లోకి వెళ్లి శాస్త్రీయ పద్ధతిలో కోతులను బంధిస్తుంది. పట్టుకున్న కోతులను జిల్లా కలెక్టర్ సూచించిన విధంగా అటవీ ప్రాంతాల్లో సురక్షితంగా వదిలివేస్తామని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు. ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం రైతాంగానికి ఎంతో ఊరట కలిగించే అంశంగా మారింది. కోతులు పంటలను, పండ్లను నాశనం చేయడంతో రైతులు భారీగా నష్టపోతున్నారు.వ్యక్తిగతంగా ఒక ప్రజాప్రతినిధి ఈ సమస్యను పరిష్కరించడానికి ముందుకు రావడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే.. కొంతమంది రైతులు గతంలో కూడా ప్రైవేట్ వ్యక్తులు డబ్బులు తీసుకుని ఇలా కోతులను పట్టినప్పటికీ.. కొన్ని రోజులకే మరో కోతుల గుంపు గ్రామంలోకి వస్తోందని వాపోతున్నారు. ఈ నేపథ్యంలో.. ఎంపీ తీసుకున్న ఈ చర్య కోతుల సంఖ్యను నియంత్రించడానికి, బెడదను శాశ్వతంగా నివారించడానికి ఎంతవరకు దోహదపడుతుందో చూడాలి. కోతులను బంధించిన తర్వాత వాటిని వదిలే అటవీ ప్రాంతాల్లో తగినంత ఆహారం, ఆవాసం ఉండేలా చూసుకోవడం కూడా ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు.

# నల్గొండలో హనీ ట్రాప్...

నల్గొండ, డిసెంబర్ 08 (భారతశక్తి):

సాధారణంగా మగాళ్ళకు మద పిచ్చి ఉంటుంది అంటారు. ఆడవాళ్ళు కనిపిస్తే చాలు అనుభవించాలనే కోరిక వారిని భూమ్మీద నిలబడనీయకుండా చేస్తుంది అంటారు . ఇటువంటి వారి వల్లే ఆడవారిపై అఘాయిత్యాలు జరుగుతుంటాయి. ఆమెది ఉమ్మడి నల్గొండ జిల్లా. ఉమ్మడి జిల్లాలో గత కొన్ని రోజులుగా పోలీసుల కు హనీ ట్రాప్ ఫిర్యాదులు 30వరకు రాగా, ఫిర్యాదు చేయని బాధితులు చాలామందే ఉన్నారని సమాచా రం. ఈ వలలో చిక్కుకున్న వారిలో యాదాద్రి జిల్లాకు చెందిన ఓ ఉద్యోగ సంఘం నేత ఉండగా, జిల్లా కేంద్రానికి చెందిన ఓ వ్యాపారి రూ.3లక్షల వరకు కిలాడీకి చెల్లించాడు. ఇటీవల సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెం దిన ఇద్దరు పిల్లల తండ్రి కూడా ఈ వలలో చిక్కుకొని చివరికి పోలీసులను ఆశ్రయించాడు.లక్షలకు లక్షల కొట్టేసిన ఈ కి లేడి భారీగా ఆస్తులు సంపాదించినట్టు సమాచారం. ఒక పకడ్బందీ ప్రణాళికతోనే ఆమె ఈ వలపు వల విసిరినట్టు తెలుస్తోంది.. ఈమె చేతిలో మోసపోయిన చాలా మంది రాజకీయ నాయకులు హయత్ నగర్ పోలీసులను ఆశ్రయిస్తున్నట్టు సమాచారం. ఆమె వద్ద నుంచి పోలీసులు కొన్ని కీలక వీడియోలను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది.వివాహం జరిగిన తొలి రోజుల్లో భర్తతో బాగానే ఉండేది. ఆ తర్వాతే ఆమె వలపు వలలు విసరడం మొదలుపెట్టింది. పురుషుల సెల్ నంబర్‌కు మహిళలు, మహిళల నంబర్‌కు పురుషులు వాట్సప్, గూగుల్ డ్యూయో ఇతర మాధ్యమాల ద్వారా వీడియో కాల్ చేస్తారు. ఎవరో తెలిసిన వారుగా భావించి వీడియో కాల్‌కు కనెక్ట్ అవ్వగానే అవతలి వ్యక్తి నగ్నంగా కనిపిస్తారు. ఇదేంటని మనం కాల్ కట్‌చేసినా జరగాల్సిందంతా జరిగిపోతుంది. నగ్నంగా ఉన్న వ్యక్తి మన వీడియో అత డి మొబైల్‌లో కనిపించగానే స్క్రీన్ షాట్ తీస్తారు. ఆ స్క్రీన్ షాట్‌లో మన ముఖం పూర్తిగా, ఒక మూ లకు అతడు లేదా ఆమె చిత్రం చిన్నగా నగ్నం గా కనిపిస్తుంది. మరికొన్ని ఉదాంతాల్లో సెల్ ఫోన్‌కు ఫ్రెండ్ రిక్వెస్ట్ లింక్ వస్తుంది. దీన్ని క్లిక్ చేయగానే అవతలి వైపు నుంచి కలుపుగోలుగా, స్నేహపూర్వకంగా మాట్లాడే మహిళ లేదా పురుషులు లైన్‌లోకి వస్తారు. వీడియో చాటింగ్ చేస్తారు. మత్తెక్కించే మాటలతో ఆర్థిక స్థోమత తెలుసుకోవడంతో పాటు సన్నిహితుల పేర్లు, వారి వాట్సప్ నంబర్లు అడిగి తెలుసుకుంటారు. చివరికి ఆ కిలాడీల మోజులోపడి ఇరువైపులా న్యూడ్ చాటింగ్‌కు సిద్ధమవుతారు. అయితే వారు ప్రతీ ఆడియో, వీడియో చాటింగ్‌ను రికార్డ్ చేస్తారు. ఇదేమీ తెలియని ఇవతలివారు చాటింగ్‌లో మితిమీరిన స్వేచ్ఛను ప్రదర్శిస్తారు. న్యూడ్ చాటింగ్ అనంతరం ఆ కిలాడీలు అసలైన వల విసురుతారు. వీడియో కాలింగ్ ద్వారా, ఫ్రెండ్ రిక్వెస్ట్ లింక్ ద్వారా చేసిన చాటింగ్ ఫొటోలను పోస్ట్‌చేసి అడిగినంత ఇవ్వాలని డిమాండ్ చేస్తారు. లేదంటే వాటిని సోషల్ మీడియాలో పెడతామని, వలపు మోజులో ఇచ్చిన సన్నిహితుల వాట్సప్ నంబర్లకు కూడా పోస్ట్‌చేస్తామని బెదిరిస్తారు. అడిగినంత డబ్బును ఫోన్‌పే, గూగుల్‌పే ఇతర మాధ్యమాల ద్వారా పంపాలని డిమాండ్ చేస్తారు. ఇవతలి వారి ఆర్థిక స్థోమత, మాట్లాడే తీరు ఆధారంగా వసూలు చేసి విడిచిపెడతారు. డబ్బు ఇచ్చుకోలేని వారికి నరకం చూపిస్తారు. దీంతో ఎదుర్కొంటున్న సమస్యను ఇతరులకు చెప్పలేక, పోలీసులకు ఫిర్యాదుచేస్తారమోననే భయంతో కిలాడీలు అడిగినంత ఇచ్చుకునే స్థోమతలేక మానసిక ఒత్తిడికి గురవుతుంటారుచాలా మందితో సన్నిహిత సంబంధాలను పెట్టుకుంది.. ఈ విషయం మొదటి భర్తకు తెలియడంతో ఆమెకు విడాకులు ఇచ్చాడు.మొదటి భర్త విడాకులు ఇవ్వడంతో కొద్దిరోజుల వరకు ఆమె బయటికి రాలేదు.. ఆ తర్వాత సూర్యాపేట జిల్లా పరిధిలో పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు దగ్గర అయింది.. అతడిని రెండవ పెళ్లి చేసుకుంది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ ను




చేస్తున్నప్పటికీ సదరు లేడి కామ క్రోదాన్ని అణుచుకోలేకపోయింది. చివరికి సంత పనుల కోసం వచ్చే కారు డ్రైవర్ ను కూడా మభ్యపెట్టి.. అతని వద్ద లక్షలు కాజేసిందంటే.. ఆమె కోరికలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. డ్రైవర్ తోని ఆమె ఆగిపోలేదు. చాలామంది రాజకీయ నాయకులు, పోలీసు అధికారులపై వలపు వల విసిరింది ఆ లేడి. వారితో సన్నిహితంగా ఉంటూనే ఆ దృశ్యాలను రహస్యంగా వీడియో తీసేది. ఆ వీడియోలను బయటపెడతానని వారిని బెదిరించేది. ఈ లేడి ట్రాప్ లో ఎంతో మంది రాజకీయ నాయకులు, పోలీసు అధికారులు పడ్డారు. లక్షలకు లక్షలు కోల్పోయారు..ఇప్పటికే ఈ మహిళపై రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఎనిమిది కేసులు నమోదయ్యాయి. ఈవిడ గారి వ్యవహార శైలి చూసి.. సదరు పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ దూరం పెట్టాడు. ఈ కి లేడిని హయత్ నగర్ పోలీస్ అధికారులు అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది.లక్షలకు లక్షల కొట్టేసిన ఈ కి లేడి భారీగా ఆస్తులు సంపాదించినట్టు సమాచారం. ఒక పకడ్బందీ ప్రణాళికతోనే ఆమె ఈ వలపు వల విసిరినట్టు తెలుస్తోంది.. ఈమె చేతిలో మోసపోయిన చాలా మంది రాజకీయ నాయకులు హయత్ నగర్ పోలీసులను ఆశ్రయిస్తున్నట్టు సమాచారం. ఆమె వద్ద నుంచి పోలీసులు కొన్ని కీలక వీడియోలను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది.

# వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను అడ్డగించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

ఖమ్మం డిసెంబర్ 08 (భారతశక్తి):

గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ తమ గ్రామం రాకుండా వెళ్ళిపోతున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను దాచాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అడ్డగించారు. మధ్యాహ్నం నుండి తమ గ్రామం వస్తారని ఎదురు చూస్తున్న ఎమ్మెల్యే తమ గ్రామం రాకుండా వెళ్లిపోవడంతో గ్రామస్తులు ఆగ్రహించారు. ప్రచారానికి తమ గ్రామం రాకపోతే పురుగుల మందు తాగి చచ్చిపోతామని బెదిరించారు. ప్రచారానికి అన్ని ఏర్పాట్లు చేశామని మధ్యాహ్నం నుండి ఎమ్మెల్యే కోసం ఎదురుచూస్తున్నామని గ్రామస్తుల ఆవేదన . ఎమ్మెల్యేకు గ్రామ పంచాయతీ ఎన్నికలు తలనొప్పిగా మారాయి. వైరా మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ రెబల్స్ బెడద ఎదురయింది. సర్పంచ్ అభ్యర్థులుగా ఒకే పార్టీ నుండి ఇద్దరు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు వేసారు.

# పీజీ మూడో సెమిస్టర్ పరీక్ష వాయిదా వేయాలి శాతవాహన యూనివర్సిటీ విద్యార్థులు



కరీంనగర్, డిసెంబర్ 8(భారతశక్తి ప్రతినిధి):శాతవాహన యూనివర్సిటీ విద్యార్థుల ఆధ్వర్యంలో పేజీ మూడో సెమిస్టర్ పరీక్షను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ అడ్మినిస్ట్రేషన్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. గ్రామపంచాయతీ ఎలక్షన్ సందర్భంగా వీసీ తన సొంత నిర్ణయాలతో పరీక్షలు నిర్వహించడం సరైనది కాదని విద్యార్థులు చెప్పారు. యూనివర్సిటీలో దూర ప్రాంతాల నుండి వచ్చి చదువుకుంటున్న విద్యార్థులు చాలామంది ఉన్నారనీ, వెళ్లి రావాలన్న చాలా సమయం పడుతుందనీ ఆలోచించకుండా పరీక్షలు నిర్వహించడం సరైనది కాదన్నారు. డిసెంబర్ నెలలోనే సెట్ ఎగ్జామ్స్ రాష్ట్ర వ్యాప్తంగా ఉందనీ, యూనివర్సిటీలో విద్యార్థులు సెట్టుకు ప్రిపేర్ అవుతున్నారని చెప్పారు. వెంటనే పరీక్షలను తాత్కాలికంగా వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలోని లైబ్రరీ టైమింగ్స్ పెట్టి విద్యార్థులను ఇబ్బందులు పెడుతున్న పరిస్థితి ఉందనీ, యూనివర్సిటీ అంటేనే విద్యార్థులు కోటి ఆశలతో కాంపిటీషన్ పరీక్షలకు సిద్ధం కావాలి అని వస్తే విసి లైబ్రరీని మూసివేస్తున్న పరిస్థితి ఉందనీ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు వెళ్ళి అడిగితే విద్యార్థులను టార్గెట్ చేస్తున్న పరిస్తితి విసి ఇష్టం అన్నారు. తక్షణమే వీసీ చొరవ తీసుకొని విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# పంచాయితీ ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరగడానికి మైక్రో అబ్జర్వర్‌ల పాత్ర అత్యంత కీలకం




కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) డిసెంబర్ 08: గ్రామ పంచాయితీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మైక్రో అబ్జర్వర్ లకు శిక్షణ కార్యక్రమం సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించబడింది. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , సాధారణ పరిశీలకులు సత్యనారాయణ రెడ్డి హాజరై సూచనలు అందించారు. అబ్జర్వర్‌ల బాధ్యతలు, ఎన్నికల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనుసరించాల్సిన నిబంధనలపై వివరణాత్మకంగా మార్గనిర్దేశం చేశారు.కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, గ్రామ పంచాయితీ ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరగడానికి మైక్రో అబ్జర్వర్‌ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ప్రతి కార్యకలాపాన్ని జాగ్రత్తగా పర్యవేక్షించి, ఎలాంటి లోపాలు కనిపించిన వెంటనే సంబంధిత అధికారులకు నివేదించాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు.సాధారణ పరిశీలకులు సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల విధానాలు, పోలింగ్ ప్రక్రియ, ఎలక్టోరల్ రూల్స్, మోడల్ కోడ్ ఆఫ్ కన్డక్ట్ పాటించడం వంటి అంశాలపై వివరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి అబ్జర్వర్ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన సూచించారు.శిక్షణ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ విభాగాల నుంచి ఎంపికైన మైక్రో అబ్జర్వర్‌లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మదన్ మోహన్, డిపిఓ మురళీ, డిపిఎల్ఓ శ్రీనివాస్, , తదితరులు పాల్గొన్నారు.

# సూదినపల్లి గ్రామానికి సేవ చేస్తా ఆశీర్వదించండి: తిక్క మాధవి ప్రశాంత్



ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)డిసెంబర్8:

హన్మకొండ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పరిధిలోని హాసన్ పర్తి మండల్ సుధన్ పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికల భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన తిక్క మాదవి ప్రశాంత్ టీవీ రిమోట్ గుర్తు పైన సర్పంచ్ అభ్యర్థిగా నిలబడి గెలుపొందడానికి ఇంటింటి ప్రచారం చేస్తున్నారు, అనంతరం సర్పంచ్ అభ్యర్థి తిక్క మాదవి ప్రశాంత్ మాట్లాడుతూ సుధన్ పల్లి.గ్రామ సర్పంచ్ గా నన్నే గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి అయిన తిక్క మాధవి ప్రశాంత్ అన్నారు. చదువుకున్న వ్యక్తిగా యువత గ్రామ ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పం తో ఎమ్మెల్యే నాగరాజు ఆదేశానుసారం పోటీ చేస్తున్నాని తెలిపారు. మీ ఇంటి బిడ్డ గా వస్తున్నా, మీ కష్ట సుఖాలలో పాలు పంచు కుంటా, మీ సమస్యలే నా సమస్యగా భావిస్తా, అభివృద్ధి నా లక్ష్యం. మీ అమూల్యమైన ఓటు నాకు వేసి గెలిపిస్తే సుధన్ పల్లి గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇస్తున్నాను అని అన్నారు.ఈనెల డిసెంబర్ 14 న జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మీ అమూల్య మైన ఓటు వేసి గెలిపిచాలి అని కోరారు.

# అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం చూపాలి: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి





వైయస్సార్ కడప జిల్లా, డిసెంబర్ 08(భారత శక్తి): ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలకు అర్జీదారులు సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్లోని సభా భవన్ సమావేశ హాలు నందు.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ తో పాటు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరి గా పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.క్రింది స్థాయి అధికారులను పంపకుండా స్వయంగా అధికారే వెళ్లాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలనుపరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు.పిజిఆర్ఎస్ లో రీ ఓపెన్ అయిన అర్జీలను మరింత నాణ్యతతో పరిష్కరించాలి. జిల్లా అధికారులు మీకు వచ్చిన అర్జీలను సమయం కేటాయించి రివ్యూ చేయాలన్నారు. ఎవరైనా అర్జిలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు.అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లేకుండాచూడాలన్నారు.అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా.. ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు..

1)కడప మండలం పాళెంపల్లె గ్రామానికి చెందిన పి.చంద్రశేఖర్ రెడ్డి అను నాకు భూమిని ఆన్ లైన్ చెసి పరిష్కారం చేవలసిందిగా కోరుతూ అర్జీని సమర్పించారు.2 పోరుమామిళ్ల మండలం బెస్త వీదికి చెందిన షేక్ పరిదా భర్త ఖాజారంతుల్లా అను నాకు సదరం సర్టిఫికెట్ కొరకు చెకప్ చేసియున్నారు కాని ఇంతవరకు సర్టిఫికెట్ ఇవ్వలేదని త్వరగా. ఇప్పించాలని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీని సమర్పించారు.3) కడప మండలం మోడమీద పల్లె గ్రామానికి చెందిన మద్దిక మౌనిక నాకు ప్రభుత్వం తరుపున కొత్త గృహం కొరకు కోరుతూ అర్జీని సమర్పించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సి ఈ ఓ ఓబులమ్మ, డి.ఆర్.డి.ఏ, మెప్మా పి.డి లు. జి.రాజ్యలక్ష్మి, కిరణ్ కుమార్,డిప్యూటీ కలెక్టర్లు వెంకటపతి, శిరీష, రంగస్వామి వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ మండలంలో ఎమ్మెల్యే విస్తృత ప్రచారం పంచాయితి ఎన్నికలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి



కరీంనగర్, డిసెంబర్ 8(భారతశక్తి ప్రతినిధి):స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించాలని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ ప్రజలను కోరారు. సోమవారం తిమ్మాపూర్ మండలంలోని తిమ్మాపూర్, రామకృష్ణ కాలనీ, ఇందిరానగర్, కొత్తపల్లి, జూగుండ్ల తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నదన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే గత బీఆర్ఎస్ పాలకులు చేయలేని పని చేసి చూపించగలిగిందన్నారు. గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అధికార పక్షానికి చెందిన వారిని సర్పంచులుగా గెలిపించుకుంటే గ్రామాలు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందన్నారు. ప్రతిపక్షాలు చేసే తప్పుడు ప్రచారాలకు మోసపోకుండా అధికార పార్టీకి చెందిన వారినే సర్పంచులుగా, వార్డు సభ్యులుగా ఎన్నుకోవాలని ఆయన కోరారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో తిమ్మాపూర్ సర్పంచ్ అభ్యర్థి గంకిడి లక్ష్మారెడ్డి , రామకృష్ణ కాలనీ అభ్యర్థి దావు సుజాత సంపత్ రెడ్డి, ఇందిరానగర్ సర్పంచ్ అభ్యర్థి సుంకే నరేందర్, కొత్తపల్లి సర్పంచ్ అభ్యర్థి గోదరి లక్ష్మీ రాజమల్లు, నేదునూరు అభ్యర్థి రెడ్డిగాని విజయ రాణి రాజు, లక్ష్మీదేవిపల్లి అభ్యర్థి నీలం చంద్రారెడ్డి, రామా హనుమాన్ నగర్ అభ్యర్థి వడ్లకొండ లత తిరుపతి, జూగుంట్ల అభ్యర్థి పురం నర్సమ్మ, , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బందారి రమేశ్, పార్టీ నాయకులు శ్రీగిరి రంగారావు, బుధారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, మాచర్ల అంజయ్య, పోలు రాము, రమేశ్, అనిల్, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలి

## ఎన్నికల అవగాహన కోసం కవాతు- డిఎస్పీ రవీందర్ రెడ్డి




మణుగూరు, డిసెంబర్ 08 (భారతశక్తి): ప్రజలందరూ ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలని మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి సూచించారు. సోమవారం గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని అంబేద్కర్ సెంటర్ నుండి సమితి సింగారం వరకు పోలీస్ బెటాలియన్ తో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ గ్రామపంచాయితీ ఎన్నికల సందర్భంగా మండలంలో శాంతిభద్రతల పరిరక్షణను మరింత బలపరిచే లక్ష్యంతో కవాతు నిర్వహించామన్నారు. గ్రామ పంచాయితీ ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పాక్షికంగా, శాంతియుతంగా జరగడానికి ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ప్రజల్లో నమ్మకం పెంపొందించడం, శాంతిభద్రత పరిస్థితులను పర్యవేక్షించడం, ఎన్నికల సమయంలో అసాంఘిక, అవాంఛనీయ చర్యలను అరికట్టడం కవాతు ఉద్దేశమని తెలిపారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతి లేకుండా ఎలాంటి ర్యాలీలు నిర్వహించరాదన్నారు. డబ్బు, మద్యం, బహు మతుల ద్వారా ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సిఐ నాగబాబు, సీఐ వెంకటేశ్వర్లు, సీఐ అశోక్ రెడ్డి, ఎస్సై నగేష్ కుమార్, ఎస్సై శ్రావణ్ కుమార్, ఎస్సై రాజేష్, ఏఎస్ఐలు శాంతి, జ్యోతి, రామచంద్రారెడ్డి , నిరోష, ఝాన్సీ, స్పెషల్ పార్టీ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి: జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావిణ్య




సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, డిసెంబర్ 8:

ఎన్నికల్లో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమైనదని,పోలింగ్ విధులను ప్రిసైడింగ్ అధికారులు సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు.సదాశివపేట మండలం మద్దికుంట చౌరస్తాలోని కింగ్స్ ఫంక్షన్ హాల్ లో మొదటి దశ పంచాయితీ ఎన్నికలకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారులకు రెండవ విడత శిక్షణ తరగతులు నిర్వహించారు. శిక్షణ తరగతులను సందర్శించిన కలెక్టర్, ఈ సందర్భంగా ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధులకు సంబంధించి కీలకమైన పలు సూచనలు చేసారు. పోలింగ్ ప్రక్రియలో పీ.ఓ లు క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందని అన్నారు. నిబంధనలు పక్కాగా పాటిస్తూ పోలింగ్ ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని, ఏ చిన్న తప్పిదానికి ఆస్కారం కల్పించకూడదని చెప్పారు. సమయ పాలనను పాటిస్తూ, సకాలంలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. మొదటి విడత పోలింగ్ ఈ నెల 11న జరుగనున్న దృష్ట్యా, 10వ తేదీ నిర్ణీత సమయంలోపు డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకుని, పోలింగ్ మెటీరియల్ ను తీసుకోవాలన్నారు. చెక్ లిస్టుకు అనుగుణంగా బ్యాలెట్ పత్రాలు, ఇతర సామాగ్రి ఉందా లేదా అన్నది క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని తెలిపారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ స్టేషన్ కు చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లను ముందస్తుగా చక్కబెట్టుకోవాలని కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. సీటింగ్ అరేంజ్ మెంట్, సీక్రెట్ ఓటింగ్ కంపార్ట్మెంట్ వంటి వాటిని నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఓటింగ్ విషయంలో గోప్యత నూటికి నూరు శాతం అమలు జరిగేలా చూడాలన్నారు. ఓటరు జాబితాను అనుసరిస్తూ ఓటర్లను నిర్ధారించి, వారు ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలన్నారు. అనుమతి ఉన్న వారిని మాత్రమే పోలింగ్ కేంద్రాల లోపలికి అనుమతించాలన్నారు. ఎన్నికల సంఘం రూపొందించిన హ్యాండ్‌బుక్‌ను ప్రతీ పీఓ క్షుణ్ణంగా చదివి స్పష్టమైన అవగాహన ఏర్పరచుకోవాలని, పోలింగ్ విధుల సందర్భంగా అన్ని నిబంధనలను పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు.పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సాఫీగా జరిగి గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, సజావుగా పూర్తయ్యేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలిస్తూ కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని పీ.ఓలకు సూచించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, ముందుగానే నివృత్తి చేసుకోవాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో శిక్షణ తరగతుల నోడల్ అధికారి మరియు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామాచారి, తహసిల్దార్లతహసిల్దార్ బాల్ రాజ్, ఎంపీడీవో లక్ష్మి, ప్రిసైడింగ్ అధికారులు, మాస్టర్ ట్రైనర్, తదితరులు పాల్గొన్నారు.అదే విధంగా మొదటి దశలో జరగనున్న ఎన్నికలకు సంబంధించి గుమ్మడిదల, హత్నూర, కంది, కొండాపూర్, పటాన్చెరు, సంగారెడ్డి మండలాల ప్రిసైడింగ్ అధికారులకు కూడా రెండవ విడత శిక్షణ కార్యక్రమం ఆయా మండల కేంద్రాలలో నిర్వహించారు.

# సూర్యాపేట మండలంలో జోరుగా ప్రచారం చేస్తున్న పటేల్ రమేష్ రెడ్డి

సూర్యాపేట (భారతశక్తి జిల్లా ప్రతినిధి) డిసెంబర్ 8:

రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో జోరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధిని ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరిస్తున్నారు.గ్రామాలు అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని చెబుతున్నారు.కాంగ్రెస్ పార్టీ హయాంలో గతంలో నిర్వహించిన పథకాలు తదితర అంశాలను ఓటర్ల దృష్టికి తీసుకువెళ్లారు.ఈ సందర్భంగా సోమవారం సూర్యాపేట జిల్లా సూర్యాపేట మండలం టేకుమట్ల గ్రామంలో నిర్వహించిన ప్రచారంలో అభ్యర్థులతో కలిసి పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ శక్తిని మరింత బలోపేతం చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గట్టు జ్యోతి – శ్రీనివాస్ ని ఉంగరం గుర్తుకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరుతూ ప్రచార కార్యక్రమంలో హుషారుగా పాల్గొన్నారు.గ్రామాభివృద్ధి, పేదల సంక్షేమం, వసతుల మెరుగుదల, యువతకు ఉపాధి అవకాశాలు వంటి ముఖ్య అంశాలపై కాంగ్రెస్ పార్టీ చేపట్టే చర్యలను ప్రజలకు వివరిస్తూ, పార్టీ అభ్యర్థికి తమ మద్దతు తెలపాలని గ్రామ ప్రజలని



కోరారు.గట్టు జ్యోతి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.గ్రామంలోని ప్రతి ఓటు అభివృద్ధికి బలమై జ్యోతి విజయం గ్రామానికి కొత్త మార్పులకు నాంది కావాలని పటేల్ రమేష్ రెడ్డి తెలిపారు.ప్రచారం లో గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఉఎజీతిశ్రీ

# ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు:

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

సూర్యాపేట (భారత శక్తి జిల్లా ప్రతినిధి) డిసెంబర్ 8:

ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణరెడ్డి తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లా చివ్వేంల మండలంలోని వల్లభాపురం గ్రామానికి చెందిన 20 మంది ఇతర పార్టీ కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్ ఆధ్వర్యంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు.వల్లభాపురం గ్రామ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బాణోతు వెంకటి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మొగదాల లక్ష్మణ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు జీడిమెట్ల లక్ష్మయ్య, చెవుల ప్రకాశం, విజయ్ కుమార్ గౌడ్, నాగరాజు, దేవా, సీతారాం, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



# ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి :

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) డిసెంబర్ 08: కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయితీ, మండల ప్రాదేశిక, జిల్లా ప్రాదేశిక రెండవ సాధారణ ఎన్నికలు ? 2025 నిమిత్తం ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారుల శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం సందర్శించారు.

శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారు. ఎన్నికల సమయంలో ప్రతి అధికారి తన బాధ్యతను నిబద్ధతతో, న్యాయం, పారదర్శకత, శాంతి భద్రతలతో నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు.ప్రిసైడింగ్ అధికారులు మొత్తం పోలింగ్ ప్రక్రియను సమగ్రంగా పర్యవేక్షించి, ఎటువంటి లోపాలకు తావివ్వకుండా పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ మెటీరియల్ అందుబాటులో ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని,ఓటర్ల సౌకర్యం, క్యూలైన్ల నిర్వహణ, శాంతి భద్రత చర్యలు సమర్థవంతంగా అమలు అయ్యేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి అధికారి ఖచ్చితంగా పాటించాలని సూచించారు.అనుమతి ఉన్న వారిని మాత్రమే పోలింగ్ కేంద్రాల లోపలికి వెళ్లేందుకు అనుమతించాలని అన్నారు. ఎన్నికల సంఘం రూపొందించిన హ్యాండ్‌బుక్ ను ప్రతీ పీఓ క్షుణ్ణంగా చదివి స్పష్టమైన అవగాహన చేసుకొని పోలింగ్ విధులకు సంబంధించి అన్ని నిబంధనలను




పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు.పోలింగ్ సమయంలో ఏవైనా అడ్డంకులు ఎదురైతే వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని, శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని పోలింగ్ రోజున అనుసరించడం చాలా ముఖ్యం అని ఆయన పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియలో క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉంటుందని అన్నారు. నిబంధనలు పక్కాగా పాటిస్తూ పోలింగ్ ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని, ఏ చిన్న తప్పిదం జరగకుండా, సమయ పాలనను పాటిస్తూ, సకాలంలో నిర్దేశించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. మొదటి విడత పోలింగ్ ఈ నెల 11 న ఉదయం 7.00 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట (1.00) , వరకు అనంతరం ఓట్ల లెక్కింపు కూడా జరుగనుందని ఆన్నారు.పోలింగ్ కు ఒకరోజు ముందు 10 వ తేదీ ఉదయమేడిస్ట్రిబ్యుషన్ సెంటర్లకు చేరుకుని, తమకు కేటాయించిన కేంద్రాలకు పోలింగ్ మెటీరియల్ ను తీసుకువెళ్ళాలని అన్నారు. చెక్ లిస్టు కు అనుగుణంగా బ్యాలెట్ పత్రాలు, ఇతర సామాగ్రి ఉందా లేదా అన్నది క్షుణ్ణంగా పరిశీలించుకున్న అనంతరం డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుండి పోలింగ్ స్టేషన్ కు చేరుకొని ఓటింగ్ నిర్వహణ ఏర్పాట్లు చేసుకోవాలనీ తెలిపారు . ఓటింగ్ విషయంలో గోప్యత పకడ్బందీగా అమలు జరిగేలా చూడాలన్నారు. ఎన్నికల విధులలో పొరపాట్లకు తావివ్వకుండా పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సాఫీగా జరిగేలా, ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలిస్తూ కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని పీ.ఓ లకు సూచించారు. పోలింగ్ శాతం, ఓట్ల లెక్కింపు వివరాల ప్రకటనలో అప్రమత్తంగా ఉంటూ పక్కాగా నిర్ధారణ చేసుకున్న తరువాతనే ఓటింగ్ శాతాన్ని, కౌంటింగ్ వివరాలను వెల్లడించాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని ఎలాంటి సందేహాలు ఉన్నా, ముందుగానే నివృత్తి చేసుకోవాలని సూచించారు.జిల్లాలోని అన్ని పోలింగ్ స్టేషన్లు ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ శిక్షణ తరగతుల్లో డిఎల్ పిఓ శ్రీనివాస్, ఆర్డీఓ వీణ, తహసిల్దార్ సుధాకర్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ , ఎంఇఓ, శిక్షణా నిర్వాహకులు నర్సింహులు, జ్యోతి, ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు , తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో అభివృద్ధికే పట్టం గట్టాలి

## ప్రజలకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పిలుపు

## ఏకగ్రీవమైన సర్పంచులు, వార్డు సభ్యులకు సన్మానం

కరీంనగర్, డిసెంబర్ 8(భారతశక్తి ప్రతినిధి):

కాంగ్రెస్ ప్రభుత్వం ముందుచూపుతో చేస్తున్న అభివృద్ధిని చూసి పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేస్తున్న సర్పంచులు, వార్డు సభ్యులను గెలిపించాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. మానకొండూరు నియోజకవర్గంలోని ఇల్లంతకుంట మండలంలో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు సోమవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్ లో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే



మాట్లాడుతూ 8 మంది సర్పంచులు ఏకగ్రీవం కావడం సంతోషకరమని, విజేతలతోపాటు ఏకగ్రీవ ఎన్నికకు సహరించిన ప్రజలను అభినందించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా జరుగుతున్న అభివృద్దే సర్పంచుల ఏకగ్రీవానికి కారణమని పేర్కొన్నారు. ఏకగ్రీవ పంచాయతీల అభివృద్ధికి అదనపు నిధులు కేటాయిస్తామని ఎమ్మెల్యే చెప్పారు. ఈనెల 14న జరిగే పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేస్తున్న వారిని గెలిపించాలని కోరారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి అటకెక్కిందని, పదేళ్లలో బీఆర్ఎస్ పాలకులు చేయని అభివృద్ధిని సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ రెండేళ్లలోనే చూసి చూపించిందన్నారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి సాధ్యమని ప్రభుత్వ పనితీరుతో మరోమారు స్పష్టమైందని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధి జోడెద్దుల్లా ముందుకు సాగుతున్నాయన్నారు.

ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ఏకగ్రీవ సర్పంచుల్లో ముస్కానీపేట కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, తిప్పాపూర్ బొల్లం మంజుల–రమేశ్, గాలిపెల్లి బద్దం శేఖర్ రెడ్డి, జంగంరెడ్డిపల్లి పండుగ అనిత–తిరుపతి, కిష్టరావుపల్లి జక్కుల మల్లవ్వ, పట్టుకుంటపల్లి జుట్టు శేఖర్, కేశన్నపల్లి పోతరాజు చంటి తోపాటు పలువురు ఉప సర్పంచులు, వార్డు సభ్యులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు గుడిసె అయిలయ్య యాదవ్, ఊట్కూరి వెంకట రమణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎల్లందుల ప్రసాద్ తోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# ఐదేళ్ల మంచినీటి సమస్యకు పరిష్కారం

**అమృత్ పథకంతో శ్రీరామకాలనివాసుల నెరవేరినకళ**

**కేంద్ర మంత్రికి ధన్యవాదాలు తెలిపిన కాలనీ ప్రజలు**

కరీంనగర్, డిసెంబర్ 8(భారతశక్తి ప్రతినిధి):

కరీంనగర్ పట్టణం 39వ డివిజన్ పోచమ్మవాడ లోని




శ్రీరామ కాలనీ ప్రజల మంచినీటి కష్టాలకు విముక్తి లభించింది. దాదాపు 5సంవత్సరాలు మంచినీటి సౌకర్యం లేకుండా కాలనీ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇటీవల కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసి మంచినీటి సమస్యను పరిష్కరించాలని కాలనీ ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర మంత్రి మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి అమృత్ స్కీం కింద శ్రీరామ కాలనీ ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. కేంద్ర మంత్రి ఆదేశాలతో కదిలిన మున్సిపల్ అధికారులు అమృత్ స్కిం కింద మంచినీటి పైప్ లైన్ వేసి మంచినీరు సౌకర్యాన్ని కల్పించారు. ఈ మేరకు బిజెపి నాయకులు మాసం గణేష్, స్థానిక కాలనీ ప్రజలతో కలిసి సోమవారం కేంద్ర మంత్రివర్యులు మనోహర్ లాల్ కట్టర్ , బండి సంజయ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి , నల్ల కనెక్షన్ ను ప్రారంభించారు . ఏళ్ల తరబడి గా కాలనీ ప్రజలు ఎదురుచూసిన మంచినీటి సమస్య పరిష్కారం కోసం కృషిచేసిన కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కి , మున్సిపల్ కమిషనర్ , అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# తెలుగోడికి అమెరికాలో అపూర్వమైన గౌరవం

కరీంనగర్, డిసెంబర్ 8(భారతశక్తి ప్రతినిధి):మిచిగన్ రిపబ్లికన్ పార్టీ కో–చైర్‌గా తెలుగు వాడు, తెలంగాణ ప్రాంతానికి చెందిన సన్నీరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. సన్నీరెడ్డి ఎన్నికను ప్రవాస భారతీయులు స్వాగతించారు. ఈ ఎన్నిక ద్వారా ఆయన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టీమ్ లో ఒకరిగా నిలిచారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా షాద్ నగర్ కు చెందిన సన్నీరెడ్డి, నాయకత్వ పటిమ, నిజాయితీ, ప్రజాసేవను గుర్తించిన రిపబ్లికన్ పార్టీ కో చైర్ గా ఎన్నుకొంది. అమెరికాలోని 50 రాష్ట్రాల నుంచి ఒక్కొక్కరిని కోచైర్ గా ఎన్నుకుంటారు. వీరంతా అధ్యక్షుడికి ఆయా రాష్ట్రం నుంచి తగిన సూచనలు, సలహాలు ఇస్తూ ఉంటారు. అగ్రరాజ్యంలో పార్టీ కో ఛైర్ గా నిలిచిన ఏకైక తెలుగు వ్యక్తిగా సన్నిరెడ్డి నిలిచారు.

మిచిగన్ రాష్ట్రానికి చెందిన ఎన్ఆర్ఐ సన్నీ రెడ్డి వెయిన్ స్టేట్ యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ మెంబర్ గా ఎన్నికయ్యారు. ఈ మధ్యనే ఉత్కంఠ భరితంగా సాగిన ఎన్నికల్లో తలలు పండిన అందరినీ వెనక్కి తోసి రిపబ్లికన్ పార్టీ తరపున మంచి మెజారిటీతో సన్నీ రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించారు. 1994లో ఆయన వెయిన్ స్టేట్ యూనివర్సిటీ నుంచి కెమికల్ ఇంజినీరింగ్‌లో మాస్టర్స్ డిగ్రీ పొందిన ఆయన చివరకు అదే వర్శిటీలో బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ మెంబర్ ఎన్నికైన మొదటి వ్యక్తిగా నిలిచారు. అనేక సంవత్సరాలుగా మిచిగన్ రాష్ట్రంలోని విద్య,ఆర్థిక, సామాజిక రంగాల అభివృద్ధికి తీసుకున్న నిర్ణయాలు తనను ఈ స్థాయికి



తీసుకు వచ్చాయంటారు సన్నీరెడ్డి.. కాలేజ్ ట్యూషన్ కాస్ట్స్ తగ్గించి విద్యను అందరికీ అందుబాటులోకి తేవడం, విద్యను రాజకీయాలకు అతీతంగా ఉంచడం, ఆలుమినితో కెరీర్ గైడెన్స్ సేవలను విద్యార్థులకు అందించేలా చేయడం వంటి విషయాలను వివరించి మిచిగన్ ఓటర్లను ఆయన ఆకట్టుకున్నారు. సన్నీరెడ్డికి అమెరికా తెలుగు సంఘంతో మంచి సంబంధాలున్నాయి. ప్రస్తుతం బోర్డ్ ఆఫ్ ట్రస్టీగా ఆటాకి సేవలందిస్తున్నారు. 2017 లో హూస్టన్, 2021 లో కెంటకీ, 2024 లో ఫ్లోరిడా హరికేన్ల సమయంలో అమెరికన్ రెడ్ క్రాస్ సొసైటీతో పని చేయడమే కాకుండా కావాల్సిన ఫండ్స్ రైజ్ చేశారు. ఆయనకు ట్రంప్ బృందంలో చోటు లభించడం అమెరికాలోని తెలుగువారికే కాకుండా ఇండియన్ కమ్యూనిటీ సైతం గర్వించదగిన విషయమని పలువురు ఎన్నారైలు అభిప్రాయపడ్డారు.

# పారమిత హెరిటేజ్ లో “చార్వి” పేరిట ఘనంగా వార్షికోత్సవం

**-ఆటపాటలతో అలరించిన వేడుక**

**-విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికితీయాలి:చైర్మన్ ప్రసాద్ రావు**

కరీంనగర్, డిసెంబర్ 8(భారతశక్తి ప్రతినిధి):

విద్యార్థులు భవిష్యత్తులో నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా కాలంతో పోటీ పడుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని పారమిత విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావు సూచించారు.

స్థానిక పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో “చార్వి” పేరిట ఘనంగా వార్షికోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ముందుగా పారమిత, ఎక్స్ ప్లోరికా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్ రావు జ్యోతిప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులు సర్వతోముఖ వికాసానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. మన జీవన ప్రయాణాన్ని అందంగా, సుందరంగా మలుచుకొని ముందుకు సాగాలన్నారు. విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను, నైపుణ్యాలను పెంపొందించేలా చేయాలన్నారు. అనంతరం చార్వి అంశం ఆధారంగా జరిగిన ఈ వార్షికోత్సవంలో విద్యార్థులు తమ అద్భుత ప్రదర్శనలతో అలరించారు.




కళ్ళు చెదిరే నృత్యాలు, హృదయ స్పందనలను పెంచే పాటలు, ఆలోచనలను రేకెత్తించే నాటకాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రకృతిమాత గొప్పతనాన్ని గురించి ప్రదర్శింపబడిన నృత్యం, రైతుల యొక్క కృషి, మానవ జీవితంలో ప్రకృతి మరియు భూమాత యొక్క గొప్పతనం, మానవులు ప్రకృతి, ప్రకృతిలోని జీవులతో మమేకమై, ప్రకృతిని మిగతా జీవించడమే గురించి ప్రదర్శింపబడిన నృత్యాలు నిసర్గ అనుభవాన్ని మరింత శోభాయమానం గా మార్చాయి. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోదరావు, రాకేశ్ ప్రసాద్, ప్రాచీ, వి.యు.ఎం. ప్రసాద్, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, సమన్వయ కర్తలు రబీంద్ర పాత్రో, భవానీ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు , తల్లిదండ్రులు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్ లు, ప్రముఖ విద్యావేత్తలు పాల్గొన్నారు.

# మానవ హక్కుల రక్షణ అందరి భాధ్యత

"మానవ హక్కులు అంటే మంచి ఆరోగ్యం గౌరవప్రథమైన జీవితం మరియు రోజు వారీ ప్రజల ఇష్టాన్ని గౌరవించే హక్కు"--"డెనియా కాష్టిల్లో మాస్విడా"

మానవ హక్కులు ఆధునిక నాగరిక ప్రపంచానికి పునాదిరాల్లుగా నిలిచాయి. ప్రపంచ మానవ హక్కుల ప్రకటన జరగకముందు అనేక దేశాలలో



బానిసత్వం వుండేది. మనిషిని మనిషిగా చూడలేని అమానవీయ కార్యక్రమాలు చోటు చేసుకున్నాయి. మనిషి వర్తకం పేరుతో ఘోరాలు జరిగాయి .ఐరోపాలోని ఘూడలిస్తులు అనాగరికులైన ఆసియా ఆఫ్రికా దేశాల ప్రజలను ఓడలో గొలుసులతో బంధించి ఒక యజమాని నుంచి మరొక యజమానికి వస్తువులను అమ్మినట్లు అమ్మేవారు. కొనుగోలు చేసిన వారు వారి ఎస్టేట్ లలో జీవితాంతం బానిసగా వెట్టి చాకిరి చేయించుకొనే వారు.

మానవ హక్కులుబి ప్రకటన

20 దశాబ్దంలో లో 1948 డిసెంబర్ 10వ తేదీ ఐక్యరాజ్య సమితి ప్రపంచవ్యాప్తంగా వున్న మానవుల హక్కుల రక్షణ కొరకు ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం ప్రకటించింది..ప్రపంచంలో మానవుల పై జరుగుతున్న హింసను 'పీడన 'రాజ్య హింసను అరికట్టి మానవులకు గౌరవ ప్రదమైన జీవితానికి బరోసా 'భద్రత ను ఇస్తూ ప్రపంచ దేశాల ప్రభుత్వాలు మానవ హక్కుల పరిరక్షణకు సమగ్రమైన చట్టాలను విధానాలను సభ్య దేశాల ప్రభుత్వాలకు సూచిస్తూ ఐక్యరాజ్య సమితి ప్రతి ఏటాడిసెంబర్ 10న 'విశ్వ వ్యాప్త మానవ హక్కుల ప్రకటన "చేసింది. ప్రపంచంలో ఏదో ఒక రూపంలో మానవ హక్కుల ఉల్లంఘనలు ఎదుర్కొంటూ బానిసత్వంలో మగ్గుతున్న మానవజాతి కి ఈ ప్రకటన గొప్ప వెలుగు అని చెప్పవచ్చు.ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 10వ తేదీని అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవంగా జరుపుకుంటారు.

ఉన్నత స్థాయి జీవితం మానవ హక్కులు " లాస్కి"

"వ్యక్తిలోఅంతర్గతంగా నిభిఢీకృత మైన శక్తి యుక్తులను ఆదారంగా చేసుకొని వ్యక్తులు ఉన్నత స్థాయి లో జీవించడానికి కల్పించబడిన సామాజిక అవకాశాలే మానవ హక్కులు" అని ప్రముఖ ఇంగ్లాండ్ రాజనీతిజ్ఞుడు "జి లాస్కి" "అని పేర్కొంటూ.

వ్యక్తుల సర్వతో ముఖాభివృదికి మానవ హకులు పునాది రాళ్ళుగా నిలుస్తాయి అన్నారు.

"మానవ హక్కులుబి బిచరిత్రబి మాగ్నా కార్ట

మానవహక్కులకుసంబంధించిన చరిత్రను చూస్తే వీటికి పునాది వేసింది క్రీస్తు "శకం 1215 సంవత్సరంలో ఇంగ్లాండ్ రాజు జాన్ జారీ చేసిన "మాగ్నాకార్ట" అని చెప్పవచ్చు దీనిని మొట్ట మొదటి మానవ హక్కుల ప్రకటన గా భావించవచ్చు . న్యాయ బద్ధమైన తీర్పు ద్వారా తప్ప మరేవిధమైన పద్ధతుల్లో పౌరుల స్వేచ్ఛను బందీ చేయడం' బహిష్కరించడం నిషేధం అంటూ మాగ్నాకార్ట స్పష్టం చేసింది. ఇదే అనేక ప్రపంచ విప్లవాలకు నాంది పలికిందని చెప్పవచ్చు.

రక్త రహిత విప్లవం బి మానవ హక్కులు

1688 లో జరిగిన రక్తరహిత విప్లవం ' 1689 లో జారీచేసిన బిల్ ఆఫ్ రైట్స్ రాజకీయ హక్కులకు పునాది వేసింది . క్రీ శ 1776 లో జరిగిన అమెరికా విప్లవం సందర్భంగా థామస్ జెఫెర్సన్ అనే రాజనీతిజ్ఞుడు చేసిన వాఖ్య " స్వేచ్ఛా సమానత్వం తో జన్మించిన వ్యక్తి జీవితాంతం వాటిలోనే కొనసాగుతారు అన్న వాఖ్య ప్రపంచ దేశాల రాజ్యాంగాలకు ఆదరంగా నిలిచింది.

ప్రజాస్వామ్యం మానవ హక్కులు

20వ శ"1917లో జరిగిన రష్యా విప్లవం ద్వారా వచ్చిన సామాజిక 'ఆర్థిక 'రాజకీయ న్యాయమనే అంశాలతో అనేక దేశాలు స్ఫూర్తిని పొందాయి .

రెండో ప్రపంచ యుద్ధం తర్వాత మెజార్టీ దేశాల్లో నియంతృత్వం 'రాచరిక పాలనా' వలస పాలన అంతమై స్వతంత్ర ప్రజాస్వామ్య గణతంత్ర దేశాలుగా ఏర్పడ్డాయి' ఈ మార్పు మానవ హక్కుల ప్రాదాన్యత పెరిగటానికి దోహదపడ్డది.

ఐరాస బిదేశాలబృందం

మానవ హక్కుల రూపకల్పనకు ఐ'రా 'స 9 దేశాల బృధం తో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది.

సంఘం చేసిన ప్రతిపాదనలు

1 మానవులు అందరు సమానమే జాతి 'వర్ణం 'కులం మతం' లింగ విచక్షణ లేకుండ ఎలాంటి రాజకీయ వివక్ష లేని జీవితం గడిపాలి.

2 వెట్టి చాకిరి భానిసత్వం అంటరాని తనం మన్నగు దురాచారాల నుండి రక్షణ పొందడం.

3విద్యా హక్కు

4 భావ ప్రకటన ' స్వాతంత్ర్యం హక్కు

ప్రపంచంలోని అన్ని దేశాల సంస్కృతి 'నాగరికతలను అంగీకరిస్తూ 30 అధికరణలతో 1948 డిసెంబర్ 10న ప్రపంచ మానవ హక్కుల ప్రకటన చేసింది.

ఈ ప్రకటనపై సభ్య దేశాలు సంతకం చేశాయి. ఈ హక్కులను ఉల్లంఘించిన దేశాలపై అంతర్జాతీయ సమాజం ఆంక్షలు విదిస్తుంది.

భారత రాజ్యాంగం లో పొందపరిచిన ప్రాథమిక హక్కులను మానవ హక్కుల ప్రకటన కంటే ముందుగానే భారత రాజ్యాంగం లో ని ఆర్టికల్ 19 లో మనము మానవ హక్కులను పొందపరుచు కున్నాము.ఐ 'రా 'స హక్కుల కంటే మనము రూపొందించిన మానవ హక్కులు బాగున్నాయని ప్రపంచ దేశాలు ప్రశంసించాయి.

మానవ హక్కులుబి ప్రాథమిక హక్కులు

మన రాజ్యాంగంలో పేర్కొన్న మానవ హక్కులు భావ ప్రకటన స్వేచ ' అసోసియేషన్స్ ఏర్పాటు యూనియన్లు ఏర్పాటు. ఆయుధాలు లేకుండా శాంతి యుత సమావేశాలు జరుపుకోవడం ' సహకార సంఘం ఏర్పాటు . దేశ పర్యటన ' దేశంలో ఎక్కడైనా స్థిర నివాసం ఏర్పాటు కు స్వేచ్ఛ 'వృత్తి స్వేచ్ఛ 'వ్యాపార' వర్తక స్వేచ్ఛ కలిగించారు.

ఈ హక్కులు ఉన్న ప్రతి పౌరుడు దేశ సార్వమౌమత్వాన్ని దేశ రక్షణ దేశ సమగ్రత విదేశీయులతో సత్సంబంధాలను' శాంతి 'భద్రతలు 'సఖ్యత 'నైతిక విలువలకు కోర్ట్ వ్యవహారాలకు విఘాతం కలిగించకుండా వ్యవహరించాలి.

ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల రక్షణ కొరకు గణనీయమైన సేవా చేసినప్పటికీ ప్రపంచంలో కొన్ని దేశాలలో మతం ముసుగులో మానవ హక్కుల రక్షణకు విఘాతం కలుగుతున్న సంఘటనలు సభ్య సమాజానికి సిగ్గు చేటుగా పరిణమించింది. స్త్రీల హక్కుల ఉల్లంఘన అప్రతి హతంగా సాగుతోంది.

మానవ హక్కుల రక్షణ బి భారత్

మానవ హక్కుల విషయంలో మనదేశంలో జరిగిన కొన్ని సంఘటన వల్ల ప్రపంచంలో మనం గర్వంగా తలెత్తుకునేలా చేశాయి. త్రిపుల్ తలాక్ 370 ఆర్టికల్ రద్దు 'కొన్ని దేవాలయాల్లో స్త్రీలకు ప్రవేశం కల్పించడం.గమనార్హం.

మతం మానవ హక్కుల కు అడ్డురాకుడదు. మతం' కులం 'స్త్రీ పురుష 'విచక్షణ లేకుండా మనుషులందరికి మానవ హక్కులు సమానం గా వర్తించాలి.

కామన్ సివిల్ కోడ్ సమాన హక్కులు

ప్రభుత్వం 'కామన్ సివిల్ కోడ్ " ప్రవేశ పెట్టి భారతీయులు అందరూ ఒకటే అన్న దాన్ని అమలుకుకృషిచెయ్యాలి .అప్పుడు అందరికీ సమాన హక్కులు లభిస్తాయి. కామన్ సివిల్ కోడ్.వస్తె స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు తో కూడిన మానవ హక్కులు భారతీయు లందరికీ సమానం అనేది ప్రపంచానికి చాటుదాం.

మన దేశంలో పేదరికం నిరుద్యోగం' బాలకార్మికులు 'ఆకలి చావులు ' ఉమెన్ ట్రాఫికింగ్ బానిసత్వము' వెట్టి చాకిరి 'కిడ్నాప్ రేప్ 'కనీస వేతనాలు ' ఆర్థిక అసమానతల 'సామాజిక అసమానతలను' వలసలు దోపిడీలు 'మహిళలపై చిన్నారి బాలికలపై అత్యాచారాలు పరువుహత్యలు హత్యలు సర్వ సాధారణమైనాయి.

ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలి

గృహ హింస 'భార్య భర్తల హత్యలు. చిన్న పిల్లల చేత పని చేయించడం.బాలికల మీద అత్యాచారాలు చేసిన వారికిదోషులకు త్వరగా శిక్ష పడేట్లు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చెయ్యాలి. మానవ హక్కుల ఉల్లంఘనలను

పౌరసమాజం నిరంతర అప్రమత్తత తో చైతన్య వంతమై పోరాటాలు చేసి మానవ హక్కులను రక్షించుకోవాలి.

రాజకీయ పార్టీలు బి మానవహక్కుల విభాగం

ప్రతి రాజకీయ పార్టీ మానవ హక్కుల రక్షణ కొరకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి కార్యకర్తలకు ప్రజలకు మానవ హక్కుల రక్షణ తగు జాగ్రత్తలు పట్ల అవగాహన శిక్షణ చైతన్య శిబిరాలు నిర్వహించాలి

ఉచిత న్యాయ సహాయం మానవ హక్కుల రక్షణ

పోలీష్ 'రెవెన్యూ' న్యాయ శాఖ సమన్వయంతో మానవ హక్కుల రక్షణ కోసం ఉచిత న్యాయ సహాయం అందించాలి.మానవ హక్కుల పట్ల అవగాహన సదస్సులు నిర్వహించాలి

నూతన విద్యా విధానంలో పాటశాల 'కళాశాల స్థాయిలో మానవ హక్కులు పాఠ్యంశంగా ప్రవేశ పెట్టాలి.

ఫ్రీ లీగల్ ఎయిడ్స్ క్లినిక్స్ ఏర్పాటు

ఫ్రీ లీగల్ ఎయిడ్ క్లినిక్స్ ఏర్పరిచి పేదలకు ఉచిత న్యాయం అందించి పేదల హక్కుల రక్షణకు కావలసిన సంస్కరణలు పాలనా పరమైన సంస్కరణలు చేపట్టాలి.

మానవ హక్కుల కమిషన్ ఏర్పాటు

ప్రతి పౌరుడికి స్వేచ్ఛ 'స్వాతంత్ర తో కూడిన మానవ హక్కులు సమానంగా వున్నప్పుడే మానవ హక్కుల లక్ష్యం నెరవేరుతుంది.

దేశములోని అన్ని రాష్ట్రాలలో ఏర్పడ్డ మానవ హక్కుల కమిషన్ హక్కుల సంరక్షణ కొరకు చేర్యలు చేపడుతున్నాయి. మానవ హక్కుల ఉల్లంఘనలను సుమోటో గా తీసుకుంటున్నాయి. 2019 లో తెలంగాణలో ఇంటర్మీడియేట్ ఫలితాల్లో 18 మంది విద్యార్థులు మరణిస్తే వారి ఆత్మహత్య మీద జాతీయ మానవ హక్కుల కమిషన్ సీరియస్ అయింది.

2002 లో86 వ రాజ్యాంగ సవరణ ద్వారా6 నుండి 14 సంవత్సరాల బాల బాలికల కు నిర్భధ ప్రాథమిక విద్య అందించాలని 21 అధికరణములో పొందపరిచారు.

పత్రికా స్వతంత్రం' సమాచార హక్కు 'జీవనోపాధి పొందే హక్కు'నియంతృత్వ చట్టాల నుండి రక్షణ పొందే హక్కులను ప్రాథమిక హక్కుల్లో చేరిచి హక్కుల ఫరిధిని విస్తరించాలన్న 2002 లో నియమించిన రాజ్యాంగ పునర్ సమిక్ష కమిషన్ సూచనలతో హక్కుల ప్రాదాన్యత రోజు రోజుకు పెరుగుతోంది .కరోనా మహమ్మారి విసిరిన పంజా కు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఆరోగ్య వ్యవస్థ కుదేలైంది.

లాక్ డౌన్ వల్ల ప్రజలకు జీవించే హక్కు తో పాటు అనేక హక్కులకు భంగం కలిగింది. అందుకే హక్కుల గురించి అందరికీ తెలియాలి. అనే ఉద్దేశం తో ఐ'రా'స 202నీ ' రికవరీ బెటర్ స్టాండ్అప్ ఫర్ హ్యూమన్ రైట్స్"నినాధాని ప్రకటించింది.

మానవ హక్కుల రక్షణ కోసం పాటు పడుతున్న స్వచ్ఛంధ సంస్థలు పౌరసమాజం మానవుల హక్కులపై అవగాహన చైతన్యం కలిగించి మానవుల సర్వతోముఖాభివృద్ధిలో ప్రభుత్వంతో పాటు ప్రజలు సంపూర్ణ భాగస్వాములు కావాలి.

ప్రజల నిరంతర అప్రమత్తతే మానవ హక్కుల రక్షణకు శ్రీరామరక్ష.

(డిసెంబర్ 10న ప్రపంచ మానవ హక్కుల 77వ వార్షికోత్సవం సందర్భంగా)

నేదునూరి కనకయ్యామాజీ కరస్పాండెంట్ జస్టిస్ కుమారయ్యా లా కాలేజీ కరీంనగర్ 9440245771

## మిలిగిర్ పేట సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ షాబుద్ధిన్, గ్రామ పెద్దల ను సన్మానించిన జగ్గారెడ్డి

సంగారెడ్డి, డిసెంబర్ 08(భారత శక్తి):

సదాశివ పేట మండలం మిలిగిరిపేట సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ నాయకుడు షాబుద్దిన్ ను జగ్గారెడ్డి సన్మానించారు. షాబుద్దిన్ తో పాటు ఏకగ్రీవానికి సహకరించిన గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మధుకర్ రెడ్డి, ఏషోబు, ఉషయ్య, హన్మం త రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, యాదయ్య, నారాయణ, సంజీవ రెడ్డి, దానయ్య, యాధుల్ లను జగ్గారెడ్డి సన్మానించారు. మిలిగిరి పేట గ్రామ అభివృద్ధి కి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఏకగ్రీవానికి సహకరించిన మిలిగిరిపెట్ గ్రామస్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ఇంచార్జ జూలకంటి ఆంజనేయులు, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, సిడిసి చైర్మెన్ గడీల రామ్ రెడ్డి, సదాశివపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిద్దన్న పాల్గొన్నారు.



## రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

### వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు- వరికుప్పల వెంకన్న

సూర్యాపేట (భారత శక్తి జిల్లా ప్రతినిధి) డిసెంబర్ 8:

శ్రీరామ్ సాగర్ రెండవ దశ కాలువ పేరు మార్పిడి విషయమై రేపు బుధవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించబోయే రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వరికుప్పల వెంకన్న పిలుపునిచ్చారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, కరివిరాల కొత్తగూడెం ఎర్రజెండా ముద్దుబిడ్డ, గోదావరి నది జలాల అనుసంధాన కర్త, రాష్ట్రపతి అవార్డు గ్రహీత, సామాజిక న్యాయ రథసారథి ఎం సిపిఐ యూ పోలిటి బ్యూరో సభ్యుడు, అమరజీవి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి మాజీ ఎంపీ పేరు శ్రీరామ్ సాగర్ కాలువకు నామకరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కాలువకు పెట్టిన పేరు మార్పు చేయాలనిఅన్నారు. భీమిరెడ్డి ఆలోచన వేదిక ఆధ్వర్యంలో హైదరాబాదులో సోమాజిగూడ ప్రెస్ క్లబ్బులో బుధవారం ఉదయం 11 గంటలకు జరిగే రౌండ్ టేబుల్ సమావేశం జయప్రదం చేయగలరని, వామపక్ష పార్టీల నాయకుల,ప్రజాతంత్ర వాదులకు,మేధావులకు, కవులు కళాకారులకు వెంకన్న విజ్ఞప్తి చేశారు.



## మాలి దేశంలో తీవ్రవాదులు మా బిడ్డను కిడ్నాప్ చేశారు రక్షించండి

### -కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు విన్నపం

కరీంనగర్, డిసెంబర్ 8(భారతశక్తి ప్రతినిధి):

పొట్ట చేతపట్టుకుని బతుకు దెరువు కోసం మాలి దేశంలో పనిచేస్తున్న నల్లమాసు ప్రవీణ్ రెడి, కుమారాకుల రామచంద్రలను కిడ్నాపర్ల చెర నుండి విడిపించేలా చొరవ తీసుకోవాలని కోరుతూ బాధితుల కుటుంబ సభ్యులు ఈరోజు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కోరారు. ప్రవీణ్ రెడ్డి తండ్రి జంగయ్యతోపాటు రామచంద్ర సహోద్యోగులు, స్నేహితులు పలువురు కరీంనగర్ లో కేంద్ర మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా బండ సోమారం గ్రామానికి చెందిన ప్రవీణ్, ఏపీలోని కర్నూలు జిల్లాకు చెందిన రామచంద్ర మాలి దేశంలో రూబీ కంపెనీలో ఏడాది కాలంగా ఉ ద్యోగం చేస్తున్నారని వారిని గత నెల 23న మాలి దేశంలోని జె.ఎన్.ఐ.ఎం అనే తీవ్రవాద సంస్థ సభ్యులు కిడ్నాప్ చేశారని వాపోయారు. ఇప్పటి వరకు వారిద్దరి ఆచూకీ లేదని, పక్షం రోజులు దాటినా ఆ దేశ ప్రభుత్వం తమకు ఎలాంటి సమాచారం కూడా ఇవ్వడం లేదని కన్నీటి పర్యంతమయ్యారు. తామంతా కూలీ పని చేసుకుంటూ పొలం పనులకు వెళుతూ జీవనం సాగిస్తున్నామని, తమ బిడ్డలను కిడ్నాప్ ఎందుకు చేశారో కూడా తమకు తెలియడం లేదని పేర్కొన్నారు. మాలి దేశ ప్రభుత్వంతో మాట్లాడి వారిద్దరిని కిడ్నాపర్ల చెర నుండి రక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ భారత విదేశాంగ శాఖ మంత్రిత్వ కార్యాలయ అధికారులతో మాట్లాడారు. మాలి ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి కిడ్నాపర్ల చెర నుండి తెలంగాణ వాసులను రక్షించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ బాధిత కుటుంబ సభ్యులు, స్నేహితులతో మాట్లాడుతూ... ప్రవీణ్, రామచంద్రలను కిడ్నాపర్ల చెర నుండి విడిపించేందుకు మాలి దేశంతో సంప్రదింపులు జరిపి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.






# ప్రణాళిక లేకపోవడమే ఇండిగో సంక్షోభానికి కారణం: మూడీస్




దిల్లీ: భారీ సంఖ్యలో విమాన సర్వీసులు రద్దు కావడం ఇండిగోకు 'క్రెడిట్ నెగెటివ్' అని ప్రముఖ రేటింగ్స్ సంస్థ మూడీస్ అభిప్రాయపడింది. అంటే అప్పులను తిరిగి చెల్లించే సామర్థ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపింది. కొత్త విమానయాన నిబంధనలపై సంస్థ సమర్థంగా ప్రణాళిక వేయలేకపోవడమే ఈ సమస్యకు కారణమని మూడీస్ కుండబద్దలు కొట్టింది. విమానాలు రద్దు కావడం, ప్రయాణికులకు రీఫండ్‌లు ఇవ్వడం, పరిహారం చెల్లించడం ద్వారా ఇండిగోకు గణనీయమైన ఆర్థిక నష్టం వాటిల్లుతుందని మూడీస్ అంచనా వేసింది. దీనికితోడు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ జరిమానాలు విధించే అవకాశం ఉందని కూడా తెలిపింది. ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్ పేరుతో కొత్త నిబంధనలను ప్రభుత్వం ఏడాది క్రితమే ప్రకటించినట్లు గుర్తుచేసింది. ఇండిగో మాత్రం ఈ మార్పులకు సిద్ధం కాలేదని అభిప్రాయపడింది. నిర్వహణలో లోపాల కారణంగా ఇండిగో మానవ వనరుల స్కోర్‌ను మూడీస్ మూడు నుంచి నాలుగుకు తగ్గించింది. నిర్వహణపరమైన నిర్ణయాలు తీసుకోలేకపోవడాన్ని బట్టి గవర్నెన్స్ స్కోర్‌ను మూడుగా ఉంచింది. ఈ పరిణామాల వల్ల ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఇండిగో లాభదాయకతపై ప్రతికూల ప్రభావం ఉంటుందని తెలిపింది.

# ఐదున్నరేళ్లలో రూ.6.15 లక్షల కోట్ల లోన్లు రైటాఫ్




దిల్లీ: గత ఐదున్నరేళ్లలో పబ్లిక్ సెక్టార్ బ్యాంకులు రూ.6.15 లక్షల కోట్ల రుణాలను రైటాఫ్ చేసినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. 202223 నుంచి పీఎస్‌బీల్లోకి ప్రభుత్వం ఎలాంటి మూలధనాన్ని చొప్పించడం లేదని లోక్‌సభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి వెల్లడించారు. ఆయా బ్యాంకుల ఆర్థిక పనితీరు గణనీయంగా మెరుగుపడినట్లు తెలిపారు. ఫలితంగా వాటి లాభదాయకత పెరిగినట్లు వెల్లడించారు. మూలధన అవసరాల కోసం పీఎస్‌బీలు ఇప్పుడు మార్కెట్ వర్గాలు, అంతర్గత సమీకరణలపై ఆధారపడుతున్నాయని మంత్రి తెలిపారు. అలా 2022 ఏప్రిల్ 1 నుంచి 2025 సెప్టెంబరు 30 వరకు రూ.1.79 లక్షల కోట్లు సమీకరించినట్లు వెల్లడించారు. ఆర్‌బీఐ మార్గదర్శకాలు, బ్యాంక్ బోర్డు ఆమోదించిన విధానం మేరకు పూర్తి ప్రొవిజనింగ్ చేసిన నిరర్థక ఆస్తులను నాలుగేళ్లు పూర్తయిన తర్వాతే బ్యాంకులు రైటాఫ్ చేస్తాయని గుర్తుచేశారు. దీని కారణంగా లోన్ తీసుకున్నవాళ్లు తమ అప్పులను తిరిగి చెల్లించాల్సిన బాధ్యత మాత్రం మాఫీ కాదని తెలిపారు. రైటాఫ్ చేసిన రుణాలను వసూలు చేసే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. బ్యాంకులు తమకు అందుబాటులో ఉన్న వివిధ రికవరీ విధానాల ద్వారా రుణగ్రహీతలపై చర్యలు కొనసాగిస్తాయన్నారు.

# ఆర్.సి.ఎస్ మెసేజులు.. గూగుల్‌తో ఎయిర్‌టెల్ డీల్




షార్ట్ మెసేజ్ సర్వీసుకు ప్రత్యామ్నాయంగా వచ్చిన రిచ్ కమ్యూనికేషన్ సర్వీసెస్‌ను అందించేందుకు ఎయిర్‌టెల్ సిద్ధమైంది. తన నెట్‌వర్క్‌పై ఈ సేవలను అందించేందుకు గూగుల్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ప్రధాన టెలికాం కంపెనీలు ఇప్పటికే ఆర్‌సీఎస్ సేవలను తమ వినియోగదారులకు అందిస్తున్నాయి. ఎయిర్‌టెల్ ఇంటెలిజెంట్ స్పామ్ ఫిల్టర్‌లో భాగస్వామి అయ్యేందుకు గూగుల్ అంగీకారం తెలపడంతో ఇరు సంస్థల మధ్య ఎట్టకేలకు డీల్ కుదిరింది. ఎస్సెమ్మెస్‌కు ప్రత్యామ్నాయంగా 2007లో జీఎస్ఎంఏ ఆర్సీఎస్‌ను అభివృద్ధి చేసింది. రీడ్ రిసీప్ట్‌లు, ఫైల్ షేరింగ్, గ్రూప్ చాట్, లొకేషన్ షేరింగ్, ఎన్‌క్రిప్షన్ వంటి ఫీచర్లను ఆర్‌సీఎస్ అందిస్తోంది. వాట్సప్, ఐమెసేజ్, వియ్‌చాట్ వంటి ఇంటర్నెట్ ఆధారిత యాప్స్‌తో పోటీ పడడం దీని లక్ష్యం. ప్రస్తుతం గూగుల్ తన మెసేజింగ్ యాప్ ద్వారా దీన్ని అందిస్తోంది. దాదాపు అన్ని ఆండ్రాయిడ్ మొబైళ్లలోనూ గూగుల్ మెసేజ్ యాప్ డిఫాల్ట్‌గా లభిస్తోంది. తద్వారా బిజినెస్ మెసేజింగ్‌లో వాట్సప్‌కు గట్టి పోటీ ఇవ్వనుంది.

# స్టార్‌లింక్ సబ్‌స్క్రిప్షన్ ధర ఇదే.. 30 రోజుల ఫ్రీ ట్రయల్, అపరిమిత డేటా!




ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ అనుబంధ శాటిలైట్ ఇంటర్నెట్ సేవల సంస్థ స్టార్ లింక్ భారత్‌లో కమర్షియల్ సేవలు అందించేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా నెలవారీ సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ ధరను వెల్లడించింది. తొలుత రెసిడెన్షియల్ కస్టమర్లకు ఓ ప్లాన్‌ను అందుబాటులోకి తెచ్చింది. ప్లాన్ ధర, ఇతర వివరాలను తన వెబ్‌సైట్‌లో ఉంచింది. స్టార్‌లింక్ ఇండియా వెబ్‌సైట్ ప్రకారం.. ఈ సేవలు పొందాలంటే రెసిడెన్షియల్ కస్టమర్లు నెలకు రూ.8,600 చెల్లించాల్సి ఉంటుంది. అదనంగా హార్డ్‌వేర్ ధరను రూ.34 వేలుగా నిర్ణయించింది. ఈ ప్లాన్‌లో అపరిమిత డేటా లభిస్తుందని స్టార్‌లింక్ పేర్కొంది. 30 రోజుల పాటు ఫ్రీ ట్రయల్‌ను ఆస్వాదించొచ్చని తెలిపింది. అన్ని వాతావరణ పరిస్థితుల్లోనూ తమ సేవలు నిరంతరాయంగా పనిచేస్తాయని స్టార్‌లింక్ తెలిపింది. అలాగే, ప్లగ్ అండ్ ప్లే విధానంలో ఈ డివైజ్‌ను రూపొందించినట్లు స్టార్‌లింక్ తెలిపింది. అంటే వ్యక్తులే సొంతంగా ఈ డివైజ్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవచ్చని పేర్కొంది. అయితే, ఎంత స్పీడ్‌తో సేవలందించేదీ మాత్రం వెల్లడించలేదు. అలాగే, బిజినెస్ సబ్‌స్క్రిప్షన్ వివరాలు వెల్లడి కావాల్సి ఉంటుంది. నియంత్రణ సంస్థల నుంచి అనుమతులు రావాల్సిఉందని వెబ్‌సైట్‌లో పేర్కొంది. అదే సమయంలో పొరుగుదేశాలైన బంగ్లాదేశ్, భూటాన్, శ్రీలంకలో ఈ సేవలు అందుబాటులో ఉన్నట్లు మ్యాప్‌లో చూపిస్తోంది. దేశవ్యాప్త సేవలు తీసుకురావడంలో భాగంగా ఇప్పటికే నియామక ప్రక్రియను సైతం కంపెనీ ప్రారంభించింది. అలాగే, హైదరాబాద్, చండీగఢ్, కోల్‌కతా, లఖ్‌నవూ, ముంబయి, నొయిడా వంటి నగరాల్లో గేట్‌వే ఎర్త్ స్టేషన్లను స్పేస్‌ఎక్స్ ఏర్పాటుచేస్తోంది. ఛార్జీల పరంగా చూస్తే ఫైబర్, టెలికాం టవర్లు పెద్ద సంఖ్యలో అందుబాటులో ఉండే నగరాలు, పట్టణాల్లో స్టార్ లింక్ సేవల విస్తరణకు అవకాశం తక్కువ. అంటే ఇంటర్నెట్ సేవలందించేందుకు ఏమాత్రం అవకాశం లేని కొండ ప్రాంతాలు, మారుమూల ప్రాంతాలకు మాత్రమే స్టార్ లింక్ సేవలు పరిమితం కానున్నాయి.

## టీమ్ఇండియాకు జరిమానా..

# మ్యాచ్ ఫీజులో 10 శాతం కోత



సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌ను భారత్ 21తో కైవసం చేసుకుంది. మొదటి, మూడో వన్డేలో టీమ్ఇండియా గెలిచింది. రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండో మ్యాచ్‌లో మాత్రం సౌతాఫ్రికా విజయం సాధించింది. ఆ మ్యాచ్‌లో భారత్ స్లో ఓవర్ రేట్ నమోదు చేయడంతో తాజాగా ఐసీసీ జరిమానా విధించింది. నిర్ణీత సమయం కంటే రెండు ఓవర్లు తక్కువగా వేయడంతో ఓవర్‌కు ఐదు శాతం చొప్పున ఫైన్ వేసింది. దీంతో భారత ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులో 10 శాతం కోత పడనుంది. ఆన్ ఫీల్డ్ అంపైర్లు రాడ్ టక్కర్, రోహన్ పండిట్.. థర్డ్ అంపైర్ సామ్ నోగాజ్‌స్కీ, ఫోర్త్ అంపైర్ జయరామన్ మదనగోపాల్ కలిసి జరిమానా విధించాలని మ్యాచ్ రిఫరీ రిచీ రిచర్డ్‌సన్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన దానికి ఆమోదం తెలిపారు. కెప్టెన్ కేఎల్ రాహుల్ తప్పును, ప్రతిపాదిత శిక్షను అంగీకరించాడు. డిసెంబరు 9 నుంచి సఫారీలతో భారత్ ఐదు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌లో తలపడనుంది. తొలి మ్యాచ్‌కు కటక్‌లోని బారాబాతి స్టేడియం ఆతిథ్యమివ్వనుంది. డిసెంబర్ 11న ముల్లాన్‌పూర్, 14న ధర్మశాల, 17న లఖ్‌నవూ, 19న అహ్మదాబాద్‌లో మిగిలిన మ్యాచ్‌లు జరగనున్నాయి.




# ఓపెనర్‌గా గిల్ vs శాంసన్.. సూర్యకుమార్ ఓటు ఎవరికంటే?



గాయాల బారినపడి కోలుకున్న శుభ్‌మన్ గిల్, హార్దిక్ పాండ్య మళ్లీ భారత జట్టులోకి రావడంపై టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ హర్షం వ్యక్తం చేశాడు. అనుభవజ్ఞుడైన హార్దిక్ రాకతో జట్టులో సమతూకం వచ్చిందన్నాడు. డిసెంబరు 9 నుంచి సౌతాఫ్రికాతో భారత్ ఐదు టీ20లు ఆడనుంది. తొలి మ్యాచ్ కటక్ వేదికగా జరగనుంది. ఈ మ్యాచ్‌కు ముందు సూర్యకుమార్ విలేకరులతో మాట్లాడాడు. ఓపెనింగ్ స్థానానికి సంజు శాంసన్‌కు బదులు శుభ్‌మన్ గిల్ అర్హుడని పేర్కొన్నాడు. 2023లో టీ20ల్లోకి పునరాగమనం చేసిన సంజు.. అందివచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకున్నాడు. 2024 అక్టోబర్ వరకు ఓపెనర్‌గా నిలకడగా రాణించాడు. ఆసియా కప్ నుంచి శుభ్‌మన్ గిల్ రెగ్యులర్‌గా టీ20 జట్టులో భాగం కావడంతో శాంసన్‌ను మిడిల్ ఆర్డర్‌లో ఆడించారు. కానీ, ఆ స్థానంలో ఐదు ఇన్నింగ్స్‌ల్లో ఒక్కసారి మాత్రమే హాఫ్ సెంచరీ చేశాడు. దీంతో నవంబర్‌లో ఆసీస్‌తో జరిగిన ఐదు టీ20ల సిరీస్‌లో చివరి మూడు మ్యాచ్‌ల్లో సంజును తుది జట్టు నుంచి తప్పించి జితేశ్ శర్మకు అవకాశం ఇచ్చారు. 'అవకాశం ఉన్నప్పుడు సంజు ఓపెనింగ్ చేశాడు. ఇప్పుడు ఓపెనర్లు కాకుండా మిగతా వారంతా ఎక్కడైనా బ్యాటింగ్ చేయడానికి సిద్ధంగా ఉండాలని మేనేజ్‌మెంట్ కోరుకుంటోంది. శాంసన్ ఓపెనర్‌గా రాణించాడు. కానీ, అతని కంటే ముందు గిల్ శ్రీలంకతో సిరీస్‌లో ఓపెనింగ్ చేశాడు. కాబట్టి ఆ స్థానంలో ఆడటానికి శుభ్‌మన్ అర్హుడు. శాంసన్‌కు చాలా అవకాశాలు ఇచ్చాం. అతను ఏ స్థానంలోనైనా బ్యాటింగ్ చేయడానికి సిద్ధంగా ఉంటాడు. ఇది జట్టుకు ఎంతో ఉపయోగకరం. జితేశ్ శర్మ, శాంసన్ ఒకే రకమైన ఆటగాళ్లు. వారిద్దరూ జట్టులో ఉండటం జట్టుకు దోహదపడుతుంది. ఇద్దరిలో ఎవరిని తుది జట్టులోకి తీసుకోవాలనే తలనొప్పి ఉండటం మంచిదే' అని సూర్యకుమార్ పేర్కొన్నాడు. సఫారీలతో టీ20 సిరీస్‌కు రింకు సింగ్‌ను ఎందుకు ఎంపిక చేయలేదని ప్రశ్నించగా.. సూర్య సమాధానం దాటవేశాడు.

# నితీశ్.. ఏడాదిలో ఎంత మార్పు?

* అంచనాలు అందుకోని తెలుగు కుర్రాడు
* మూడు ఫార్మాట్లలోనూ స్థానం ప్రశ్నార్థకం



నితీశ్ కుమార్ రెడ్డి.. గత ఏడాది భారత క్రికెట్ వర్గాల్లో మార్మోగిన పేరు. కపిల్ దేవ్, హార్దిక్ పాండ్యల తర్వాత భారత జట్టుకు ఒక నికార్సైన ఆల్‌రౌండర్ దొరికాడంటూ అతడి గురించి అందరూ గొప్పగా మాట్లాడుకున్నారు. ఐపీఎల్‌లో సత్తా చాటి వెలుగులోకి వచ్చిన ఈ తెలుగు కుర్రాడు.. కొన్ని నెలల వ్యవధిలో భారత జట్టులో కీలక ఆటగాడైపోయాడు. మూడు ఫార్మాట్లలో టీమ్ ఇండియాకు ప్రాతినిధ్యం వహించే అతి కొద్ది మంది క్రికెటర్లలో ఒకడిగా ఎదిగాడు. కానీ తన మీద పెరిగిన అంచనాలను అందుకోలేకపోవడంతో ఇప్పుడు మూడు ఫార్మాట్లలోనూ అతడి స్థానం ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి తలెత్తింది. దక్షిణాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌కు జట్టులో ఉన్నప్పటికీ తుది జట్టులో ఆడే అవకాశమే దక్కలేదు నితీశ్‌కు. 2024 ఐపీఎల్ ముందు వరకు నితీశ్ కుమార్ రెడ్డి పేరు క్రికెట్ అభిమానులకు పరిచయం లేదు. ఈ ఆంధ్ర ఆల్‌రౌండర్ తెలుగు రాష్ట్రాల్లో కూడా అప్పటికి పెద్ద పాపులర్ కాదు. కానీ 2024 ఐపీఎల్‌లో సంచలన ప్రదర్శనతో క్రికెట్ అభిమానులను ఒక ఊపు ఊపేసిన సన్‌రైజర్స్ జట్టులో నిలకడగా రాణించిన క్రికెటర్లలో నితీశ్ కూడా ఒకడు. అంతకుముందు సీజన్లో రెండు ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడినా.. అతడికి బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. 2024 ఐపీఎల్‌లో నితీశ్ 13 ఇన్నింగ్స్‌ల్లో 33.67 సగటుతో 303 పరుగులు చేయడంతో భారత జట్టులోకి రావడానికి ఎంతో సమయం పట్టలేదు. బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్‌లో అవకాశం అందుకుని.. రెండో మ్యాచ్‌లో మెరుపు అర్ధశతకం (49 బంతుల్లో 74)తో ఆకట్టుకున్నాడు. దీంతో కొన్ని నెలల తర్వాత అతడికి ఆస్ట్రేలియా పర్యటనలో టెస్టు సిరీస్ ఆడే అద్భుత అవకాశం దక్కింది. ఆ సిరీస్‌లో అతను మరింతగా ఆశ్చర్యపరిచాడు. ప్రఖ్యాత మెల్‌బోర్న్ స్టేడియంలో గొప్ప ఇన్నింగ్స్ (114) ఆడాడు. ఆ ఇన్నింగ్స్ సునీల్ గావస్కర్ లాంటి దిగ్గజాన్ని అమితంగా ఆకట్టుకుంది. నితీశ్ మీద ప్రశంసలు కురిపించడమే కాక.. అతడి తల్లిదండ్రులను సైతం కలుసుకుని అభినందించాడు సన్నీ. ఈ ఇన్నింగ్స్ తర్వాత నితీశ్ మీద అంచనాలు పెరిగిపోయాయి.

# టీ20 ప్రపంచ కప్.. ఐసీసీకి షాక్ ఇచ్చిన జియోహాట్‌స్టార్!




వచ్చే ఏడాది జరగనున్న టీ20 ప్రపంచ కప్‌నకు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్నాయి. ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఈ మెగా టోర్నీ జరగనుంది. మ్యాచ్‌ల షెడ్యూల్ కూడా ప్రకటించారు. అయితే, టోర్నీకి ముందు ఐసీసీకి జియోహాట్‌స్టార్ షాక్ ఇచ్చింది! టోర్నమెంట్ అధికారిక ప్రసారకర్త బాధ్యతల నుంచి వైదొలగుతామని ఐసీసీకి చెప్పినట్లు సమాచారం. అంతేకాక నాలుగు సంవత్సరాల భారత మీడియా హక్కుల ఒప్పందంలోని మిగిలిన రెండేళ్ల కాంట్రాక్ట్‌ను కొనసాగించలేమని అధికారికంగా తెలియజేసినట్లు వార్తలొస్తున్నాయి. జియోహాట్‌స్టార్ ఉన్న పళంగా ఈ నిర్ణయం తీసుకోవడానికి ఆ ఓటీటీ ప్లాట్ ఫామ్‌కు వస్తున్న భారీ ఆర్థిక నష్టాలే కారణమని తెలుస్తోంది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే దాదాపు 2.4 బిలియన్ల డాలర్లతో 202629 మధ్య కాలానికి భారత మీడియా హక్కులకు సంబంధించిన విక్రయ ప్రక్రియను ఐసీసీ తాజాగా ప్రారంభించింది. జియోహాట్‌స్టార్ 202427 మధ్య కాలానికి 3 బిలియన్ల డాలర్లతో ఒప్పందం కుదుర్చుకుంది.

# 'అఖండ 2' ఇష్యూ క్లియర్.. విడుదల తేదీపై తమ్మారెడ్డి ఏమన్నారంటే!

బాలకృష్ణ అభిమానులతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎదురుచూస్తోన్న చిత్రం 'అఖండ 2'. ఆర్థిక ఇబ్బందుల వల్ల చివరి నిమిషంలో వాయిదా పడిన ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు ఎప్పుడు వస్తుందా అని అందరూ ఆసక్తిగా ఉన్నారు. తాజాగా ఈ సినిమా ఇష్యూ క్లియర్ అయిందని టాలీవుడ్ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. డిసెంబర్ 12న 'అఖండ 2' విడుదలయ్యే అవకాశం ఉందన్నారు. ఈసందర్భంగా సినిమాల ఆర్థిక ఇబ్బందుల గురించి ఆయన మాట్లాడారు. "ఈ సంవత్సరంలో 'హరిహరవీరమల్లు', 'అఖండ 2' విడుదల విషయంలో ఇబ్బందులు వచ్చాయి. నిర్మాతలకు గతంలో ఉన్న ఆర్థికపరమైన కమిట్‌మెంట్‌ల కారణంగా ఇవి తలెత్తాయి. 'హరిహర వీరమల్లు' ఇష్యూ క్లియర్ కాగానే విడుదలైంది. ఇప్పుడు



'అఖండ 2' ఇష్యూ కూడా క్లియర్ అయింది. నా అంచనా ప్రకారం డిసెంబర్ 12న విడుదలయ్యే అవకాశం ఉంది. అందరూ దీనికోసం ఎదురుచూస్తున్నారు కాబట్టి సాధ్యమైనంత త్వరగా విడుదల చేస్తారు" అని అన్నారు. "సినిమా విడుదల ఆలస్యమైనంత మాత్రాన దాని ఫలితంపై ప్రభావం పడదు. దానికి వచ్చే ఓపెనింగ్స్ అలానే ఉంటాయి. కాకపోతే ముందు చెప్పిన తేదీకే విడుదలైతే ఆ రోజు కోసం అందరూ సిద్ధంగా ఉంటారు కాబట్టి రెవెన్యూ విషయంలో కొంచెం వ్యత్యాసం ఉంటుందంతే. రూ.3 నుంచి రూ.4 కోట్లు తేడా రావొచ్చంతే. పెద్ద సినిమాలు బాగున్నా, బాలేకపోయినా వాటికి వచ్చే రెవెన్యూ మొదటి మూడు రోజుల్లోనే వచ్చేస్తుంది" అని తమ్మారెడ్డి భరద్వాజ అన్నారు.

**టికెట్ బుకింగ్స్ ఓపెన్..**

డిసెంబర్ 12న ఈ సినిమా విడుదల కానున్నట్లు వార్తలు జోరందుకోవడంతో.. పలు ప్రాంతాల్లో టికెట్ బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. ఓవర్సీస్‌లోనూ 'అఖండ 2' విడుదల కానున్న విషయం తెలిసిందే. తాజాగా ఆస్ట్రేలియాలో ఈ సినిమా బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి. దీంతో మేకర్స్ ఈ తేదీని త్వరలోనే అధికారికంగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు అభిమానులు భావిస్తున్నారు. బోయపాటి శ్రీను దర్శకత్వంలో బాలకృష్ణ హీరోగా తెరకెక్కిన 'అఖండ 2' డిసెంబర్ 5న విడుదల కావాల్సి ఉండగా చివరి నిమిషంలో వాయిదా పడిన విషయం తెలిసిందే.

## ఈ వారం థియేటర్‌లో ఏకంగా 8 చిత్రాలు.. ఓటీటీలో అలరించేవి ఇవే!



'సమాజానికి ఒక రియల్ హీరో అవసరమైనప్పుడల్లా అన్నగారిలా వచ్చే ఆ పోలీసు కథేమిటో తెలియాలంటే 'అన్నగారు వస్తారు' చూడాల్సిందే. కార్తి కథానాయకుడిగా నటించిన చిత్రమిది. కృతిశెట్టి కథానాయిక. నలన్ కుమారస్వామి దర్శకుడు. యాక్షన్, కామెడీ కథతో రూపొందిన ఈ సినిమా ఈ నెల 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో కార్తి పోలీసు అధికారిగా కనిపించనున్నారు.




శ్రీనందు హీరోగా నటిస్తూ.. స్వయంగా నిర్మిస్తోన్న చిత్రం 'సైక్ సిద్ధార్థ'. వరుణ్ రెడ్డి దర్శకుడు. యామిని భాస్కర్ కథానాయిక. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. సమాజానికి, యువతకు కనెక్ట్ అయ్యే కథాంశంతో సినిమాను తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది.




తన ప్రేమ కోసం యుద్ధం చేస్తున్న ప్రతివాడూ హీరోనే అంటున్నాడు మోగ్లీ. అతను ప్రేమించిన అమ్మాయి ఎవరు? ఆమె కోసం ఎవరితో యుద్ధం చేయాల్సి వచ్చిందో తెలియాలంటే 'మోగ్లీ 2025' చూడాల్సిందే. రోషన్ కనకాల, సాక్షి మడోల్కర్ జంటగా సందీప్‌రాజ్ దర్శకత్వంలో రూపొందిన చిత్రమిది. ఈ నెల 12న ప్రేక్షకుల ముందుకు రానుంది.




"మహాగాయకుడు ఘంటసాల గురించి ఈతరానికి తెలియాలనే తపనతో ఎంతో కష్టపడి తీసిన సినిమా 'ఘంటసాల ది గ్రేట్'' అంటున్నారు దర్శకుడు సి.హెచ్. రామారావు. ఆయన దర్శకత్వంలో కృష్ణచైతన్య టైటిల్ పాత్ర పోషించిన చిత్రమిది. మృదుల, సుమన్, సాయికిరణ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. డిసెంబరు 12న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది.



అఖిల్ రాజ్, త్రిగుణ్ కీలక పాత్రల్లో శ్రీనివాస్ మన్నె దర్శకత్వంలో రూపొందిన హారర్ థ్రిల్లర్ 'ఈషా'. హెబ్బా పటేల్ కథానాయిక. దామోదర్ ప్రసాద్ సమర్పణలో హేమ వెంకటేశ్వరరావు నిర్మించారు. బన్నీ వాస్, వంశీ నందిపాటి సంయుక్తంగా విడుదల చేస్తున్న ఈ మూవీ కూడా డిసెంబరు 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాలో షాక్‌కి గురి చేసే అంశాలు చాలా ఉంటాయని చిత్ర బృందం చెబుతోంది.

# సినిమా




## కాంత ఓటీటీ రిలీజ్ డేట్ ఫిక్స్

మలయాళ స్టార్‌నటుడు దుల్కర్ సల్మాన్ ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ మూవీ 'కాంత'. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్. నవంబర్ 14న థియేటర్‌లో సందడి చేసిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్‌టాక్‌తెచ్చుకుంది. కాగా ఈ మూవీ ఇప్పుడు ఓటీటీ రిలీజ్‌కు రెడీ అయిపోయింది. డిసెంబర్ 12 నుంచి డిజిటల్‌స్ట్రీమింగ్ అందుబాటులోకి రానుంది. ఈమేరకు నెట్‌ఫ్లిక్స్ అధికారికంగా ప్రకటించింది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఈ చిత్రం స్ట్రీమింగ్ కానుంది. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహించాడు. పీరియాడిక్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమాలో దుల్కర్, భాగ్యశ్రీల పర్ఫార్మెన్స్‌కు ప్రేక్షకుల నుంచి మంచి మార్కులు పడ్డాయి. రానా దగ్గుబాటి కాప్ రోల్ ప్రేక్షకులను ఇంప్రెస్ చేసింది. సముద్రఖని కీలక పాత్రల్లో కనిపించాడు.

## ఎన్టీఆర్ మూవీలో కాజోల్

ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ కాంబోలో వస్తున్న తాజా సినిమా డ్రాగన్. మైత్రీ మూవీ మేకర్స్‌నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఎన్టీఆర్ రెండు విభిన్నమైన లుక్స్‌లో కనపించనున్నాడు. రుక్మిణీ వసంత్‌ఇందులో హీరోయిన్‌గా నటిస్తుంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఆర్‌ఆర్‌ఆర్, దేవర తర్వాత ఎన్టీఆర్ చేస్తున్న ఈ ప్రాజెక్ట్ పై పాన్ ఇండియా లెవెల్ లో ఆసక్తి నెలకొంది. తాజాగా ఫిలిం సర్కిల్స్ లో వినిపిస్తున్న ఒక కొత్త రూమర్ ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఈ సినిమాను ఎన్టీఆర్ కెరీర్ లోనే ఒక బెంచ్ మార్క్ మూవీగా నిలబెట్టాలనే కసితో పని చేస్తున్న ప్రశాంత్ నీల్.. అందుకే స్క్రిప్ట్ విషయంలో చాలా ఎక్కువ సమయం తీసుకున్నట్లు సమాచారం. ప్రతి సీన్, ప్రతి క్యారెక్టర్ గూస్ బంప్స్ తెప్పించేలా డిజైన్ చేస్తున్నారట. ఈ కథలో ఒక సర్ ప్రైజ్ ఎలిమెంట్ కూడా ప్లాన్ చేశారని టాక్. ఓ స్పెషల్ రోల్ కోసం బాలీవుడ్ సీనియర్ హీరోయిన్ కాజోల్ ను సంప్రదించాలని చిత్ర యూనిట్ భావిస్తోందట. ఆమె నటన, స్క్రీన్ ప్రెజన్స్ ఆ పాత్రకు సరిగ్గా సరిపోతాయని నీల్ ఫిక్స్ అయ్యారట. దీనిపై అధికారిక అప్‌డేట్ రావాల్సి ఉంది.




## ఆత్మను చూసిన



స్టార్ హీరో కార్తి ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం వా వాతియార్. నలన్ కుమారస్వామి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తుంది. ఆత్మలతో మాట్లాడే శక్తి ఉన్న జిప్సీ యువతిగా ఆమె ఇందులో కనిపించనుంది. అయితే అదే పాత్రకు సంబంధించిన ఘటన ఒకటి షూటింగ్‌కు ముందు తనకు ఎదరైనట్లు తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది. సినిమా షూటింగ్ కు ఒక రోజు ముందు రాత్రి హీరోయిన్ తన తల్లితో కలిసి ఓ హోటల్‌లో బసచేసిందట. ఆ సమయంలో ఒక్కసారిగా ఆమెకు ఒక ఆత్మ రూపం కనిపించిందట. లైట్ వేయగానే పెద్ద శబ్దం వచ్చి, ఆ రూపం మాయమైందట. ఈ వింత అనుభవం భయపడేదే అయినప్పటికీ తన వెంట తన తల్లి ఉండటంతో భయపడలేదని చెప్పింది కృతి శెట్టి. తాజాగా ఆమె నటిస్తున్న ఆ సినిమా షూటింగ్‌కు సంబంధించిన వింత అనుభవం ఇప్పుడు సోషల్ మీడియా లో హాట్ టాపిక్‌గా మారింది.

# ప్రజావసరాలు పట్టకుండా కబ్జాలు



*** ప్రభుత్వ భూమిని కొల్లగొడుతున్నారు**

*** హైడ్రా ప్రజావాణికి 41 ఫిర్యాదులు**

హైదరాబాద్, డిసెంబరు 08 (భారత శక్తి): తప్పుడు సర్వేనంబర్లతో కబ్జాలు చేస్తున్నారు. తప్పుడు పత్రాలు సృష్టిస్తున్నారు. ఖాళీ భూమి కనిపిస్తే చాలు కబ్జాదారులు వాలిపోతున్నారు. పాత్రదారులుగా సామాన్యులను ప్రవేశ పెట్టి, సూత్రదారులుగా రూ. వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కొల్లగొట్టేస్తున్నారు. ఒక ఎకరం కబ్జా చేస్తే రూ. వంద కోట్లకు పైమాటే. ఇలాంటి తరుణంలో రూ. పదుల కోట్లు వెచ్చించి ఆ స్థలాలను సొంతం చేసుకునేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు.అని హైడ్రా ప్రజావాణి ఫిర్యాదుల్లో పలువురు పేర్కొన్నారు. దేశ విభజన సమయంలో వెళ్లిపోయిన వారి భూములు ఎక్కడ ఉన్నయో తెలుసుకుని కబ్జాలకు పాల్పడుతున్నారు. రెవెన్యూ సరిహద్దుల్లో సర్వే నంబర్ల ఓవర్ ల్యాపింగ్‌ను,అర్బన్ ల్యాండ్ సీలింగ్ భూములు ఇలా దేనినీ వదలకుండా, కొన్నాళ్లపాటు సామాన్యులతో గుడిసెలు వేయించి, తర్వాత బడాబాబులు రంగంలోకి దిగి కాజేస్తున్నారంటూ హైడ్రా ప్రజావాణిలో పలువురు ఫిర్యాదు చేస్తున్నారు.ఉప్పల్‌లో మూడున్నర ఎకరాల భూమి ఇలా కబ్జాకు గురైందని పేర్కొన్నారు. జీడిమెట్ల ఫాక్స్ సాగర్ నుంచి వెన్నెల చెరువుకు వెళ్లే 12 మీటర్ల వరద కాలువను కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదు చేశారు. ఇలా సోమవారం హైడ్రా ప్రజావాణికి 41 ఫిర్యాదులందాయి. ఈ ఫిర్యాదులను హైడ్రా అడిషనల్ డైరెక్టర్ వర్ల పాపయ్య పరిశీలించి పరిష్కార బాధ్యతలను సంబంధిత అధికారులకు అప్పగించారు.

**ఫిర్యాదులు ఇలా..**

* మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ ఖల్సాలోని సర్వే నంబరు 644, 645లో 6 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా.. ఇందులో రెండున్నర ఎకరాల భూమి మెట్రోకు కేటాయించారు. మిగిలిన భూమిలో ఎకరన్నర వరకూ స్థానిక వ్యక్తులు ఆక్రమించి వాహన పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారు. ఈ పార్కింగ్ దందాను అడ్డుకుని.. మిగిలి ఉన్న ప్రభుత్వ భూమిలో ప్రభుత్వ కళాశాలను ఏర్పాటు చేయాలని స్థానికులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. సర్వే నంబరు 645లో జీహెచ్ ఎంసీ అనుమతితో 3 సెల్లార్లతో 7 అంతస్తుల భవనం కూడా నిర్మాణం అవుతోందని.. ఇదంతా చట్టవిరుద్ధమని ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని కోరారు.

*రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం, మణికొండ పరిధిలోని ముష్కిన్ చెరువుకు వెంటనే ఎఫ్‌టీఎల్ నిర్ధారించాలని స్థానికులు హైడ్రా ప్రజావాణిలో విజ్ఞప్తి చేశారు. ఎఫ్‌టీఎల్ నిర్ధారణ కాకపోవడంతో పై భాగంలో ఎవరికి వారు కబ్జాలకు పాల్పడి నిర్మాణాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. సర్వే నంబర్లు 255, 256, 257 పరిధిలో ఉన్న ఈ చెరువు పర్యావరణ పరిరక్షణకు కీలకమైనదని, కానీ ఇటీవల చెరువు నేలను లెవెలింగ్ చేయడం, నిర్మాణాలు చేపట్టడం వంటి చర్యలు తీవ్రంగా పెరిగిపోయాయని వారు తెలిపారు. చెరువు విస్తీర్ణం తగ్గడం, వర్షాకాలంలో వరదలు వచ్చే అవకాశం పెరగడం, జీవవైవిధ్యం దెబ్బతినడం, నీటి నాణ్యత పడిపోవడం వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని నివాసులు వాపోయారు.

* సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఏరియాలోని చిన్న కమల ప్రాంతంలో నాలా ఆక్రమణలు జరుగుతున్నాయని హనుమాన్ టెంపుల్ వెల్ఫేర్ అండ్ యూత్ అసోసియేషన్ సభ్యులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేసారు. తిరుమలగిరి వార్డు నెంబర్ 7 లో ఉన్న నాలాను కొంతమంది పూర్తి స్థాయిలో ఆక్రమించుకొని తమ ప్రాపర్టీగా చెబుతున్నారని ఆరోపించారు. ప్లాట్ నెంబర్ 1, సర్వే నెంబర్ 17 సమీపంలో ఉన్న ఈ నాలా సాఫీగా సాగేదని ఆక్రమణలతో వరద తమ ప్రాంతాలను ముంచెత్తుతోందని వాపోయారు. నాలామీదే దుకాణాన్ని నడుపుతున్నారని.. గతంలో దీనిని తొలగించగా.. మళ్లీ పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. దగ్గర్లో ఆలయం ఉండడం వల్ల భక్తులకు కూడా ఇబ్బందిగా పరిణమించిందని పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా మియాపూర్‌లోని బీహెచ్ఈఎల్ హెచ్ఐజీ ఫేజ్ -2, ఉషోదయ ఎన్క్లేవ్ ప్రాంతంలో ఉన్న జీహెచ్ఎంసీ పార్క్ ఆక్రమణకు గురౌతోందని ఎగ్జిక్యూటివ్స్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ సభ్యులు హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదు చేశారు. నందనం ట్రీ పార్క్ (పశ్చిమ భాగం) ను గుర్తు తెలియని వ్యక్తులు ఆక్రమించి, పార్క్ సరిహద్దులలో కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టారు. ప్రజల వినియోగం కోసం కేటాయించిన పార్క్‌ని చట్టవిరుద్ధంగా స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని వారు పేర్కొన్నారు. హైడ్రా వెంటనే జోక్యం చేసుకుని అక్రమ నిర్మాణాలను ఆపి.. పార్క్ భూమిని రక్షించాలని విజ్ఞప్తి చేశారు.




## జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణికి 226 ఆర్జీలు

హైదరాబాద్, డిసెంబర్ 08 (భారత శక్తి): జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 60 విన్నపాలు, ఫిర్యాదులు అందాయి.అలాగే జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 166 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 72, ఎల్బీనగర్ జోన్ లో 18, సికింద్రాబాద్ జోన్ లో 29, శేరిలింగంపల్లి జోన్ లో 35, చార్మినార్ జోన్ లో 10, ఖైరతాబాద్ జోన్ లో 2 ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు వేణు గోపాల్ ,సుభద్రాదేవి, సత్యనారాయణ, మంగతాయారు, వెంకన్న, సిఈ రత్నాకర్, జాయింట్ కమిషనర్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## రాక్ టౌన్ కాలనీ అభివృద్ధికి సహకరించండి

*** నాగోల్ కార్పొరేటర్ ని కలిసి వినతిపత్రం అందించిన రాక్ టౌన్ కార్యవర్గ సభ్యులు.**

ఎల్బీనగర్, డిసెంబర్ 08 (భారత శక్తి): కాలనీ సమస్యల పరిష్కారం గురించి నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ ని, రాక్ టౌన్ అధ్యక్షులు ఎర్ర వినోద్ రెడ్డి, ఉపాధ్యక్షులు మణిపాల్ రెడ్డి వారి కార్యాలయంలో కలిసి రాక్ టౌన్ కాలనీలో డ్యామేజ్ అయిన రోడ్లను రిప్లేస్ చేయాలనీ అలాగే మిగిలిన కమ్యూనిటీ హల్ వర్క్ కూడా కంప్లీట్ చేయాలనీ అలాగే పార్క్ లలో అవసరమైన అభివృద్ధికి కూడా సహకరించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. దానికి కార్పొరేటర్ అరుణ యాదవ్ సానుకూలంగా స్పందించి తప్పకుండా కాలనీకి సంబందించిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు సహకరిస్తామని తెలియజేసారు.అలాగే కొత్తగా ఎన్నికైన అసోసియేషన్ సభ్యులకు కార్పొరేటర్ సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేసారు.

## పార్టీని నమ్ముకుంటేనే సముచిత స్థానం

*** టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

*** కవలంపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా శ్రీశైలం**



సంగారెడ్డి, డిసెంబర్ 8(భారతశక్తి ప్రతినిధి): కష్టకాలంలో పార్టీని నమ్ముకుని పని చేసిన వారికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. సోమవారం కంది మండలం కమలంపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కమ్మరి శ్రీశైలం ను ఎంపిక చేసి ఆయన గెలుపుకు కార్యకర్తలు నాయకులు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. గత పదిహేళ్లుగా అధికారంలో పార్టీ లేకున్నా అహర్నిశలు పార్టీ అభివృద్ధి కోసమే పని చేసిన కార్యకర్తలు నాయకులను గుర్తించి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. శ్రీశైలం పార్టీ కోసమే కష్టకాలంలో పని చేసిన వ్యక్తి అని స్పష్టం చేశారు. కవలంపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా శ్రీశైలం గెలుపు కోసం అందరూ కష్టపడి పని చేయాలన్నారు. సీనియర్ నాయకులు దుండిగళ్ళ రాజేందర్ రెడ్డి సైతం కమ్మరి శ్రీశైలం కు మద్దతుగా ప్రచారం చేసేందుకు ముందుకు రావడం మంచి పరిణామం అన్నారు. అందరూ కాంగ్రెస్ పార్టీని గెలిపించే దిశగా కృషి చేయాలన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి శ్రీశైలం ను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

- **ప్రజాస్వామ్యం నిలబెట్టే శక్తివంతమైన ఆయుధం ఓటు హక్కు**
- **ఓటు కేవలం హక్కు మాత్రమే కాదు.. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి**
- **18 సం నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి**
- **ఎలాంటి ప్రలోభలకు లోను కాకుండా స్వేచ్ఛా ఓటు హక్కునువినియోగించుకోవాలి**
- **జిల్లా వ్యాప్తంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి**
- **ఎన్నికల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగిస్తే సహించేది లేదు..**



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, డిసెంబర్ 08: ఎన్నికల సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో నిఘా కట్టుదిట్టం చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సోమవారం సదాశివపేట, కొండాపూర్ మండల పరిదిలో గల పలు సమస్యాత్మక, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి, అక్కడి పరిస్థితులను సమీక్షించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రానికి నిర్దిష్ట దూరంలో మార్కింగ్ చేయించి, ప్రచారం, గుర్తులను ప్రదర్శించడం నివారించాలని అన్నారు. అవసరాన్ని బట్టి స్ట్రైకింగ్ ఫోర్స్ సేవలను వినియోగించుకొని గుంపులను చెదరగొట్టాలని అన్నారు. ఎన్నికలను ప్రభావితం చేసే డబ్బు, మద్యం, మరే ఇతరములు అక్రమ రవాణా జరగడానికి విలులేకుండా అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ లను పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని, విలేజ్ పోలీసు అధికారులు ఆయా గ్రామలపై నిఘా ఉంచి, ముందస్తు సమాచారాన్ని సేకరించి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టగలిగే శక్తివంతమైన ఆయుధం ఓటు హక్కు అని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా తమ స్వేచ్ఛా ఓటు హక్కును వినియోగించి, ప్రజాస్వామ్యానికి బాటలు వేయాలని ఎస్పీ గారు సూచించారు.ఈ సందర్శనలో ఎస్పీవెంబడి సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్య గౌడ్, కొండాపూర్ఎంఆర్ఓ,ఇన్స్పెక్టర్స్ వెంకటేశ్, సుమన్ కుమార్ ఎస్ఐ సోమేశ్వరి తదితరులు ఉన్నారు.

## మల్లారెడ్డిపల్లి గ్రామానికి సేవ చేస్తా ఆశీర్వదించండి

*** సునీత - మదన్ గౌడ్**



ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి) డిసెంబర్08:హనుమకొండ జిల్లా హసనపర్తి మండలం లోని మల్లారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ బరిలో కాంగ్రెస్ మల్లారెడ్డిపల్లి గ్రామానికి సేవ చేస్తా ఆశీర్వదించండి అని అభ్యర్థి సునీత మదన్ గౌడ్ అన్నారు. హనుమకొండ జిల్లా హసనపర్తి మండలం లోని మల్లారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ బరిలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మేడిపల్లి సునీత మదన్ గౌడ్ లను గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా సునీత మదన్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో పోటీలో నిలిచానని తెలిపారు. మీ ఇంటి ఆడబిడ్డగా వస్తున్నానాని,మీ కష్ట సుఖాలలో పాలు పంచు కుంటానాని,మీ సమస్యలే నా కుటుంబ సమస్యగా భావిస్తానని,మల్లారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధియే నా ప్రధాన లక్ష్యమని అందుకే తనను గెలిపించాలని కోరారు.మల్లారెడ్డిపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామ పంచాయితీగా తీర్చిదిద్దుతామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మేడిపల్లి సునీత మదన్ గౌడ్ లను గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా సునీత మదన్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో పోటీలో నిలిచానని తెలిపారు. మీ ఇంటి ఆడబిడ్డగా వస్తున్నానాని,మీ కష్ట సుఖాలలో పాలు పంచు కుంటానాని,మీ సమస్యలే నా కుటుంబ సమస్యగా భావిస్తానని,మల్లారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధియే నా ప్రధాన లక్ష్యమని అందుకే తనను గెలిపించాలని కోరారు.మల్లారెడ్డిపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామ పంచాయితీగా తీర్చిదిద్దుతామని తెలిపారు.

## గుండెపోటుతో ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ మృతి

*** ఆసుపత్రిలో పరామర్శించిన పోలీసు అధికారులు**



కరీంనగర్, డిసెంబర్ 8(భారతశక్తి ప్రతినిధి): కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎర్రోజు దేవేందర్ (53) గుండెపోటు కారణంగా సోమవారం మృతి చెందారు. హెడ్ కానిస్టేబుల్ దేవేందర్ ఉదయం కరీంనగర్‌లోని గాంధీ చౌరస్తాలో మధ్యాహ్నం 12 గంటల వరకు ట్రాఫిక్ డ్యూటీలో పాల్గొన్నారు. డ్యూటీ ముగించుకుని ఇంటికి చేరుకున్న వెంటనే ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. 1992లో ఏఆర్ కానిస్టేబుల్‌గా పోలీసు శాఖలో చేరిన దేవేందర్, ఆ తర్వాత సివిల్ పోలీసు కానిస్టేబుల్‌గా కన్వర్షన్ పొంది, ప్రస్తుతం హెడ్ కానిస్టేబుల్‌గా తన సేవలు అందిస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ ఘటనపై కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ మృతి పట్ల ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సమాచారం తెలిసిన వెంటనే ట్రాఫిక్ ఏసీపీ, సీఐలు, ఎస్ఐలు తదితర పోలీసు ఉన్నతాధికారులు ఆసుపత్రికి చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

## నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు..!



*** జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి**

వైయస్సార్ కడప, డిసెంబర్ 8(భారత శక్తి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని, ఈ వేదిక ద్వారా అందిన అర్జీల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్లోని సభా భవనం నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి సోమవారం జిల్లా, డివిజన్, మండల స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి సంబంధిత అధికారులందరూ తప్పనిసరిగా హాజరై వారి పరిధిలో అందిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా స్థాయిలో పిజిఆర్ఎస్ కార్యక్రమానికి హాజరవ్వని జిల్లా అధికారులకు కూడా షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ను ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించిన క్షేత్రస్థాయిలోసమస్యలపరిష్కారం నిమిత్తం పరిశీలన చేయకుండా.. సమస్యలకు సంబంధంలేని డాక్యుమెంట్లను, ఫోటోగ్రాఫ్ లను అప్లోడ్ చేసినా.. ఎండార్స్మెంట్ రిపోర్టులు ఇచ్చినా.. కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# చైనాలోని ఆ ప్రావిన్స్ ను స్ఫూర్తిగా తీసుకున్నాం: గ్లోబల్ సదస్సులో రేవంత్ రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 8(భారతశక్తి ప్రతినిధి): చైనాలోని గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రం ముందుకు సాగుతోందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గ్వాంగ్‌డాంగ్ రెండు దశాబ్దాల్లోనే అత్యధిక పెట్టుబడులు సాధించిందని తెలిపారు. 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025'లో ఆయన మాట్లాడుతూ, కొత్త రాష్ట్రమైనప్పటికీ తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోందని అన్నారు. 2047 నాటికి సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగుతున్నామని అన్నారు. తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనేది తమ ఆశయమని అన్నారు. పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల నుంచి ఆలోచనలను, అభిప్రాయాలను స్వాగతిస్తున్నామని ఆయన అన్నారు. 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుందని, దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10 శాతంగా ఉండాలనేది తమ ఆశయమని అన్నారు. లక్ష్యం పెద్దది అయినప్పటికీ కష్టపడితే అసాధ్యమేమీ కాదని అన్నారు. అందరి సహకారంతో లక్ష్యాన్ని చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్ నేతృత్వంలో తెలంగాణ కల సాకారమైందని ముఖ్యమంత్రి అన్నారు. దేశంలోనే తెలంగాణ కొత్త రాష్ట్రమని, దేశ జనాభాలో 2.9 శాతమే ఉన్నప్పటికీ, 5 శాతం ఆదాయం ఇస్తున్నామని అన్నారు. ఏ రాష్ట్రం చేయని విధంగా రాష్ట్రాన్ని 3 జోన్లుగా విభజించామని అన్నారు. వాటిని సేవ, తయారీ, వ్యవసాయ రంగాలకు కేటాయించామని అన్నారు. క్యూర్, ప్యూర్, రేర్ జోన్లుగా పిలుచుకుంటున్నామని అన్నారు. చైనాలోని గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్ స్ఫూర్తిగా ముందుకు వెళుతున్నామని అన్నారు. అది 20 ఏళ్లలోనే అత్యధిక పెట్టుబడులు సాధించిందని వెల్లడించారు. ఇక్కడ కూడా గ్వాంగ్‌డాంగ్ నమూనాను అమలు చేయదలిచామని అన్నారు. చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ దేశాలు మాకు ఆదర్శమని అన్నారు. మహాత్మా గాంధీ, అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు వెళుతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. వచ్చే పదేళ్లలో తెలంగాణను దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, ప్రపంచంలోనే ఉన్నత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

## మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ..
# రూ.3 కోట్ల రివార్డున్న కమాండర్ లొంగుబాటు

ఛత్తీస్ గఢ్, డిసెంబర్ 8(భారతశక్తి ప్రతినిధి): మావోయిస్టు ఉద్యమానికి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్‌లో 11 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, రూ.3 కోట్ల రివార్డు ఉన్న కీలక నేత రాంధేర్ కూడా ఉండటం గమనార్హం. రాంధేర్ చాలాకాలంగా ఎంఎంసీ (మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్) జోన్‌లో అత్యంత క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. గతంలో మిళింద్ తెల్టుంబే మరణించిన తర్వాత ఆయన ఎంఎంసీ బాధ్యతలను స్వీకరించారు. ఈ జోన్‌లో పార్టీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్న రాంధేర్ లొంగుబాటును పోలీసులు కీలక విజయంగా పరిగణిస్తున్నారు. తాజాగా రాంధేర్ లొంగుబాటుతో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాలు దాదాపుగా నక్సల్స్ రహితంగా మారాయని అధికారులు భావిస్తున్నారు. ఇది భద్రతా బలగాలకు వ్యూహాత్మకంగా ఎంతో మేలు చేస్తుందని విశ్లేషిస్తున్నారు. ఇటీవలి కాలంలో వివిధ రాష్ట్రాల్లో మావోయిస్టులు పెద్ద సంఖ్యలో లొంగిపోతున్న విషయం తెలిసిందే.

# ట్రంప్ మీడియా టెక్నాలజీస్ భారీ పెట్టుబడులు

హైదరాబాద్, డిసెంబర్ 8(భారతశక్తి ప్రతినిధి): 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025' సదస్సు నేపథ్యంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి పలు కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయి. ట్రంప్ మీడియా టెక్నాలజీస్ సంస్థ భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. సదస్సు వేదికగా కంపెనీ డైరెక్టర్ ఎరిక్ ఈ విషయాన్ని ప్రకటించారు. రానున్న పదేళ్లలో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ఆయన వెల్లడించారు.

* **'ఫ్యూచర్ సిటీ'కి సీఐఐ మాజీ చైర్మన్ కితాబు**

ఫ్యూచర్ సిటీ పేరుతో తెలంగాణలో కొత్త నగరం ఆలోచన అభినందనీయమని సీఐఐ మాజీ చైర్మన్ దినేశ్ అన్నారు. తెలంగాణ ఇప్పటికే వేగంగా అభివద్ధి చెందుతున్న రాష్ట్రంగా ఉందని ఆయన తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంస్థలను ఒకే వేదికపైకి రప్పించడం అభినందనీయమని అన్నారు. తెలంగాణ విజన్‌లో భాగస్వాములయ్యేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణలో తాము ఇప్పటికే పెట్టుబడులు పెడుతున్నామని అదానీ గ్రూప్ తెలిపింది. గ్రీన్ డేటా సెంటర్స్, రెన్యూవబుల్ ఎనర్జీ, సిమెంట్ రంగంలో పెట్టుబడులు పెడుతున్నామని, డిఫెన్స్, ఏరోస్పేస్ పార్కును ఏర్పాటు చేశామని అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ ఎండీ కరణ్ అదానీ తెలిపారు. దేశంలోనే తొలిసారిగా యూఏవీ సాంకేతికతను హైదరాబాద్‌లో రూపొందిస్తున్నామని తెలిపారు. ఇక్కడ తయారయ్యే యూఏవీలను సైన్యానికి అందిస్తామని, ప్రపంచ మార్కెట్‌లో కూడా విక్రయిస్తామని ఆయన అన్నారు.

# ఇండిగో ప్రయాణికులకు రూ.827 కోట్ల రిఫండ్

ఢిల్లీ, డిసెంబర్ 8(భారతశక్తి ప్రతినిధి): విమాన సర్వీసులు నడపలేక తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటున్న ఇండిగో ఎయిర్ లైన్స్ ఇప్పటివరకు పలువురు ప్రయాణికులకు రూ.827 కోట్లు రిఫండ్ చేసింది. మిగిలిన వారికి డిసెంబర్ 15లోగా చెల్లింపులు జరుపుతామని వెల్లడించింది. ఇండిగో విమాన సర్వీసుల్లో అంతరాయం వల్ల నవంబర్ 21 నుంచి డిసెంబూర్ 1 వరకు 9,55,591 టిక్కెట్లు రద్దయినట్లు పౌర విమానయాన శాఖ తెలిపింది. వీటి విలువలో రూ.827 కోట్లు రిఫండ్ చేసినట్లు పేర్కొంది. డిసెంబర్ 1 నుంచి 7 వరకు 5,86,705 టిక్కెట్లు రద్దు కాగా, రూ.570 కోట్లు ప్రయాణికులకు అందినట్లు ఒక ప్రకటనలో తెలిపింది. విమానాల సర్వీసుల రద్దు వల్ల వివిధ విమానాశ్రయాల్లో దాదాపు 9,000 బ్యాకేజీలు నిలిచిపోయినట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. వాటిలో 4,500 బ్యాగులను ఇప్పటికే ప్రయాణికులకు అందజేసినట్లు తెలిపింది. వచ్చే 36 గంటల్లో మిగిలిన వాటిని డెలివరీ చేసేందుకు ఇండిగో ఏర్పాటు చేస్తోంది. సోమవారం మొత్తం 500 సర్వీసులు రద్దయ్యాయని వెల్లడించింది. ఇదిలా ఉండగా, సర్వీసుల పునరుద్ధరణను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు తమ మాతృసంస్థ ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ ప్రత్యేకంగా ఒక క్రైసిస్ మేనేజ్‌మెంట్ గ్రూప్‌ను ఏర్పాటు చేసినట్లు ఇండిగో తెలిపింది. డిసెంబర్ 4న జరిగిన బోర్డు సమావేశంలో దీని ఏర్పాటుపై నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.

## 2026 ఏడాదికి సెలవులు
# ఖరారు చేసిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్, డిసెంబర్ 8(భారతశక్తి ప్రతినిధి): 2026 సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాధారణ మరియు ఐచ్ఛిక సెలవుల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో మొత్తంగా 27 సాధారణ సెలవులు, 26 ఐచ్ఛిక సెలవులు ఉన్నాయని ప్రభుత్వం వెల్లడించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన సాధారణ సెలవుల్లో భోగి, సంక్రాంతి, గణతంత్ర్య దినోత్సవం, మహాశివరాత్రి, హోలి, ఉగాది, రంజాన్, శ్రీరామనవమి, గుడ్ ఫ్రైడే, బాబు జగ్జీవన్ రామ్ జయంతి, డాక్టర్ అంబేద్కర్ జయంతి, బక్రీద్, మొహర్రం, బోనాలు, స్వాతంత్ర్య దినోత్సవం, ఈద్ మిలాద్ ఉన్ నబీ, శ్రీ కృష్ణాష్టమి, వినాయక చవితి, మహాత్మా గాంధీ జయంతి, సద్దుల బతుకమ్మ, విజయ దశమి, దీపావళి, కార్తీక పౌర్ణమి, క్రిస్మస్ ఉన్నాయి. రంజాన్, విజయదశమి, క్రిస్మస్ పండుగల మరుసటి రోజు కూడా సాధారణ సెలవుగా ప్రకటించింది.

## తెలంగాణ హైకోర్టులో
# ఐఏఎస్ ఆమ్రపాలికి చుక్కెదురు

హైదరాబాద్, డిసెంబర్ 8(భారతశక్తి ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆమెను తెలంగాణ రాష్ట్రానికి కేటాయిస్తూ క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులపై హైకోర్టు స్టే విధించింది. ఆమ్రపాలిని ఆంధ్రప్రదేశ్‌కు కేటాయిస్తూ అక్టోబరులో డీవోపీటీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను ఆమె క్యాట్‌లో సవాల్ చేశారు. దీంతో ఆమెను తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది. క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులపై డీవోపీటీ హైకోర్టులో అప్పీల్ చేసింది. విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం, క్యాట్ ఉత్తర్వులను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఆమ్రపాలి తరపు న్యాయవాదిని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది.

## జాతీయ సగటును మించిన ఏపీ జీఎస్‌డీపీ...
# గణాంకాలు విడుదల చేసిన సీఎం చంద్రబాబు

అమరావతి, డిసెంబర్ 8(భారతశక్తి ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ తిరిగి ప్రగతి పథంలో పరుగులు పెడుతోంది. 202526 ఆర్థిక సంవత్సరం తొలి అర్ధ భాగంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ) వృద్ధిరేటు 10.91 శాతంగా నమోదైంది. ఇదే కాలానికి జాతీయ సగటు 8.8 శాతంతో పోలిస్తే ఇది గణనీయంగా అధికం. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం మీడియా సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రంగాల వారీగా ఆర్థిక ప్రగతి వివరాలను వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్థిక రంగం తిరిగి గాడిలో పడిందని, అన్ని రంగాల్లోనూ సానుకూల వృద్ధి కనిపిస్తోందని ఆయన స్పష్టం చేశారు.

**రంగాల వారీగా ప్రగతి ఇలా...!**

202526 రెండో త్రైమాసికం నాటికి వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో బలమైన వృద్ధి నమోదైనట్లు సీఎం వివరించారు. ఈ త్రైమాసికంలో వ్యవసాయ, అనుబంధ రంగాల స్థూల విలువ జోడింపు (జీవీఏ) రూ.1,25,571 కోట్లుగా ఉండగా, పారిశ్రామిక రంగం జీవీఏ రూ.86,456 కోట్లు, సేవల రంగం జీవీఏ రూ.1,60,075 కోట్లుగా నమోదైంది. ముఖ్యంగా పారిశ్రామిక రంగం 2.78 శాతం నుంచి ఏకంగా 12.20 శాతానికి ఎగబాకి జాతీయ సగటును అధిగమించడం విశేషం. వ్యవసాయ రంగంలో 11.43 శాతం వృద్ధిరేటు సాధించగా, అందులో మత్స్య, ఆక్వాకల్చర్ రంగాల్లో రికార్డు స్థాయిలో 26.27 శాతం వృద్ధి కనిపించింది. వరి దిగుబడి గతంతో పోలిస్తే 23.95 శాతం పెరిగి 3.64 లక్షల మెట్రిక్ టన్నులకు చేరింది. అరటి దిగుబడిలో అనూహ్యంగా 151.2 శాతం వృద్ధితో 37.31 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి నమోదైంది. మత్స్య, రొయ్యల దిగుబడి కూడా వరుసగా 17.30, 27.09 శాతం పెరిగింది. పారిశ్రామిక రంగంలో మైనింగ్ 18.43 శాతం, తయారీ రంగం 11.66 శాతం, నిర్మాణ రంగం 11.81 శాతం వృద్ధిని నమోదు చేశాయి. విద్యుత్ ఉత్పత్తి 19.12 శాతం పెరిగి 26,837 మిలియన్ యూనిట్లకు చేరుకుంది. సేవల రంగంలో రియల్ ఎస్టేట్ 14.31 శాతంతో అగ్రస్థానంలో నిలవగా, ఆతిథ్య రంగం 8.50 శాతం, రవాణా రంగం 5.99 శాతం వృద్ధిని సాధించాయి. ఈ త్రైమాసికంలోనే జల రవాణా ద్వారా 52.50 మిలియన్ టన్నుల కార్గో రవాణా జరగగా, 14.98 లక్షల మంది విమాన ప్రయాణాలు చేశారు.

**గత ఐదేళ్ల పాలనతో పోలిక**

ఈ సందర్భంగా 201419 మధ్య టీడీపీ పాలన, 201924 మధ్య గత ప్రభుత్వ పాలనలో నమోదైన వృద్ధిరేటును చంద్రబాబు పోల్చిచూపారు. 2014 19 మధ్య జీఎస్‌డీపీ వృద్ధి 13.49 శాతంగా ఉంటే, 2019–24 మధ్య అది 10.32 శాతానికి పడిపోయిందని తెలిపారు. ఈ కారణంగా రాష్ట్రం సుమారు రూ.7 లక్షల కోట్ల జీఎస్‌డీపీని నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదే వృద్ధి కొనసాగి ఉంటే రాష్ట్రానికి అదనంగా రూ.76,195 కోట్ల ఆదాయం వచ్చి ఉండేదని విశ్లేషించారు. తలసరి ఆదాయంలో కూడా ఈ వ్యత్యాసం స్పష్టంగా కనిపించిందని, 2018 19లో రూ.1,54,031గా ఉన్న తలసరి ఆదాయం 2023–24 నాటికి రూ.2,37,951కి మాత్రమే పెరిగిందని, కానీ తమ ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే దానిని రూ.2,66,240కి పెంచగలిగామని తెలిపారు. ఇది ప్రస్తుత జాతీయ తలసరి ఆదాయం రూ.2,05,324 కంటే ఎక్కువని గుర్తుచేశారు.

**భవిష్యత్ లక్ష్యాలు.. స్వర్ణాంధ్ర-2047**

ఈ ఆర్థిక సంవత్సరం తొలి అర్ధ సంవత్సరంలోనే రూ.7,58,270 కోట్ల జీఎస్‌డీపీ సాధించామని, వార్షిక లక్ష్యంలో ఇది 41 శాతమని చంద్రబాబు తెలిపారు. 202526 ఆర్థిక సంవత్సరం పూర్తయ్యే నాటికి రూ.18,65,704 కోట్ల జీఎస్‌డీపీతో 17.11 శాతం వృద్ధిరేటు సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రకటించారు. 2014–19 మధ్య సాధించిన 13.49 శాతం వృద్ధిరేటును కొనసాగించగలిగితే స్వర్ణాంధ్ర 2047 లక్ష్యం నాటికి రాష్ట్ర జీఎస్‌డీపీ రూ.292 లక్షల కోట్లకు, తలసరి ఆదాయం రూ.49 లక్షలకు చేరుకునే అవకాశం ఉందని ధీమా వ్యక్తం చేశారు. సుస్థిర ప్రగతితో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలపడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చంద్రబాబు

# జపాన్ లో భారీ భూకంపం... సునామీ హెచ్చరికలు జారీ

జపాన్, డిసెంబర్ 8: ఉత్తర జపాన్‌ను సోమవారం రాత్రి భారీ భూకంపం వణికించింది. హొక్కైడో ప్రాంతంలో సంభవించిన ఈ భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 7.6గా నమోదైంది. భూమి తీవ్రంగా కంపించడంతో అధికారులు వెంటనే తీర ప్రాంతాలకు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. దీంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. స్థానిక కాలమానం ప్రకారం సోమవారం రాత్రి 7:45 గంటలకు ఈ భూకంపం సంభవించింది. హొక్కైడో తీరానికి సమీపంలో, భూమికి 32 మైళ్ల లోతున దీని కేంద్రం ఉన్నట్లు యూఎస్‌జీఎస్ (USGS) ప్రాథమికంగా వెల్లడించింది. ప్రస్తుతానికి ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరిగినట్లు సమాచారం అందలేదు. అణు విద్యుత్ కేంద్రాలకు కూడా ఎలాంటి ముప్పు లేదని తెలుస్తోంది. కాగా, గత నెల నవంబర్ 9న కూడా ఉత్తర జపాన్‌లో 6.9 తీవ్రతతో భూకంపం వచ్చిన విషయం తెలిసిందే. ఆ సమయంలో కూడా సునామీ హెచ్చరికలు జారీ చేసి, కొన్ని గంటల తర్వాత ఉపసంహరించుకున్నారు. అప్పుడు ఎలాంటి పెద్ద నష్టం జరగలేదు. పసిఫిక్ మహాసముద్రంలోని 'రింగ్ ఆఫ్ ఫైర్' ప్రాంతంలో ఉండటంతో జపాన్‌లో తరచుగా భూకంపాలు, సునామీలు సంభవిస్తుంటాయి. ఈ నేపథ్యంలో అక్కడి ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ కఠినమైన భవన నిర్మాణ నిబంధనలను అమలు చేస్తోంది.


# ప్రారంభమైన "తెలంగాణ గ్లోబల్ సమ్మిట్"..
## ప్రముఖులకు 'రోబో' ఆహ్వానం



హైదరాబాద్, డిసెంబర్ 8(భారతశక్తి ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం ఫ్యూచర్ సిటీలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025' ప్రారంభమైంది. ఈ సదస్సును గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు.

సదస్సు ప్రారంభోత్సవంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, సినీ నటుడు నాగార్జున, దేశ, విదేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు తదితరులు హాజరయ్యారు. సదస్సుకు వచ్చిన ప్రముఖులను 'రోబో' ఆహ్వానించడం అందరినీ ఆకట్టుకుంది. ఫ్యూచర్ సిటీలో 100 ఎకరాల విస్తీర్ణంలో జరుగుతున్న ఈ సదస్సు నేడు, రేపు కొనసాగుతుంది. 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరవుతున్నారు. సదస్సు ప్రారంభానికి ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్కడకి చేరుకుని స్టాళ్లను పరిశీలించారు. వివిధ అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సదస్సులో తెలంగాణ తల్లి డిజిటల్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. తెలంగాణలో ప్రజాపాలన, పెట్టుబడుల అవకాశాలు, ప్రభుత్వం అందించే సహకారం, విజన్ 2047 డాక్యుమెంట్ లక్ష్యాలు, భారత్ ఫ్యూచర్ సిటీపై ముఖ్యమంత్రి ఈ సదస్సులో వివరిస్తారు.

# 'తాగుబోతుల తెలంగాణ'గా మార్చేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు



హైదరాబాద్, డిసెంబర్ 8(భారతశక్తి ప్రతినిధి): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ప్రజలకు మొండి చేయి చూపిందని, పాలన పూర్తిగా ఆగమాగంగా ఉందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. పూర్తిస్థాయి రుణమాఫీ జరిగిందని నిరూపిస్తే తాను రాజీనామాకు సిద్ధమని... నిరూపించలేకపోతే రాజీనామాకు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమా? అని సవాల్ విసిరారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రెండేళ్ల పాలన అనేది ప్రభుత్వ పనితీరుకు గీటురాయిలాంటిదని, కానీ ఈ ప్రభుత్వం నిస్సారంగా, నిరర్థకంగా మిగిలిపోయిందని హరీశ్ రావు దుయ్యబట్టారు. "ఈ రెండేళ్లలో ఆత్మస్తుతి, పరనింద తప్ప కాంగ్రెస్ చేసిందేమీ లేదు. మా ప్రభుత్వం రాగానే మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాలు తెచ్చాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన ప్రజా దర్బార్ కూడా ఇప్పుడు అమలు కావడం లేదు. కేసీఆర్ తెచ్చిన మెట్రో రైలు, ఫార్మా సిటీ వంటి కీలక ప్రాజెక్టులను రద్దు చేయడం మినహా వీరేమీ చేయలేదు" అని అన్నారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ఆదాయం కూడా పూర్తిగా తగ్గిపోయిందని ఆరోపించారు. రైతుల సమస్యలపై హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. "మక్కలు కొని 50 రోజులు దాటినా రైతులకు ఇంకా డబ్బులు ఇవ్వలేదు. రైతులకు బేడీలు వేసిన ఈ ప్రభుత్వం రైతు సంక్షోభ ప్రభుత్వం. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా మద్యం దుకాణాలకు నోటిఫికేషన్లు ఇచ్చి రాష్ట్రాన్ని 'తాగుబోతుల తెలంగాణ'గా మార్చేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు" అని విమర్శించారు. ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులు అడిగితే విజిలెన్స్, ఏసీబీ దాడులు చేయిస్తోందని ఆరోపించారు. గ్లోబల్ సమ్మిట్‌ను "గోబెల్స్ సమ్మిట్" అని ఎద్దేవా చేశారు. "గతంలో దావోస్ వెళ్లి డొల్ల కంపెనీలతో ఒప్పందాలు చేసుకుని రేవంత్ నవ్వులపాలయ్యారు.

# రాష్ట్ర స్థాయి కరాటే మహోత్సవం... విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసానికి నాంది



ఎల్బీనగర్, డిసెంబర్ 08 (భారత శక్తి): ఇండియన్ షోటోఖాన్ కరాటే డు ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలు ఎల్బీనగర్ కేకే గార్డెన్స్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. టోర్నమెంట్ డైరెక్టర్ షిహాన్ నరేందర్ జాగ్రత్తగా సన్నాహాలు చేసిన ఈ మహోత్సవానికి తెలుగు అగ్ర సినీ నటుడు సుమన్, బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, గ్రాండ్ మాస్టర్ కరాటే రాజు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. అనంతరం హీరో సుమన్ మాట్లాడుతూ, కరాటే కేవలం ఒక క్రీడ కాదు, ఇది వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే సాధన. క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, మానసిక ధైర్యం, స్వీయ రక్షణ వంటి విలువలను కరాటే నేర్పుతుంది. నేటి పరిస్థితుల్లో బాలికలు, మహిళలకు కరాటే ఒక కవచంలాంటిదని పేర్కొన్నారు. తల్లిదండ్రుల ఆందోళనలకు పరిష్కారంగా పాఠశాలల్లోనే కరాటే తరగతులు ప్రభుత్వం నిర్వహించాలంటూ ఆయన సూచించారు.నాకు ఆత్మవిశ్వాసం, నా సినిమా ప్రయాణానికి పునాది కరాటేనే. క్రీడల్లో గెలుపోటములు సహజం, కానీ క్రీడాస్ఫూర్తి ఎప్పటికీ నిలిచి ఉండాలి" అని యువ క్రీడాకారులకు సందేశమిచ్చారు. టోర్నమెంట్ డైరెక్టర్ షిహాన్ నరేందర్ మాట్లాడుతూ,కరాటే నేర్చుకోవడం యువత, విద్యార్థులకు తప్పనిసరి అవసరమని సూచించారు. యువత నుంచి వస్తున్న స్పందన చూసి ఎంతో ఆనందిస్తున్నాను.ఈ ఛాంపియన్‌షిప్ విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నా కృతజ్ఞతలు" అని తెలిపారు.హీరో సుమన్ కార్యక్రమానికి హాజరవడమే కాదు, పిల్లలను ఉత్తేజపరిచిన విధానం అందరినీ ఆకట్టుకుందని నరేందర్ అన్నారు. తర్వాత వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు సుమన్, ఇతర అతిథులు కలిసి మెడల్స్, ట్రోఫీలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. చిన్నారుల నుండి యువత వరకు అత్యుత్సాహంగా పాల్గొన్న ఈ రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ కేకే గార్డెన్స్ వేదికను పండుగ వాతావరణంగా మార్చింది.ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు బొమ్మిడి కిరణ్ రెడ్డి, సర్వ నాయుడు, సుదర్శన్ రెడ్డి, సుధాకర్, సంజయ్, అలాగే ఆర్గనైజర్లు నర్సింగ్, గణేష్, సంపత్, శరత్, శ్రీకాంత్, శ్రీనివాస్, కోచ్ సీనియర్ జి విటల్ గ్రాండ్ మాస్టర్ డి రాము పాల్గొన్నారు.



# సత్యసాగర్ కాలనీలో కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పర్యటన

ఎల్బీనగర్, డిసెంబర్ 08 (భారత శక్తి): బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సత్యసాగర్ కాలనీ వాసుల విజ్ఞప్తి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కాలనీలో పర్యటించడం జరిగింది.కాలనీలో నూతన రోడ్లు, సంక్షేమ సంఘం భవనముకు మరమ్మతులు,కాలనీలో పేరుకుపోయిన చెత్తచెదారాలు తొలగించాలని కాలనీవాసులు కార్పొరేటర్ ని కోరడం జరిగింది. స్పందించిన కార్పొరేటర్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి కాలనీలో చెత్తాచెదారాలను వెంటనే తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని త్వరలోనే కాలనీలోని ప్రతి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఏఈ కార్తీక్, కాలనీ అధ్యక్షులు శ్యామ్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ కాళేష్ , ట్రెజరర్ శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు అరుణ్ కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

# ఇమ్మడి జై కుమార్ ను సర్పంచ్ గా గెలిపించండి...

## మన ఊరు అందరికీ ఆదర్శం కావాలి

* **పిలుపునిచ్చిన కొమ్ము శ్రీనివాస్ ఎస్సీ సెల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు..**




హైదరాబాద్, డిసెంబర్ 08 (భారత శక్తి): సర్పంచ్ ఎలక్షన్లో నోటిఫికేషన్ రావడంతో రాష్ట్రంలో ప్రతి ఊరు కోలాహలంగా, పండగలా మారింది అనడంలో అతిశక్తి లేదు, ప్రతి ఓటరు జాగర్తగా గమనించి సరైన వ్యక్తిని ఎన్నుకొని, ఊరును అభివృద్ధి పదంపై నడిపించే బాధ్యత ప్రతి ఓటర్ ది, మనం ఎన్నుకోబోయే అభ్యర్థి రేపు మనల్ని నడిపించే వ్యక్తిగా ఉండాలి మన నెత్తిమీద కూర్చొని ఇబ్బంది పెట్టే వ్యక్తిగా ఉండకూడదు.. ఊరు బాగుంటే దేశం బాగుంటుందనే మంచి విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఓటర్ ఆలోచించి ఓటు వేయాలని కొమ్ము శ్రీనివాస్ ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు గ్రామ ప్రజలను ఉద్దేశించి సూచించారు. ఇమ్మడి జై కుమార్ అగ్రవర్ణ వ్యక్తి కావడం వైశ్యమ్యాలు మరిచి అందరిలో ఒక్కడిగా సమాజసేవ ధ్యేయంగా ప్రతి సేవా కార్యక్రమంలో పాల్గొంటూ సంఘం బాగుంటే అందరూ బాగుంటారు ఊరు బాగుంటే దేశం బాగుంటుందనే దృక్పథంతో బ్రహ్మం ఒకటే అనే తత్వంతో అందరిలో ఒక్కడిగా మెలగడం ఆయన గొప్ప స్వభావం.. ఇలాంటి వ్యక్తిని మన ఊరు సర్పంచిగా ఎన్నుకుంటే మన ఊరికి పెద్ద కొడుకులా కాపాడుకుంటాడు అన్ని తానై నడిపిస్తాడని ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు..ఈ విషయాన్ని గ్రహించి తమ ఓటును ఇమ్మడి జై కుమార్ కు వేసి గెలిపించాలని కొమ్ము శ్రీనివాస్ ఎస్సీ సెల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోరారు.. వెంకేపల్లి గ్రామం, నూతనకల్ మండలం, సూర్యాపేట జిల్లా, వెంకేపల్లి గ్రామ ప్రజలు తమ ఓటు హక్కును సరైన వ్యక్తికి వేసి ఊరిని కాపాడాలని మనస్ఫూర్తిగా ఆయన కోరారు.

# మియాపూర్‌లో ఆక్రమణలను తొలగించిన హైడ్రా

* **రూ. 600ల కోట్ల విలువైన 5 ఎకరాల భూమికి ఫెన్సింగ్**






హైదరాబాద్, డిసెంబరు 08 (భారత శక్తి): రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మియాపూర్ విలేజ్ మక్తా మహబూబ్ పేటలో 5 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా సోమవారం కాపాడింది. 5 ఎకరాల మేర ఉన్న మక్తా మహబూబ్ కుంటను కబ్జా చేసేయాలనే ప్రయత్నాలను కూడా అడ్డుకుంది. ఇక్కడ కబ్జాల చెర నుంచి కాపాడిన 5 ఎకరాల ప్రభుత్వ భూమి విలువ రూ. 600ల కోట్లకు పైగా ఉంటుందని అంచనా. మియాపూర్ బాచుపల్లి ప్రధాన రహదారికి సమాంతరంగా ఉన్న చెరువు కట్టపై 200ల మీటర్ల మేర వేసిన 18 షెట్టర్లను తొలగించింది. దుకాణాల వెనుక వైపు ప్రైవేటు బస్సుల పార్కింగ్ ఉంచిన స్థలాన్నికూడా హైడ్రా ఖాళీ చేయించింది. మియాపూర్ సర్వే నంబర్ 39లో మక్తా మహబూబ్‌పేట చెరువు కట్ట కబ్జాతో పాటు..గతంలో మైనింగ్‌కు ఇచ్చిన సర్వేనంబరు 44/5 లో ఉన్న 5 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురౌతున్నట్టు స్థానికుల నుంచి హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదు అందింది. ఒక్కో షెట్టర్(దుకాణం) నుంచి నెలకు రూ. 50 వేల చొప్పున రూ. 9 లక్షల వరకూ వసూలు చేస్తున్నట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే అక్కడ ప్రైవేటు బస్సుల పార్కింగ్‌కు స్థలాన్ని ఇచ్చి నెలకు రూ. 8 లక్షల వరకూ వసూలు చేస్తున్నారు. ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదు మేరకు కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాలతో హైడ్రా క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులతో పరిశీలించింది. బడాబాబుల మద్దతుతో, సర్వే నంబరు 44/5 కు బదులు 44/4 నంబరును సృష్టించి 5 ఎకరాల భూమిని కబ్జా చేసినట్టు హైడ్రా విచారణలో తేలింది. కారు వాషింగ్ సెంటర్ ఏర్పాటు చేసుకుని మొత్తం ఈ భూమిని కబ్జా చేసినట్టు వెల్లడైంది. మైనింగ్‌కు ఇచ్చిన భూమి గడువు పెంచాలని దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం నిరాకరించింది. మైనింగ్‌కు ఇచ్చిన భూమిలోనే తప్పుడు సర్వే నంబరు(44/4) తో ఈ కబ్జాలకు పాల్పడినట్టు వెల్లడైంది. శేరిలింగంపల్లి తహసీల్దార్ గతంలో 2013లో నోటీసు ఇచ్చి ఈ షెట్టర్లను తొలగించినట్టు కూడా తేలింది. కబ్జాలకు పాల్పడిన కూన సత్యంగౌడ్, బండారి అశోక్ ముదిరాజ్‌ల వెనుక బడాబాబులున్నట్టు సమాచారం. వారు వెనుక ఉండి వీరితో కబ్జాల పర్వాన్ని నడుపుతున్నారని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ భూమి తమదని చెబుతున్న వారి వద్ద ఎలాంటి పత్రాలు లేకపోవడమే కాకుండా.. తాము వేరే వాళ్లతో అగ్రిమెంట్ కుదుర్చుకున్నామని చెబుతున్నారు. వేరే వాళ్లు ఎవరనేది తేలాల్సి ఉంది. ఈ లోగా ప్రభుత్వ భూమి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. ఈ భూమికి ఆనుకుని ఉన్న 5 ఎకరాల చెరువు కబ్జా ప్రయత్నాలకు కూడా హైడ్రా చెక్ పెట్టింది.




# తెలంగాణ ఆగ్రోస్ భూమిని కాపాడిన హైడ్రా

* **కబ్జాలకు ఆస్కారం లేకుండా కంచె నిర్మాణం**
* **ప్రహరీలు నిర్మించి షెడ్డులు వేసి ఆక్రమణలు**
* **కిరాయిలకు ఇచ్చుకుంటూ రూ. లక్షల్లో వసూళ్లు**



హైదరాబాద్, డిసెంబర్ 08 (భారత శక్తి): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ మండలంలోని మౌలాలి నాచారం విలేజ్లోని తెలంగాణ ఆగ్రోస్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ భూములను హైడ్రా కాపాడింది.సర్వే నంబరు 29/1 తో పాటు 30లలో 23.28 ఎకరాలను తెలంగాణ ఆగ్రోస్కు రాష్ట్ర ప్రభుత్వం గతంలో కేటాయించింది. అయితే ఈ భూమికు ఆనుకుని ఉన్న దుర్గానగర్, కమలాబాయ్ నగర్, బాబానగర్ కాలనీలవైపు కొంతమేర ఆక్రమణలు జరిగాయి. ఇలా ఇప్పటికే 4 ఎకరాల భూమి కబ్జాకు గురయ్యింది. ఇలా వరుసగా కబ్జాలు జరుగుతున్నాయని వెంటనే కబ్జాలను తొలగించి ఆగ్రోస్ భూమిని కాపాడాలంటూ తెలంగాణ ఆగ్రోస్ సంస్థ ఛైర్మెన్ కాసుల బాలరాజు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాలమేరకు హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటికే ఇళ్లు కట్టుకుని నివాసం ఉన్న వాటిని మినహాయించారు. వాటి జోలికి వెళ్లకుండా.. ప్రీకాస్ట్ ఇటుకలతో ప్రహరీ నిర్మించి.. అందులో వేసిన చిన్న షెడ్డులను తొలగించారు. సేకరించిన చెత్తను వేరు చేసేందుకు వినియోగిస్తున్న షెడ్డులను, స్క్రాప్ దుకాణాన్ని ఖాళీ చేయించి వాటిని హైడ్రా తొలగించింది.

**ఇప్పటికే పలు కేసులు..**

ఇక్కడ లావణ్య అనే మహిళ తప్పుడు పత్రాలతో రెండు ఎకరాలకు పైగా చిన్న ప్లాట్లుగా చేసి అమ్మేయగా.. తెలంగాణ ఆగ్రోస్ వారు ఆమెపై నాచారం పోలీసు స్టేషన్లో కేసులు పెట్టారు. తెలంగాణ ఆగ్రోస్లోనే పని చేస్తున్న ఉద్యోగి రాజు అనే వ్యక్తితో కలిసి 1200 గజాల ఆక్రమణలో భాగస్వామ్యం అయినట్టు ఆ సంస్థ అధికారులు తెలిపారు. అలాగే..మహేందర్ అనే వ్యక్తి 2 వేల గజాలకు పైగా ఆక్రమమించి ప్లాట్లుగా విడదీసి.. ప్రస్తుతానికి చిన్న షెడ్డులు వేసి వాటిని కిరాయికి ఇచ్చినట్టు ఆగ్రోస్ అధికారులు ఫిర్యాదు చేశారు. వీరందరికీ ఇప్పటికే నోటీసులు ఇచ్చామని చెప్పారు. ఇలా వివిధ కట్టడాలతో ఆక్రమణలకు పాల్పడితే..వాటిని తొలగించి.. తెలంగాణ ఆగ్రోస్ సంస్థకు చెందిన భూమి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. మల్లాపూర్ డివిజన్లో ఎక్కడా నివాసాల జోలికి వెళ్లలేదని హైడ్రా స్పష్టం చేసింది.

# శారదా నగర్ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక




ఎల్బీనగర్, డిసెంబర్ 08 (భారత శక్తి): గడ్డిఅన్నారం డివిజన్ శారదనగర్ కాలనీ నూతన ఆర్యవైశ్య సంక్షేమ సంఘం కార్యవర్గం సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శారద నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో ప్రమాణస్వీకారం చేశారు. అధ్యక్షులుగా మునుగోటి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా గుండా శ్రీధర్ గుప్తా, కోశాధికారి మునుగోటి వెంకటేష్, ఉపాధ్యక్షులుగా పారెపల్లి శ్రీనివాస్, ఇమ్మడి వీరేశం, జాయింట్ సెక్రటరీలుగా అలంపల్లి శివ, పాపిశెట్టి విశ్వం,ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా బొడ్ల వినోద్, గట్టు కిషన్, గుండా శ్రీనివాస్, ఆలంపల్లి సంతోష్, రాగం గోపాల్ లు ఎన్నికైన్నారు.ఈ సంక్షేమ సంఘ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా, సెన్సార్ బోర్డు సభ్యులు ఉపేందర్ గుప్తా, కార్పొరేటర్ నర్సింహా గుప్తా, పలువురు ఆర్య వైశ్య సంఘాల పెద్దలు, శారదా నగర్ ఆర్య వైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.